

హార్వెస్ట్ క్లాస్ సాథీ ఛాంపియన్ షిప్–2026 పురస్కార ప్రదానోత్సవాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిస్తున్న ఎంపి రఘురాం రెడ్డి (వార్త 2లో)


# మనం ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

www.manamepaper.com ఆదివారం । 20 । సెప్టెంబర్ । 2026 । పేజీలు : 24


# గణేష్ నిమజ్జనానికి ఏర్పాట్లు...

ధంసలాపురం చెరువును పరిశీలించిన కలెక్టర్, సీపీ
నిమజ్జనానికి పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశం 2 లో



# భూ సర్వే పనులు వేగవంతం

క్షేత్రస్థాయిలో భూ రీ సర్వేను పరిశీలించిన కలెక్టర్ అంకిత్ 2 లో



# విద్యకు కాషాయికరణ ప్రమాదం

-పేదలను విద్యకు దూరం చేస్తున్న పాలకుల విధానాలు
-విద్యార్థి ఉద్యమాల సారధి ఏఐఎస్ఎఫ్
-ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్టా లక్ష్మణ్

**ఖమ్మం, సెప్టెంబర్ 19(మనం న్యూస్):** భారతదేశంలో విద్య కాషాయికరణ ప్రమాదంలో ఉందని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్టా లక్ష్మణ్ తెలిపారు. విద్యను కాషాయికరణ చేయడంతో పాటు చరిత్రను వక్రీకరించేందుకు ప్రయత్నం జరుగుతుందని పసి మెదళ్లలో మతోన్మాదాన్ని నింపుతున్నారని ఆయన ఆరోపించారు. అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఖమ్మం జిల్లా 28వ మహాసభలు -శనివారం స్థానిక ఐఎంఏ హాల్‌లో జరిగాయి. మహాసభలను పురస్కరించుకుని పాత సిపిఐ కార్యాలయం నెహ్రూ నగర్ నుండి పాత బస్టాండ్ మయూరిసెంటర్ మీదుగా పోటు ప్రసాద్ నగర్ (ఐఎంఏ హాల్) వరకు విద్యార్థి ప్రదర్శన నిర్వహించారు. 28వ మహాసభకు గుర్తుగా 28 మంది విద్యార్థులు ఏఐఎస్ఎఫ్ పతాకాలను ధరించి ముందు నడిచారు. ఈ ప్రదర్శనలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. మహాసభలను పురస్కరించుకుని ఏఐఎస్ఎఫ్ పతాకాన్ని ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ ఉపాధ్యక్షులు రావి శివరామకృష్ణ ఆవిష్కరించారు. మడుపల్లి లక్ష్మణ్, బుర్రా మనోజ్, అమృత అధ్యక్ష వర్గంగా వ్యవహరించిన మహాసభల్లో




పుట్టా లక్ష్మణ్ మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత క్రమేపి విద్యా విధానాన్ని మారుస్తూ వచ్చిందని శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం పరుగులు పెడుతున్న నేటి తరుణంలో చాందస వాదాన్ని పసిమెదళ్లలోకి చొప్పించే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. బడ్జెట్లో విద్యకు నిధుల కేటాయింపు పూర్తిగా తగ్గిపోయిందని కేటాయించిన బడ్జెట్ను కూడా ఖర్చు చేయడం లేదని లక్ష్మణ్ ఆరోపించారు. రాష్ట్రంలో అధికారంలోకి వస్తే విద్యకు అత్యంత ప్రాధన్యతనిస్తానని చెప్పిన రేవంత్ రెడ్డి పాలన ఆ ఆదిశగా సాగడం లేదన్నారు. ఫీజు రీయంబర్స్మెంట్ విషయంలో ఆయన ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి పేద, మధ్యతరగతి విద్యార్థులను విద్యకు దూరం చేస్తుందన్నారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడంతో పాటు ప్రైవేటులో ఫీజులను నియంత్రించాల్సిన ఈ ప్రభుత్వం తీవ్ర వైఫల్యం చెందిందన్నారు. ఏఐఎస్ఎఫ్ భారతదేశంలోనే అతి గొప్ప విద్యార్థి సంఘమని స్వాతంత్ర్యానికి ముందు స్వాతంత్ర్యం తర్వాత అనేక 2లో..

# గణేష్ నిమజ్జనానికి ఏర్పాట్లు...

**ఖమ్మం, సెప్టెంబరు19(మనం బ్యూరో):** గణేష్ నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదేశించారు. శనివారం ఖమ్మం కార్పోరేషన్ పరిధిలోని దంసలాపురం చెరువు వద్ద గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పోలీస్ కమీషనర్ సునీల్ దత్, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వినాయక నిమజ్జనం పురస్కరించుకొని కావాలసిన సౌకర్యాలు, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలపై అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో గణేష్ ఉత్సవాలను ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఘనంగా నిర్వహించేందుకు అన్ని సౌకర్యాలతో ఏర్పాట్లు జరుగుతున్నాయని అన్నారు. నిమజ్జనానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. చెరువులో నీటిమట్టం ఉన్నందున బారికేడింగ్, గజ ఈతగాళ్లు, క్రేన్లు, బోట్లు, రక్షణ పరికరాలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ప్రమాదకర ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి, పోలీసులతో నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని, రాత్రి నిమజ్జనాలకు తగిన లైటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, ప్రవేశ-నిష్క్రమణ మార్గాలను ముందుగానే సిద్ధం చేసి, అత్యవసర వాహనాలకు ఇబ్బంది లేకుండా చూడాలని తెలిపారు. ఎత్తు కలిగిన గణేష్ విగ్రహాలకు ఇబ్బందులు లేకుండా నిమజ్జన ప్రాంతాలకు తరలించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఇందుకోసం ప్రత్యేక రూట్, ట్రాఫిక్, పోలీసు బందోబస్తు, రవాణా ఏర్పాట్లు ముందుగానే చేయాలని ఆదేశించారు. భక్తులకు తాగునీరు, పారిశుద్ధ్యం, వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచాలని, నిమజ్జనం ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా పోలీసు, రెవెన్యూ, మున్సిపల్, విద్యుత్, వైద్య, అగ్నిమాపక, నీటిపారుదల శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వినాయక విగ్రహాల తరలింపు సమయంలో విద్యుత్ షాక్ ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. షార్ట్ సర్క్యూట్కు అవకాశం లేకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. నిమజ్జనాన్ని ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ స్వీయ నియంత్రణ పాటించాలని, ఉత్సవ కమిటీ సభ్యులు పోలీస్ అధికారులకు పూర్తిస్థాయిలో సహకరించాలని కలెక్టర్ కోరారు. ప్రతి నిమజ్జన పాయింట్ వద్ద మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని, 108 వాహనం, పాము కాటు మందులు అందుబాటులో ఉంచాలని అన్నారు. నిమజ్జన పాయింట్ల వద్ద షిఫ్టుల్లో పారిశుద్ధ్య సిబ్బందిని నియమించి నిరంతరం పరిశుభ్రత పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నిమజ్జన పాయింట్ల వద్ద క్రేన్లకు అదనపు డ్రైవర్లు, క్రేన్ మరమ్మతులు చేసే మెకానిక్లను అందుబాటులో ఉంచాలని అన్నారు. నిమజ్జనం రోజున ఉదయం 6 గంటలకే క్రేన్లు సిద్ధంగా ఉండేలా చూడాలని సూచించారు. విగ్రహాల తరలింపుకు అడ్డుగా వచ్చే చెట్టు కొమ్మలను ముందుగానే తొలగించాలని అన్నారు. నిమజ్జన పాయింట్ల వద్ద అవసరమైన మేరకు గజ ఈతగాళ్లను షిఫ్టుల వారీగా నియమించాలని, స్విమ్మర్లతో ముందుగానే చర్చించి వారికి విధుల షిఫ్ట్ వివరాలను తెలియజేయాలని అన్నారు. గణేష్ విగ్రహాల నిమజ్జనానికి అవసరమైన రూట్ మ్యాప్ను ముందుగానే సిద్ధం చేయాలని, అన్ని శాఖలు, ఉత్సవ కమిటీలు సమన్వయంతో పనిచేసి గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ అధికారి మల్లేశం, ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, ఖమ్మం అర్బన్ తహసీల్దారు జయచందర్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భూ రీ సర్వే పనులు వేగవంతం చేయాలి

**బూర్గంపహాడ్ , సెప్టెంబర్ 19 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కొనసాగుతున్న డిజిటల్ భూ రీ సర్వే పనులను జిల్లా కలెక్టర్ అంకిత్ శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బూర్గంపాడు మండలంలోని పినపాక పట్టీనగర్ రెవెన్యూ విలేజ్ పరిధిలోని అంజనాపురం ప్రాంతంలో జరుగుతున్న సర్వే పనుల పురోగతిని ఆయన పరిశీలించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, పరికరాలతో చేపడుతున్న సర్వే విధానం, భూముల కొలతలు, వివరాల నమోదు తదితర అంశాలను తహసీల్దార్ ప్రసాద్ను అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు. ఇప్పటివరకు పూర్తయిన సర్వే పనుల పురోగతిని సమీక్షించి, నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా పనులను వేగవంతంగా పూర్తి చేయాలని లైసెన్సు సర్వేయర్లు యుగేందర్, అనూషలను ఆదేశించారు. 118 సర్వే నంబర్లో 1,863 ఎకరాలకు గాను 1,698 ఎకరాల భూ రీ సర్వే పూర్తయినట్లు సర్వేయర్లు కలెక్టర్కు వివరించారు. మరో సుమారు 200 ఎకరాల అటవీశాఖ భూములకు అనుమతులు వచ్చిన వెంటనే వాటి సరిహద్దుల సర్వేను పూర్తి చేస్తామని తెలిపారు. అనంతరం స్థానిక రైతులతో కలెక్టర్ నేరుగా మాట్లాడి రీ సర్వేకు సంబంధించిన వారి అభిప్రాయాలు, సమస్యలు, సందేహాలను తెలుసుకున్నారు. రైతులు తమ భూములకు సంబంధించిన వివరాలను అధికారులకు అందించి సర్వే ప్రక్రియకు సహకరించాలని కోరారు. డిజిటల్ సాంకేతిక పరిజ్ఞానంతో నిర్వహిస్తున్న భూ రీ సర్వే ద్వారా భూముల వివరాలు మరింత కచ్చితంగా నమోదవుతాయని, భవిష్యత్తులో భూ సంబంధిత సమస్యలను తగ్గించేందుకు ఇది ఉపయోగపడుతుందని కలెక్టర్ తెలిపారు. క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పినపాక పట్టీనగర్ సర్పంచ్ బాణోత్ పద్మ, ఉప సర్పంచ్ వెంకటరమణ, అధికారులు, సర్వే సిబ్బంది, స్థానిక రైతులు పాల్గొన్నారు.

# విద్యకు కాషాయికరణ ప్రమాదం




(మొదటి పేజీ తరువాయి)

ప్రజా ఉద్యమాలను నిర్మించిన ఘన చరిత్ర ఏఐఎస్ఎఫ్కు ఉందన్నారు. -విద్యా రంగ సమస్యలపైనే కాకుండా సామాజిక సమస్యలు, నిరుద్యోగం తదితర సమస్యలపై ఏఐఎస్ఎఫ్ పోరాడుతూ విద్యార్థి ఉద్యమ సారధిగా నిలిచిందన్నారు. అనేక మంది యోధులు ఏఐఎస్ఎఫ్ పనిచేశారని వారందరి స్ఫూర్తితో ఏఐఎస్ఎఫ్ బహుముఖ పోరాటాల ద్వారా విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుందన్నారు. ఏఐఎస్ఎఫ్ సభలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ మాట్లాడుతూ ప్రస్తుతం భారతదేశ విద్యారంగం ఒక సంక్లిష్ట స్థితిని ఎదుర్కొంటుందని పోరాటాలు మాత్రమే ఈ సమస్యకు పరిష్కారం చూపుతాయన్నారు. విద్య అంగడి వస్తువుగా మారిందని కొనుగోలు శక్తి ఉన్న వారికే విద్య 'అందుబాటులో ఉందన్నారు. ఈ విధానానికి వ్యతిరేకంగా ఏఐఎస్ఎఫ్ నేతృత్వంలో పోరాడాలని ఆయన విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ మహాసభల్లో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి, ఇంచార్జి రావిశివరామకృష్ణ, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బత్తినేని నీరజ, ఏపూరి లతాదేవి, ఏఐవైఎఫ్ నాయకులు మామిళ్ల శ్రీనాథ్ రెడ్డి, చింతల రమేష్, ఏఐఎస్ఎఫ్ నాయకులు అజిత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హార్వెస్ట్ క్లాస్ సాథీ అవార్డు ప్రధానోత్సవం

**ముఖ్యఅతిధులుగా క్లాస్ సాదీ సి.ఈ.ఓ. పంకజ్ అగర్వాల్, పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి**








**ఖమ్మం, సెప్టెంబర్ 19(మనం న్యూస్):** హార్వెస్ట్ విద్యాసంస్థ తన 25 సంవత్సరాల అద్భుతమైన ప్రస్థానాన్ని గర్వంగా జరుపుకుంటున్న రజతోత్సవ వేడుకలలో భాగంగా శనివారం క్లాస్ సాథీ ఛాంపియన్ షిప్-2026 బృహత్ పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమం కన్నుల పండుగగా జరిగింది. ఈ కార్యక్రమానికి దక్షిణ కొరియా నుండి క్లాస్ సాథీ సి.ఈ.ఓ. పంకజ్ అగర్వాల్, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, క్రెస్ట్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ డాక్టర్ కె.నాగమణి, హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.రవిమారుత్, ప్రిన్సిపాల్ ఆర్.పార్వతిరెడ్డి ముఖ్యఅతిధులుగా విచ్చేసి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా దక్షిణ కొరియా నుండి వచ్చిన క్లాస్ సాథీ సి.ఈ.ఓ. పంకజ్ అగర్వాల్ మాట్లాడుతూ ప్రస్తుత సాంకేతిక ప్రపంచంలో విద్యార్థినీ విద్యార్థులు నూతన విద్యారంగ వ్యవస్థలో మేధస్సును అభివృద్ధి చేసుకునే అవసరం ఉందని, తదనుగుణంగా తమచే రూపుదిద్దబడిన క్లాస్ సాథీ యాప్ ద్వారా పిల్లలలో పాఠ్యాంశాలకు సంబంధించిన క్విజ్లు ఏర్పాటు చేసి దేశవ్యాప్తంగా పాఠశాలలకు అందుబాటులో ఉంచామన్నారు. హార్వెస్ట్ విద్యాసంస్థల వారు దేశవ్యాప్తంగా ఉన్నటువంటి అన్ని పాఠశాలల కంటే క్లాస్ సాథీ యాప్ ను సమర్ధవంతంగా ఉపయోగించుకొని 24,718 పాయింట్లు సాధించి దేశంలో మొదటి స్థానాన్ని కైవసం చేసుకోవడం తమకు ఎంతో ఆనందాన్నిచ్చిందన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నతంగా యాప్ను ఉపయోగించుకొని విద్యార్థులు రాణించాలని కోరారు. అనంతరం ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల బంగారు భవిష్యత్ ను దృష్టిలో ఉంచుకొని, మెట్రోపాలిటన్ నగరాలలో లభించే విద్యను ఖమ్మం పట్టణానికి చేరువయ్యేలా చేసిన హార్వెస్ట్ విద్యాసంస్థల యాజమాన్యాన్ని అభినందించారు. అతితక్కువ ఖర్చుతో ఉన్నత విద్యను ఖమ్మం జిల్లా విద్యార్థినీ విద్యార్థులకు అందించడం సంతోషకరమన్నారు. భవిష్యత్తులో మరింత ఉ న్నతమైనటువంటి భావితరాల్ని దేశానికి అందించాలని వారు కోరారు. పాఠశాల కరస్పాండెంట్ పి. రవి మారుత్ మాట్లాడుతూ, హార్వెస్ట్ పాఠశాల 25 సంవత్సరాలుగా బాల్యాన్ని ఆనందంగా, బోధనను వత్తిడి లేకుండా పిల్లలకు అందించటంలో తనదైన ముద్రను వేసిందన్నారు. ఇది కేవలం సుదీర్ఘకాలానికి సంబంధించినది కాదనీ 25 వసంతాల పరిమళభరిత ప్రయాణమనీ అన్నారు. 25 సం గతం గర్వంగానూ, మరింత బాధ్యతను గుర్తుచేస్తుందన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. పార్వతి రెడ్డి మాట్లాడుతూ, సిల్వర్ జూబ్లీ వేడుకలు కన్నుల పండుగగా నిర్వహిస్తున్నామనీ అక్టోబర్, నవంబర్, డిసెంబర్ లలో కూడా ఇటువంటి వేడుకలు నిర్వహిస్తున్నామని చెప్పారు. గత 25 సం హార్వెస్ట్ పురోభివృద్ధిలో భాగస్వాములైన ఉపాధ్యాయుల్ని, తల్లిదండ్రులను అభినందించారు. అనంతరం తమ విద్యార్థినీ విద్యార్థులు నిర్వహించిన మ్యూజికల్ బ్యాండ్, నృత్యప్రదర్శనలు సాయంత్రం అతిధులను ఆహ్లాదింపజేసింది. విచ్చేసిన ముఖ్యఅతిధులు, యాజమాన్యం చేతుల మీదుగా 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థినీ విద్యార్థులు అవార్డులను, ప్రశంసాపత్రాలను స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థలైన టెండర్రూట్స్, స్ప్రింగ్స్, సెడార్వ్యాలీ ప్రిన్సిపల్స్, అకడమిక్ ఇంచార్జ్లు, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# గురుకుల విద్యాలయాల్లో నాసిరకం సరుకుల పంపిణీ

– పేద బిడ్డల కడుపు కొడుతున్న 'నేకాఫ్' కాంట్రాక్ట్ దందా

– అక్రమాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి

– తెలంగాణ బిసి, ఎస్సీ, ఎస్టీ కాంట్రాక్ట్ జేఏసీ జిల్లా కన్వీనర్ ఉదయ్ స్వేరో వారియర్




**ఖమ్మం, సెప్టెంబర్ 19(మనం న్యూస్):** సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో చదువుకుంటున్న రెక్కాడితే గానీ డొక్కాడని పేద, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల పిల్లల భవిష్యత్తుతో ప్రభుత్వం రాక్షసంగా ఆడుకుంటోందని తెలంగాణ బీసీ, ఎస్సీ, ఎస్టీ కాంట్రాక్ట్ జేఏసీ జిల్లా కన్వీనర్ ఉదయ్ స్వేరో వారియర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లా ప్రెస్ క్లబ్లో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో గురుకుల విద్యార్థుల తల్లిదండ్రుల సంఘం, స్వేరోస్ నెట్వర్క్, భీమ్ వారియర్స్ నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. తల్లిదండ్రులు తమ బిడ్డలు బాగా చదువుకొని, పౌష్టికాహారం తిని ప్రయోజకులు అవుతారన్న నమ్మకంతో గురుకులాలకు పంపితే, ప్రభుత్వం మాత్రం కాసుల కక్కుర్తి కోసం కల్తీ సరుకులు పంపిణీ చేస్తూ వారి ప్రాణాలతో చెలగాటమాడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. బ్లాక్ లిస్టులో ఉన్న 'నేకాఫ్' అనే సంస్థకు నిబంధనలకు విరుద్ధంగా రూ. 900 కోట్ల నిత్యవసర సరుకుల కాంట్రాక్టును కట్టబెట్టడం వెనుక భారీ కుంభకోణం దాగి ఉందని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే ఈ జీవో నెం. 17ను రద్దు చేసి, ఈ దందాలపై 'సిట్' ఏర్పాటుచేసి, హైకోర్టు సిట్టింగ్ జడ్జితో పూర్తి స్థాయి విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. సంక్షేమ అధికారులు, ప్రిన్సిపాళ్లు, విద్యార్థులు, తల్లిదండ్రులతో కూడిన కమిటీల ద్వారా నాణ్యమైన సరుకులు వచ్చాయా లేదో పరిశీలన చేసేవారని, కానీ ప్రస్తుత ప్రభుత్వం ఆ కమిటీలను రద్దు చేసి సెంట్రలైజ్డ్ టెండర్ల పేరిట చిరు వ్యాపారుల పొట్ట కొడుతోందని విమర్శించారు. అధిక ధరల వల్ల విద్యార్థులకు వారానికి ఐదు రోజులు ఇవ్వాల్సిన గుడ్లను రెండు, మూడు రోజులకు కుదించి, అవి కూడా నాసిరకం (తక్కువ గ్రేడ్) గుడ్లను అందిస్తున్నారని ఆవేదన చెందారు. గతంలో ప్రభుత్వ మార్కెట్ డిపార్ట్మెంట్ చేత బ్లాక్ లిస్టో పెట్టబడిన 'నేకాఫ్' సంస్థకు ఏ ప్రాతిపదికన మళ్లీ టెండర్లు ఇచ్చారో ప్రభుత్వం సమాధానం చెప్పాలని నాయకులు నిలదీశారు. అసలు నేకాఫ్ వెబ్సైట్లో బాధ్యుల పేర్లు ఉండవని, దానికి ఎండీ ఎవరో, అసలు కార్యాలయం ఎక్కడ ఉందో ఎవరికీ తెలియదని తెలిపారు. శ్రీనివాసరావు, మస్తాన్ రావు అనే వ్యక్తులు తెరవెనుక ఉండి ముడుపులు అప్పగించే పనిలో పడ్డారని, అధికారుల సమక్షంలోనే ఈ దోపిడీ జరుగుతోందని వారు ఆరోపించారు. తక్షణమే నాసిరకం సరుకుల కాంట్రాక్టును వెనక్కి తీసుకోకపోతే రాబోయే రోజుల్లో ఖమ్మం జిల్లా వేదికగా విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఉపాధ్యాయ, ప్రజా సంఘాల మద్దతుతో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జేఏసీ కో–కన్వీనర్ కంకణాల శ్రీనాథ్, స్వేరోస్ సీనియర్ నాయకులు దామెర్ల వృథ్వి రాజ్, బక్క వెంకటేశ్వర్లు, తల్లిదండ్రుల సంఘం జిల్లా అధ్యక్షుడు నారపోగు నాగయ్య, కోండ్రు రావచంద్రు, సోలెపోగు శ్యాంసుందర్, హాస్టల్స్ నాయకులు సాయి, ప్రేమ్ కుమార్, బహుజన నాయకుడు వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ వారి కుంకుమ పూజ



**ఖమ్మం, సెప్టెంబర్ 19(మనం న్యూస్):** ఖమ్మం, నగరంలోని 1వ డివిజన్ మారుతీనగర్ రోడ్ నెంబర్ 9లో శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వినాయక చవితిని పురస్కరించుకుని కుంకుమ పూజ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు,మహిళా మణులు పాల్గొని కుంకుమ పూజ నిర్వహించారు. వినాయకుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. దేశంపై ఎల్నినో ప్రభావం తగ్గిపోయి వర్షాలు కురిసి దేశానికి అన్నం పెట్టే రైతులకు మేలు చేయాలని కోరుకున్నారు.మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కుంకుమ పూజ నిర్వహించడం ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత పెంచిందన్నారు. కుంకుమ పూజ అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి మహిళకు శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక బహుమతులు అందజేసారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ చైర్మెన్ బన్సిలాల్ మాట్లాడుతూ కులాలు, మతాలు, ప్రాంతాలకు అతీతంగా మానవులందరం కలిసి ఉండాలని పిలుపునిచ్చారు. వినాయకుడి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన కుంకుమ పూజకు మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా భక్తుల సహకారంతో మరిన్ని ఆధ్యాత్మిక, సామాజిక,సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలునాయక్, నగేష్, రాజు, మాణిక్ చంద్, నాగార్జున రెడ్డి, బోడా లక్ష్మణ్, ఉపేందర్, బీమా, కిరణ్, రవి, హరి తదితరులు పాల్గొన్నారు.

# కాకర్లపల్లి వాస్తవ్యులు చందుకు ఎంపీ వద్దిరాజు చేయూత



**ఖమ్మం, సెప్టెంబర్ 19(మనం న్యూస్):** అనారోగ్యంతో బాధ పడుతున్న ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం కాకర్లపల్లి వాస్తవ్యులు నంది కృష్ణయ్య కుమారుడు చందుకు బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర చేయూతనం దించారు. కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న చందు సహాయం కోసం ఎంపీ రవిచంద్రను కలిశారు. ఆయన వెంటనే సానుకూలంగా స్పందించి మరింత మెరుగైన వైద్య సాయం కోసం సీఎంఆర్ఎఫ్ నుంచి 3 లక్షల రూపాయల లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్వోసీ) మంజూరు చేయించారు. ఎంపీ వద్దిరాజు శనివారం ఇందుకు సంబంధించిన పత్రాన్ని చందుకు అందజేసి త్వరితగతిన కోలుకుని నిండునూరేళ్ల జీవించాలని ఆకాంక్షిస్తూ తన ఆశీర్వదించారు.

# నేడు కలెక్టరేట్లో ప్రజావాణి కార్యక్రమం రద్దు

### కలెక్టర్ దివాకర టీఎస్

**ఖమ్మం, సెప్టెంబర్ 19(మనం న్యూస్):** ఈ నెల 21న (సోమవారం) ఖమ్మం కలెక్టరేట్ లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమాన్ని అనివార్య పరిపాలనా కారణాల రీత్యా రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల, డివిజన్ల స్థాయిలో నిర్వహించబడే ప్రజావాణి కార్యక్రమం యథావిధిగా సోమవారం మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహించ బడుతుందని కలెక్టర్ అన్నారు. ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

మనం


# ఖమ్మం

ఖమ్మం కార్పొరేషన్- ఖమ్మం అర్బన్ - రఘునాథపాలెం

# టియూడబ్ల్యూజె (ఐజెయూ) ఆధ్వర్యంలో 21న హెల్త్ క్యాంప్

**ఖమ్మం, సెప్టెంబర్ 19(మనం న్యూస్):** ఈ నెల 21న సోమవారం ఉదయం 10 గంటలకు టియూడబ్ల్యూజె (ఐజెయూ) ఆధ్వర్యంలో జర్నలిస్టులకు హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు టియూడబ్ల్యూజె (ఐజెయూ) ఖమ్మం ప్రెస్ క్లబ్ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నామా పురుషోత్తం, శీలం శ్రీనివాస్, కోశాధికారి పిన్ని సత్యనారాయణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మంలోని వైరారోడ్లో ఉన్న యశోద క్లినిక్ సెంటర్ లో యశోద హాస్పిటల్ వైద్యులచే పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ వైద్య శిబిరాన్ని అదనపు కలెక్టర్(రెవెన్యూ) శ్రీనివాసరెడ్డి ప్రారంభించనున్నారని, ఈ కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ ఎమ్.డి ఖాదర్ బాబా, జిల్లా పౌర సంబంధాల శాఖాధికారి గౌస్, టియూడబ్ల్యూజె (ఐజెయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాం నారాయణ హాజరు కానున్నారని పేర్కొన్నారు. ఇంకా యూనియన్ రాష్ట్ర, జిల్లా, నగర బాధ్యులు, నాయకులు హాజరు కానున్నారని తెలిపారు. ఈ. శిబిరం లో గుండె పరీక్షలతో పాటు ఇతర జనరల్ వైద్య పరీక్షలు చేయనున్నట్లు తెలిపారు. 21న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు జరిగే ఈ వైద్య శిబిరాన్ని జర్నలిస్ట్ మిత్రులు తమ కుటుంబ సభ్యులతో వచ్చి వినియోగించుకోగలరని కోరారు.

# విఘ్నాలన్నీ తొలగిపోవాలి : పల్లా రాజశేఖర్



**ఖమ్మం, సెప్టెంబర్ 19(మనం న్యూస్):** ఖమ్మం టౌన్ లోని 25వ డివిజన్లో వినాయక మండపంలో ప్రజలకి అన్నదాన కార్యక్రమం, ప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజలు వందలాదిగా పాల్గొని ఎంతో ఆనందోత్సాహాలతో భక్తిశ్రద్ధలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. అడ్వకేట్ పల్లా రాజశేఖర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి విఘ్నాలన్ని తొలగిపోయి ప్రజలందరూ ఆనందోత్సాహాలతో గడపాలని అభివృద్ధి పదంలో ముందుకు కొనసాగాలని, దేశం ఎంతో అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోళ్ళ వెంకట్, భద్రయ్య, గోలి రామారావు, రేణుక, కూతురు శ్రీనివాస్, ఉప్పుల లక్ష్మీనారాయణ, కుమ్మరి వీరబాబు, సైదులు శ్రీనివాస్, రమేష్ బాబు, రాంబాబు, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ పాఠశాల ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలు




**ఖమ్మం, సెప్టెంబర్ 19(మనం న్యూస్):** నారాయణ పాఠశాల ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నారాయణ విద్యా సంస్థల జనరల్ మేనేజర్ గోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శ్రీ మహా గణపతిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను కూడా అలవర్చుకోవాలని సూచించారు. వినాయకుడు జ్ఞానానికి, విజయానికి ప్రతీక అని, విద్యార్థులు క్రమశిక్షణతో ముందుకు సాగి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏ.జీ.ఎం.యస్ రాంకీ , ఆర్.ఐ క్రాంతి కుమార్ పాఠశాల ప్రిన్సిపల్ జి.నవీన్ కుమార్, ఉపాధ్యాయులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. గణపతి మండపాన్ని ప్రత్యేకంగా అలంకరించి భక్తిమయ వాతావరణంలో పూజలు నిర్వహించారు. చివరిగా అందరూ గణపతి బప్పా మోరియా నినాదాలతో స్వామివారి ఆశీస్సులు పొందారు. విద్యార్థుల విద్యాభివృద్ధి , సంస్థ ప్రగతి, సమాజ శ్రేయస్సు కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

మనం



# పాలేరు



## సహకార సొసైటీని అభివృద్ధి పథంలో నడిపించడమే లక్ష్యం

### సొసైటీ చైర్మన్ తీగ రమణయ్య

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 19(మనం న్యూస్):** నేలకొండపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే లక్ష్యంగా ముందుకు సాగుతానని సొసైటీ చైర్మన్ తీగ రమణయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రైతు వేదిక నందు సహకార సంఘం మహాజన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు జరిగిన ఖర్చులు జమ వివరాలను సీఈవో వెంకటేశ్వర్లు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..... నేలకొండపల్లి సహకార రైతులకు అవసరమైన ఎరువులు విత్తనాలను సకాలంలో అందిస్తామన్నారు. సొసైటీ ద్వారా రైతుల వ్యవసాయ పంటలకు అవసరమైన పంట రుణాలను అందించి వారు ఆర్థికంగా అభివృద్ధి సాధించేందుకు కృషి చేస్తామన్నారు. సొసైటీని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం ఉపాధ్యక్షుడు కనకరాజు, డైరెక్టర్లు మన్నె కృష్ణ, నంబూరు సత్యనారాయణ, మైసా శంకర్, అనిల్, సీఈఓ ఖమ్మం వెంకటేశ్వర్లు, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.



## రాజుపేటలో ఘనంగా కుంకుమ పూజ



**కూసుమంచి, సెప్టెంబర్ 19 ( మనం న్యూస్ ) :** రాజుపేట గ్రామంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కుంకుమ పూజ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. రాజుపేట గ్రామ సర్పంచ్ బానోత్ మహేష్ ఆధ్వర్యంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. గ్రామ ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని, గ్రామం సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. గణపతి బప్పా మోరియా... మంగళమూర్తి మోరియా! అని దేవుడిని మొక్కుకున్నారు.

## అర్హులైన పేదలందరికీ కొత్త పెన్షన్

### పాలేరు గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వట్టి శ్రీనివాస్ రెడ్డి

**కూసుమంచి, సెప్టెంబర్ 19 (మనం న్యూస్) :** పాలేరు గ్రామంలోఅర్హులైన ప్రతి ఒక్కరికీ కొత్త పెన్షన్ మంజూరు చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారని పాలేరు గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వట్టి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మన పాలేరు గ్రామంలో చేయూత పెన్షన్ కోసం కొత్తగా మొత్తం 57మంది వితంతు, ఒంటరి మహిళలు, వికలాంగులు. గీత కార్మికులు,. వృద్ధాప్య పింఛన్ కోసం దరఖాస్తు చేసుకున్నారని, వీరిలో అర్హులను గుర్తించేందుకు శుక్రవారం అధికారులు ఇంటింటికీ తిరిగి విచారణ చేశారని తెలిపారు. అక్టోబర్ 1 నుంచి కొత్త పెన్షన్లు మంజూరు చేయనున్న నేపథ్యంలో విచారణ వేగవంతం చేశారన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇది ప్రజా ప్రభుత్వమని కొత్త పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ పెన్షన్ మంజూరవుతుందని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు



## 136 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

### పేదలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ ధ్యేయం

### రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్చార్జి తుంబూరి దయాకర్ రెడ్డి



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 19 (మనం న్యూస్):** నేలకొండపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో అనారోగ్యంతో బాధపడుతూ కార్పొరేట్ ఆసుపత్రులలో వైద్య చికిత్సలు పొందిన 136 మంది లబ్ధిదారులకు శనివారం రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ తంబూరి దయాకర్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 49.45 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్యం అందించడంతో పాటు, ఆర్థికంగా అండగా నిలిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ఆర్థిక చేయూతనందిస్తూ ఆదుకుంటుందని అన్నారు. ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో అత్యవసర వైద్యం చేయించుకున్న పేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. పేదల వైద్య ఖర్చుల భారాన్ని తగ్గించేందుకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లను మంజూరుచేస్తూ పేదల సొంతింటి కల నెరవేరుస్తుందన్నారు. నేలకొండపల్లి మండలంలో త్వరలోనే ఇళ్ల కేటాయింపు ప్రక్రియ పూర్తవుతుందని పేర్కొన్నారు. వర్షాభావ పరిస్థితులు నెలకొన్నప్పటికీ పంటలు సాగు చేపట్టిన రైతులకు ఇబ్బందులు కలగకుండా పాలేరు రిజర్వాయర్ ద్వారా సాగునీరు అందించినట్లు చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందించడమే మంత్రి పొంగులేటి లక్ష్యమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి ఫలాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొడాలి గోవిందరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, నెల్లూరు భద్రయ్య, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు బొడ్డు బొందయ్య, పార్టీ ప్రధాన కార్యదర్శి మామిడి వెంకన్న, పసుపులేటి శ్రీలత, పసుపులేటి ఉపేందర్, గండు సతీష్, మైసా శంకర్, దోసపాటి చంద్రశేఖర్,నల్లాని మల్లికార్జున్, సర్పంచులు కొత్తపల్లి త్రివేణి, కట్టెకోల నాగార్జున, బోయిన వేణు, దుద్దెల పవన్, తేజవతి శివాజీ, కుక్కల నరేష్, రాయపూడి రామారావు, మేళ్లచెరువు సత్యం, పాలపాటి సురేష్, భూక్య వనజ, రావెళ్ళ జ్యోతి, ముంద్ర నాగ ప్రసాద్, సూరపల్లి ప్రేమ కుమార్, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల అంజని, బాబురెడ్డి, గోళ్ళ శ్రీను, ఎస్కె మస్తాన్, చింతనిప్పు సైదులు, సత్యనారాయణ, జంగం లక్ష్మీనారాయణ, సూరేపల్లిరవి, కడియాల నరేష్, పలువురు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలి

### వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్లు, ఇంటి స్థలాలు కేటాయించాలి

### హెల్త్ కార్డులు అందించి ఆరోగ్య భద్రత కల్పించాలి

### జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి



**తిరుమలాయపాలెం సెప్టెంబర్ 19 (మనం న్యూస్)** జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తిరుమలాయపాలెం మండల ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు పసలాది సత్యనారాయణ,ప్రధాన కార్యదర్శి పప్పుల శ్రీనివాసరావు కోరారు. వార్షికోత్సవం సందర్భంగా తిరుమలాయపాలెం మండల ప్రెస్‌క్లబ్ కార్యాలయ ఆవరణలో జర్నలిస్టుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పసలాది సత్యనారాయణ,ప్రధాన కార్యదర్శి పప్పుల శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తూ నిత్యం ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు.జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంతో పాటు అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్లు, ఇంటి స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని హెల్త్ కార్డులు అందించాలని కోరారు. జర్నలిస్టుల సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేసి, వృత్తిలో ఎదురయ్యే ఇబ్బందులను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అన్నారు.సమాజంలో జరుగుతున్న ప్రతి అంశాన్ని ప్రజలకు చేరవేయడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి సేవలను గుర్తించి తగిన ప్రోత్సాహం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ఐక్యంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు పోలేపొంగు నాగరాజు, ట్రెజరర్ ఉబ్బని సుందర్ రావు, ప్రచార కార్యదర్శి గుజ్జ రామకృష్ణ, గౌరవ సలహాదారులు మేకల నాగరాజు, కూరపాటి విజయ్, కొలిశెట్టి వేణు, ఎడవల్లి నాగరాజు, గోవింద సురేష్,గాదరి బాబు, గాదరి వెంకన్న, కామల్ల వీరయ్య, మెట్టు రుద్రరాజు, పుల్లూరి ప్రభాకర్, ఏలూరి ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

## పీఆర్టీయూ మండల అధ్యక్షుడిగా శీలం ఆంజనేయులు

### ప్రధాన కార్యదర్శిగా ఎం. సతీష్ ఏకగ్రీవ ఎన్నిక




**కూసుమంచి, సెప్టెంబర్ 19 (మనం న్యూస్) :** పీఆర్టీయూ--టీఎస్ కూసుమంచి మండల శాఖ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కూసుమంచిలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించారు. మండల అధ్యక్షుడిగా శీలం ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా ఎం. సతీష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అసోసియేట్ అధ్యక్షుడిగా ఏ. లక్ష్మీనారాయణ, మహిళా అసోసియేట్ అధ్యక్షురాలిగా సీహెచ్. కృష్ణవేణి, ఉపాధ్యక్షులుగా బి. పాపారావు, సీహెచ్. మురళీమోహన్, మహిళా ఉపాధ్యక్షురాలిగా పి. విజయరూపిణి ఎన్నికయ్యారు. కార్యదర్శులుగా బి. ఉపేందర్‌రావు, డి. నాగేశ్వరరావు, మహిళా కార్యదర్శులుగా బి. చైతన్య రవళి, కే. వాణి, జె. సునీత, షబానా బేగం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ తమపై విశ్వాసంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్న పీఆర్టీయూ కూసుమంచి మండల కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, సభ్యులందరినీ సమన్వయం చేసుకుని సంఘాన్ని మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల సంక్షేమం, సంఘ ఐక్యతకు ప్రాధాన్యమిస్తూ నిరంతరం పనిచేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పీఆర్టీయూ--టీఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కట్టా శేఖర్ రావు, పీఆర్టీయూ మాసపత్రిక ఎడిటోరియల్ సభ్యులు జి. వెంకటరమణ, రాష్ట్ర బాధ్యులు కే. రాజశేఖర్, మల్లికార్జున్, సోమయ్య, అనంత్, జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లూరి చంద్రశేఖర్, సర్వర్ మియా, ఈర్ల కృష్ణతో పాటు పలువురు ఉపాధ్యాయులు, పీఆర్టీయూ సభ్యులు పాల్గొన్నారు.

# గిరిజన యువతకు 75% రిజర్వేషన్ ఇవ్వాలి

**వైరా, సెప్టెంబర్ 19 (మనం న్యూస్):** గిరిజన ప్రాంతాల్లోని స్థానిక యువతకు పోలీస్ ఉద్యోగాల్లో 75 శాతం రిజర్వేషన్ కల్పించాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్‌తో పాటు పలువురు గిరిజన ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరారు. ఈ మేరకు సీఎంను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో తరతరాలుగా నివసిస్తున్న స్థానిక యువతకు ప్రభుత్వ ఉద్యోగాల్లో సముచిత ప్రాతినిధ్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఆయా ప్రాంతాల భౌగోళిక, సామాజిక, ఆర్థిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని స్థానిక యువతకు ప్రత్యేక అవకాశాలు కల్పించాలని కోరారు. పోలీస్ ఉద్యోగాల్లో స్థానిక యువతకు ఎక్కువ అవకాశాలు కల్పించడం ద్వారా నిరుద్యోగ సమస్యను తగ్గించడంతో పాటు, ఆయా ప్రాంతాల పరిస్థితులపై అవగాహన ఉన్న యువత పోలీస్ శాఖలో భాగస్వాములవుతారని తెలిపారు. 75 శాతం రిజర్వేషన్ అమలుకు అవసరమైన రాజ్యాంగ, చట్టపరమైన అంశాలను పరిశీలించి తగిన నిర్ణయం తీసుకోవాలని ముఖ్యమంత్రిని కోరినట్లు చెప్పారు. గిరిజనుల హక్కులు, సంక్షేమం, విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్యే కోరారు. గిరిజన యువతకు న్యాయం జరిగేలా ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకుంటుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.



# ఖమ్మంలో మరో ఐటిడిఏ ఏర్పాటు చేయాలి..

**కారేపల్లి, సెప్టెంబర్ 19 (మనం న్యూస్) :** ఖమ్మం కేంద్రంగా గిరిజనుల అభివృద్ధి,సంక్షేమం కోసం ప్రత్యేకమైన నూతన ఐటీడీఏను ఏర్పాటు చేయాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం డిమాండ్ చేశారు.కారేపల్లి మండల కేంద్రంలోని భాగం రామ నరసయ్య భవన్‌లో శనివారం తెలంగాణ గిరిజన సంఘం మండల కమిటీ విస్తృత సమావేశంలో ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో విద్య, వైద్యం తదితర మౌలిక సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావడానికి ఐటీడీఏ ఏర్పాటు ఎంతో అవసరమని అన్నారు.తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర మహాసభలు అక్టోబర్ 10, 11 తేదీల్లో హైదరాబాద్‌లోని సంతోష్‌నగర్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిస్తూ మహాసభల పోస్టర్‌ను గిరిజన సంఘం నాయకులతో కలిసి సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు భూక్యా రంజిత్ నాయక్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.మండల పరిధిలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించేందుకు గిరిజన సంఘం ఆధ్వర్యంలో సర్వేలు నిర్వహించి,తండా కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.అక్టోబర్ 1న మండల మహాసభ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.మండల మహాసభను,రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయడానికి గిరిజనులు, ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా కారేపల్లి మండల కేంద్రంలో 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని మంజూరు చేసి, మండల ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ గిరిజన సంఘం మండల అధ్యక్షుడు శోభన్,మండల కార్యదర్శి ఉసిరికాయలపల్లి మాజీ సర్పంచ్ బానోతు బన్సీలాల్ నాయక్, మండల నాయకులు మాలోతు బాలు నాయక్, బానోతు శ్రీనివాస్ నాయక్, భూక్యా రాంబాబు నాయక్, భూక్యా రమేష్, అజ్మీరా శ్రీను, బానోతు కిషన్ నాయక్,ధర్మసోత్ సూర్య నాయక్,భూక్యా పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు



# కామేపల్లి పాఠశాలల్లో ఘనంగా 'ఏక్ పెడ్ మా కే నామ్'

### మండలవ్యాప్తంగా 2,000 మొక్కలు నాటిన విద్యార్థులు, ఉపాధ్యాయులు

### పచ్చని పాఠశాలలే ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు పునాది: ఎంఈఓ గుగులోత్ వెంకట్

**కామేపల్లి, సెప్టెంబర్ 19 (మనం న్యూస్) :** పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడం మరియు విద్యార్థుల్లో ప్రకృతి పట్ల అవగాహన కల్పించే లక్ష్యంతో కామేపల్లి మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో గురువారం "ఏక్ పెడ్ మా కే నామ్" కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలవ్యాప్తంగా ఉన్న పాఠశాలల ప్రాంగణాల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు పాఠశాల సిబ్బంది కలిసి సుమారు 2,000 మొక్కలను నాటారు. కేవలం మొక్కలు నాటడమే కాకుండా, వాటిని నిరంతరం సంరక్షించే పూర్తి బాధ్యతను విద్యార్థులు, సిబ్బంది స్వీకరించారు. పాఠశాల ప్రాంగణాలను పరిశుభ్రంగా, పచ్చదనంతో ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ సందర్భంగా ఎంఈఓ గుగులోత్ వెంకట్ మాట్లాడుతూ.. "ఒక మొక్కను నాటడం ఎంత ముఖ్యమో, దానిని పెద్దది చేసి సంరక్షించడం అంతకంటే ప్రాధాన్యమైన బాధ్యత. పచ్చని పాఠశాలలే మన పిల్లల ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు బలమైన పునాదిగా నిలుస్తాయి" అని పేర్కొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు మరియు సిబ్బందికి ఆయన విద్యాశాఖ తరఫున ప్రత్యేక అభినందనలు తెలిపారు.




# బడుల్లో పచ్చదనం నింపాలి: సర్పంచ్ ఆరేం అచ్చమ్మ

**కామేపల్లి, సెప్టెంబరు 19, (మనం న్యూస్):** పాఠశాల ఆవరణల్లో పచ్చదనం పెంపొందించడం ద్వారా విద్యార్థులకు ఆహ్లాదకరమైన, ఆరోగ్యకరమైన వాతావరణం లభిస్తుందని కెప్టెన్ బంజారా గ్రామ సర్పంచ్ ఆరేం అచ్చమ్మ అన్నారు. కామేపల్లి మండల పరిధిలోని కెప్టెన్ బంజారా ప్రభుత్వ పాఠశాలలో పర్యావరణ పరిరక్షణను కాంక్షిస్తూ శనివారం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో సర్పంచ్ మొక్కలు నాటి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ స్పృహ కలిగి ఉండాలని, నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించే బాధ్యతను స్వీకరించాలని కోరారు. పచ్చని చెట్లతోనే పరిశుభ్రమైన వాతావరణం ఏర్పడి, భావితరాలకు సంతోషకరమైన భవిష్యత్తు అందుతుందన్నారు. పర్యావరణ పరిరక్షణలో స్థానికులు, విద్యార్థులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సీనియర్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



మనం
జనం కోసం అక్షర యజ్ఞం..



## వైరా

వైరా - కారేపల్లి - కొణిజర్ల - ఏన్కూరు - జూలూరుపాడు

# స్నేహితురాలి కుటుంబానికి ఆపన్నహస్తం

**కామేపల్లి, సెప్టెంబర్ 19 (మనం న్యూస్) :** ఆపద సమయంలో స్నేహితురాలి కుటుంబానికి అండగా నిలిచి మానవత్వాన్ని చాటుకున్నారు కామేపల్లి మండల పరిధిలోని ముచ్చర్ల--జాస్తిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల 2005-2006 విద్యా సంవత్సరం పదో తరగతి పూర్వ విద్యార్థులు. సదరు విభాగానికి చెందిన సఫియా భర్త నాగుల్ మీరా ఇటీవల గుండెపోటుతో అకస్మాత్తుగా మృతి చెందారు. దీంతో ఆ కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో పడింది. ఈ విషయం తెలుసుకున్న తోటి స్నేహితులు తక్షణమే స్పందించారు. తమ స్నేహితురాలిని ఆదుకోవాలని నిర్ణయించుకుని, అందరూ కలిసి రూ.50,000ల ఆర్థిక సహాయాన్ని సఫియా కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా మిత్రులు మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న స్నేహితురాలికి అండగా నిలవడం తమ బాధ్యత అని తెలిపారు. ఎన్ని ఏళ్లు గడిచినా తమ మధ్య ఉన్న స్నేహబంధం విడదీయరానిదని, కష్టకాలంలో తోడుగా నిలవడమే స్నేహానికి నిజమైన నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఎస్. నాగరాజు, సిహెచ్. తిరుమలరావు, ఎ. నాగరాజు, జి. సతీష్, హరీష్, సంతోషి, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వినాయక నిమజ్జనం

**వైరా, సెప్టెంబర్ 19 (మనం న్యూస్):** వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వినాయక చవితి సందర్భంగా విఘ్నేశ్వరుడికి ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తిశ్రద్ధలతో నిర్వహించిన వినాయక నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ విఘ్నేశ్వరుడిని ప్రార్థిస్తూ వైరా నియోజకవర్గ ప్రజలందరికీ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు, సకల శుభాలు కలగాలని ఆకాంక్షించారు. నిమజ్జన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. "గణపతి బప్పా మోరియా" నినాదాలతో కార్యక్రమం భక్తిమయ వాతావరణంలో కొనసాగింది. వినాయక నిమజ్జన కార్యక్రమంలో వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొర్రా రాజశేఖర్, కట్ల రంగారావు, సూతకాని జైపాల్, రామ్ పూడి రోశయ్య, ఏదునూరి సీతారాములు, వీరంశెట్టి సీతారాములు, శీలం చంద్రశేఖర్ రెడ్డి, చెరుకూరి కిరణ్, పమ్మి అశోక్ తదితరులు ఉన్నారు.



# భవిష్యత్తు మనుగడ కోసం మొక్కలు నాటాలి

### ఏక్ పెడ్ మాకే నామ్ పేరుతో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్న మండల అధికారులు

**కారేపల్లి, సెప్టెంబర్ 19 (మనం న్యూస్) :** ఏక్ పేడ్ మాకే నామ్ పేరుతో మొక్కలు నాటడం భవిష్యత్ తరాలకు అందించే గొప్ప కానుక అని,భవిష్యత్తు మనుగడ కోసం మొక్కలు నాటాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి బానోతు పద్మ తెలిపారు.సింగరేణి మండలంలో గల ప్రభుత్వ పాఠశాల,కళాశాలల్లో ఏక్ పెడ్ మాకే నామ్ అమ్మ పేరుతో ఒక మొక్క నాటే కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ హై స్కూల్,ప్రభుత్వ జూనియర్ కళాశాల,తెలంగాణ మోడల్ పాఠశాలల్లో శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో పద్మ మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి ఒక్కొక్క మొక్క నాటాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కారేపల్లి సర్పంచ్ మేదరి టోనీ, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విజయకుమారి, కారేపల్లి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్యామ్,జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్యామ్, ఏపీవో కోటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి నెహ్రూ, ఫీల్డ్ అసిస్టెంట్లు,పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



మనం
జనం కోసం అక్షర యజ్ఞం



# మధిర

మధిర - ఎర్రుపాలెం - బోనకల్- చింతకాని - ముదిగొండ

## సుందరయ్య నగర్‌లో మహా అన్నదానం

**– సిద్ధిబుద్ధి వినాయక ఉత్సవాల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత, సీఐలు రమేష్, మధు**







**మధిర, సెప్టెంబర్ 19(మనం న్యూస్):** మధిర పట్టణ పరిధిలోని సుందరయ్య నగర్‌లో సిద్ధిబుద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం మహా అన్నదాన కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మధిర మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత, టౌన్ సీఐ రమేష్, రూరల్ సీఐ మధు, మధిర ప్రెస్ క్లబ్ సభ్యులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు అన్నదానాన్ని ప్రారంభించారు. సుందరయ్య నగర్ కాలనీవాసులు గత 12 సంవత్సరాలుగా భక్తిశ్రద్ధలతో సిద్ధిబుద్ధి వినాయక ఉత్సవాలను విజయవంతంగా నిర్వహిస్తుండటం అభినందనీయమని కొనియాడారు. భక్తిభావంతో పాటు సమాజ సేవలో భాగంగా అన్నదానం వంటి కార్యక్రమాలు చేపట్టడం సంతోషకరమని పేర్కొన్నారు. గత 12 ఏళ్లుగా కొనసాగుతున్న ఈ ఉత్సవాలను ప్రతి ఏటా మరింత ఘనంగా ముందుకు తీసుకెళ్తున్నందుకు గాను ఉత్సవ కమిటీ సభ్యులను, నిర్వాహకులను అతిథులు ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం కాలనీవాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సిద్ధిబుద్ధి వినాయక ఉత్సవ కమిటీ ప్రతినిధులు, కాలనీ పెద్దలు, మహిళలు మరియు స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చింతకాని ఉన్నత పాఠశాలలో ఘనంగా మొక్కలు నాటే కార్యక్రమం




**చింతకాని, సెప్టెంబర్ 19(మనం న్యూస్):** చింతకాని ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం మొక్కలు నాటే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి రామారావు , గ్రామ సర్పంచ్ కిలారు మనో హర్ హాజరయ్యారు. విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యా యురా లు ఉషా మహాలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యా యులు పూనాటి వెంకటేశ్వర్లు , ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పాఠశాల ఆవరణలో వివిధ రకాల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎంఈవో రామారావు గారు మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణలో విద్యార్థుల పాత్ర కీలకమని, ప్రతి విద్యార్థి ఒక మొక్కను నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు. సర్పంచ్ మనోహర్ మాట్లాడు తూ పచ్చదనం – పరిశుభ్రతతోనే ఆరోగ్యకరమైన సమాజం సాధ్యమన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని ఉపాధ్యాయులు విద్యార్థులకు సూచించారు.

## ఏక్ పెడ్ మా కే నామ్ అనేది భారతదేశంలో తల్లి గౌరవార్థం

**– పర్యావరణ పరిరక్షణ కోసం చేపట్టిన బృహత్తర వక్షారోపణ మొక్కలు నాటారు**



**ఎర్రుపాలెం, సెప్టెంబర్ 19 (మనం న్యూస్):** మండల పరిధిలో పెద్ద గోప వరంలో ఉద్య మం. ముఖ్యాంశాలు: ప్రారంభం ఈ ప్రచారా న్ని భారత ప్రభుత్వం పర్యావరణాన్ని పరిరక్షించ డానికి హరిత వాతావరణాన్ని ప్రోత్స హించడానికి ప్రారంభించింది ముఖ్య ఉద్దేశ్యం ప్రతి ఒక్కరూ తమ తల్లి పేరు మీద లేదా తల్లి జ్ఞాపకార్థం కనీసం ఒక మొక్క నాటి దానిని సంరక్షించాలని ఈ ప్రచారం ప్రోత్సహిస్తుంది ప్రతిస్పందన ఈ కార్యక్రమానికి దేశవ్యాప్తంగా ప్రజల నుండి పాఠశాలలు సంస్థల నుండి విశేష స్పందన లభించింది కోట్లాది మొక్కలు నాటడం ద్వారా పచ్చదనాన్ని పెంపొందించడంలో ఇది కీలక పాత్ర పోషిస్తోంది. ఈ క్రమంలో గ్రామ అధ్యక్షుడు ఓబుల్ రెడ్డి గోపాలరెడ్డి ఉప సర్పంచ్ గద్దల స్వర్ణ కుమారి పంచాయతీ కార్యదర్శి గ్రామ పెద్దలు కుడుముల గాంధీ నారాయణరెడ్డి ఇనపనూరి భాస్కర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ఫీల్డ్ అసిస్టెంట్ పంచాయతీ పారిశుద్ధ కార్మికులు గ్రామస్తులు యువకులు పాఠశాల విద్యార్థులతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటడం జరిగింది.

## ఘనంగా వినాయక నిమజ్జనం వేడుకలు






**ఎర్రుపాలెం, సెప్టెంబర్ 19 (మనం న్యూస్):** మండల పరిధిలో పెద్ద గోపవరం గ్రామంలో బీసీ కాలనీ నందు మనం రిపోర్టర్ శ్రీనివాస్ కాంప్లెక్స్ లో ఏర్పాటు చేసిన గణనాథుడికి ఘనంగా వీడ్కోలు. గ్రామ సర్పంచ్ లక్కిరెడ్డి చెన్నమ్మ లక్కిరెడ్డి కృష్ణారెడ్డి గ్రామ శాఖ అధ్యక్షుడు ఓబుల్ రెడ్డి గోపాల్ రెడ్డి లక్కిరెడ్డి శేఖర్ రెడ్డి యరమల వెంకట్రాంరెడ్డి ఓబుల్ రెడ్డి గోపాలకృష్ణారెడ్డి వేమిరెడ్డి గోపిరెడ్డి చింతల శివయ్య నవీన్ కుమార్ బుంగ ప్రభాకర్ గరిగంటి గోపి విగ్నేశ్వర యూత్ గ్రామ ప్రజలు భక్తులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

## చింతకాని పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్




**చింతకానీ ,సెప్టెంబర్ 19(మనం న్యూస్):** సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగిస్తూ కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ అధికారులకు ఆదేశించారు. శనివారం చింతకాని పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్ స్టేషన్‌లోని రికార్డులు, కేసుల దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసులు, సిబ్బంది పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. సిసి టిఎన్ఎస్ (క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్‌వర్క్ సిస్టమ్)లో కేసులకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు పూర్తి స్థాయిలో అప్‌డేట్ చేయాలని, దర్యాప్తులో ఈ సాక్ష్య ను సమర్థవంతంగా వినియోగించి, ఆధారాలను శాస్త్రీయ పద్ధతిలో భద్రపర చాలన్నారు. ఎన్ఏటిజి ఆర్ ఐ డి (నేషనల్ ఇంటెలిజెన్స్ గ్రిడ్) టి జి సి ఓ పి (తెలంగాణ క్రిమినల్ ఆపరే షన్ పోర్టల్) వంటి సాంకేతిక వేదికలను దర్యాప్తులో సమర్థవంతంగా వినియోగించాలన్నారు. భూ వివాదాల కేసుల్లో నిర్దేశిత ఎస్ ఓ పి (స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్) ను తప్పనిసరిగా పాటిస్తూ, నిష్పక్షపా తంగా విచారణ చేపట్టాలన్నారు. చట్టపరమైన అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. మాదకద్రవ్యాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలి. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయం, వినియోగంపై నిరంతర నిఘా కొనసాగించాలని పేర్కొన్నారు. విద్యార్థులు, యువత, ప్రజలకు సైబర్ నేరాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను సత్వరమే స్వీకరించి, వాటిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటూ ప్రజలకు మెరుగైన పోలీసింగ్ సేవలు అందించాలని, స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు నేరాల నియంత్రణ, నేరస్తులపై నిఘా, ప్రజలకు భద్రత కల్పించడంలో అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని పోలీస్ కమిషనర్ ఆదేశించారు.

## విద్యార్థులకు యూనిఫాం, షూస్ పంపిణీ చేసిన సర్పంచ్ చేకూరి ఆదిలక్ష్మి



**మధిర, సెప్టెంబర్ 19(మనం న్యూస్):** ఇల్లూరు గ్రామ పంచాయతీ పరిధిలోని జెడ్పీహెచ్ఎస్ మరియు సీపీఎస్ పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన యూనిఫాం, షూస్‌ను సర్పంచ్ చేకూరి ఆదిలక్ష్మి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ కోట వీరయ్య, వార్డు సభ్యులు, జెడ్పీహెచ్ఎస్ మరియు సీపీఎస్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, స్కూల్ చైర్మన్ నిర్మల జ్యోతి, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు యూనిఫాం, షూస్ పంపిణీ చేశారు.

## ఏక్ పేడ్ మా కే నామ్ 3.0 కార్యక్రమంలో మొక్కల నాటిన చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథం

**– అమ్మ కోసం మొక్కలు నాటి... వాటిని కంటికి రెప్పలా కాపాడుకుందాం: విద్యార్థులకు పిలుపు**



**మధిర, సెప్టెంబర్ 19(మనం న్యూస్):** పచ్చదనం, పరిశుభ్రతతోనే ఆరోగ్యకరమైన సమాజం సాధ్యమని మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథం స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఏక్ పేడ్ మా కే నామ్ (తల్లి పేరిట ఒక మొక్క) 3.0 కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు ఇల్లందులపాడు ప్రాథమిక పాఠశాల ప్రాంగణాలలో ఆమె మొక్కలు నాటారు. విద్యార్థి దశ నుంచే పర్యావరణంపై ప్రేమ, మొక్కల పట్ల శ్రద్ధ అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సూర్యదేవర కోటేశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కాంగ్రెస్ నాయకులు కోట డేవిడ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గణనాథుడి ఆశీస్సులతో సత్తుపల్లి ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

### – మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్

**సత్తుపల్లి టౌన్, సెప్టెంబర్ 19 ( మనం న్యూస్ ):** సత్తుపల్లి పట్టణ ప్రజలందరూ గణనాథుడి ఆశీస్సులతో సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ ఆకాంక్షించారు.సత్తుపల్లి పట్టణంలోని 3వ వార్డు, 14వ వార్డు గాంధీనగర్‌లో గణేశ్ నిమజ్జన వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కూసంపూడి మహేష్ హాజరై గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిమజ్జన వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గణనాథుడి కృపతో సత్తుపల్లి ప్రజలందరి జీవితాల్లో సుఖశాంతులు, సౌభాగ్యం వెల్లివిరియాలని కోరుకున్నట్లు తెలిపారు. గణేశ్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో విజయవంతంగా నిర్వహించిన ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులను అభినందించారు.ప్రజల మధ్య ఐక్యత, సోదరభావం మరింత



బలపడాలని, సత్తుపల్లి అభివృద్ధి, ప్రజల సంక్షేమం నిరంతరం కొనసాగాలని గణనాథుడిని ప్రార్థించినట్లు కూసంపూడి మహేష్ తెలిపారు.కార్యక్రమంలో మేకల నరసింహారావు, క్లబ్బు వెంకన్న, షేక్ బాబు, మేడే శీను, దావూద్ షేక్, చాంద్ పాషా, అద్దంకి అనిల్, గంద్ర రఘు, జొన్నలగడ్డ కృష్ణ, తడికమళ్ల సాల్మన్తో పాటు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

# సాయిస్ఫూర్తి అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

**సత్తుపల్లి టౌన్ , సెప్టెంబర్ 19 ( మనం న్యూస్ ) :** మండల పరిధిలోని గంగారం సాయిస్ఫూర్తి అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో 2026--27 విద్యాసంవత్సరానికి సంబంధించి అన్ని ఇంజనీరింగ్ విభాగాల ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. నూతన విద్యార్థులకు సీనియర్లు ఆత్మీయ స్వాగతం పలికే వేదికగా ఫ్రెషర్స్ డే వేడుకలు నిలుస్తాయన్నారు. విద్యార్థులు స్నేహభావంతో మెలుగుతూ, పరస్పరం సహకరించుకుంటూ విద్యలో రాణించాలని సూచించారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఊటుకూరి శేషారత్నకుమారి మాట్లాడుతూ.. ఫ్రెషర్స్ డే వేడుకలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు సృజనాత్మకతను వెలికితీస్తాయన్నారు. నాలుగేళ్ల ఇంజనీరింగ్ విద్యను కష్టపడి, ఇష్టంతో అభ్యసిస్తే ఉన్నతమైన భవిష్యత్తును సొంతం చేసుకోవచ్చని తెలిపారు.కళాశాల చైర్మన్, హెటిరో ఫార్మాస్యూటికల్స్ అధినేత, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ బండి పార్థసారథిరెడ్డి, విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ట్రస్టీ బండి అన్విద వర్చువల్‌గా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ఫ్రెషర్స్ డే వేడుకలు కళాశాలలో మంచి




సంప్రదాయంగా కొనసాగాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్ యాకూబ్, సైన్స్ అండ్ హ్యూమానిటీస్ విభాగాధిపతి డాక్టర్ షేక్ మీరాసాహెబ్, అన్ని ఇంజనీరింగ్ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. వేడుకల్లో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

# అమ్మ పేరుతో మొక్క.. భవిష్యత్తుకు బహుమతి

### – విశ్వశాంతి విద్యాలయంలో ఘనంగా 'ఏక్ పేడ్ మా కే నామ్'

**సత్తుపల్లి టౌన్, సెప్టెంబర్ 19 ( మనం న్యూస్ ) :** అమ్మ పేరుతో ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించడం ద్వారా పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సత్తుపల్లి మున్సిపల్ కమిషనర్ నర్సింహ, మండల విద్యాశాఖ అధికారి రాజేశ్వరరావు పిలుపునిచ్చారు.ప్రభుత్వం పిలుపునిచ్చిన 'ఏక్ పేడ్ మా కే నామ్' (అమ్మ పేరుతో ఒక మొక్క) కార్యక్రమంలో భాగంగా శనివారం సత్తుపల్లిలోని విశ్వశాంతి విద్యాలయంలో విద్యార్థులతో కలిసి అధికారులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మొక్కలను అందజేసి, వాటిని తమ తల్లి పేరుతో నాటి, బాధ్యతగా సంరక్షించాలని సూచించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి తన తల్లి పేరుతో ఒక మొక్కను నాటి, అది పెద్ద చెట్టుగా ఎదిగే వరకు సంరక్షించే బాధ్యతను స్వీకరించాలని అన్నారు. అమ్మ పేరుతో నాటిన ప్రతి మొక్క భవిష్యత్ తరాలకు అందించే విలువైన బహుమతిగా నిలవాలని ఆకాంక్షించారు.అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు విద్యార్థులతో పర్యావరణ ప్రతిజ్ఞ చేయించారు. తల్లిని ఎంతగా ప్రేమిస్తామో ప్రకృతిని కూడా అంతే ప్రేమిస్తామని, నీటిని



వృథా చేయకుండా, చెట్లను కాపాడుతూ పచ్చదనాన్ని పెంపొందిస్తామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు."అమ్మ పేరుతో ఒక మొక్క.. భవిష్యత్తుకు ఒక బహుమతి" అనే సందేశంతో ప్రతి విద్యార్థి మొక్కను నాటి, దానిని సంరక్షించాలని ప్రిన్సిపల్ పిలుపునిచ్చారు. మొక్క నాటడం మాత్రమే కాకుండా, దానిని కాపాడటం ద్వారా పర్యావరణ పరిరక్షణ బాధ్యతను చిన్న వయసు నుంచే విద్యార్థులు అలవర్చుకోవాలని అన్నారు.కార్యక్రమంలో విశ్వశాంతి విద్యాలయ విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్య ప్రతినిధి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.





## పిడుగుపాటుతో రైతు దుర్మరణం

**వేంసూరు, సెప్టెంబర్ 19 (మనం న్యూస్):** వేంసూరు మండలంలోని లచ్చన్నగూడెం గ్రామంలో పిడుగుపాటుకు రైతు పర్స ఆనందరావు (52) మృతి చెందాడు. వ్యవసాయ పనుల నిమిత్తం పొలానికి వెళ్లిన సమయంలో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురవడంతో ఆయనపై పిడుగు పడింది. తీవ్రంగా గాయపడిన ఆనందరావును సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడికి భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. కుటుంబానికి పెద్ద దిక్కును కోల్పోవడంతో గ్రామంలో విషాదం నెలకొంది. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## చింతగూడెం పాఠశాలలో ఏక్ పేడ్ మా కా నామ్

**పెనుబల్లి సెప్టెంబర్ 19(మనం న్యూస్ ):** పెనుబల్లి మండల పరిధిలో చింతగూడెం గ్రామ పంచాయతీ లో స్కూల్ నందు గ్రామ సర్పంచి గూడూర్ భవాని ఆధ్వర్య ంలో మరియు మండల విద్యాశాఖ అది ,కారి కావేటి మోహన్ రావు మరియు ఉ పాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థు లు పంచాయతీ సిబ్బంది పాల్గొని మొక్క లు నాటడం జరిగింది అనంతరం మొక్క ల కు నీళ్లు పోసి విద్యార్థులకు పలు చూసినాలు సలహాలు ఇచ్చారు మొక్కల ఉపయోగలు వాటి మానవులకు అవసరలు మొక్కల పెంపకం మొక్కల ప్రయోజనల గురించి వివరంగా విద్యా ర్థులకు వివరించారు.విద్యార్థులు ఉపాధ్యాయులు గ్రామ సర్పంచ్ పాల్గొన్నారు.



## పోషక విలువలు కలిగిన ఆహారంపై అవగాహన

**వేంసూరు, సెప్టెంబర్ 19 (మనం న్యూస్):** పోషణ మాసంలో భాగంగా శని వారం మండలపరిధిలోని మొద్దులగూ డెం గ్రామంలో సర్పంచ్ దొడ్డాశోభనా చలం ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహిం చారు. భాగంగా తల్లు ల సమావేశం ఏర్పాటు చేసి పోషక విలు వలు కలిగినటువంటి ఆహారం గురించి వివరించి, పిల్లలకు అక్షరాభ్యాసం నిర్వహించారు.సెక్టార్ సూపర్వైజర్ గంగాజలం, హెచ్ వి ఫాతిమా, ఏఎన్ఎం అరుణకుమారి, అంగన్వాడీ టీచర్లు శ్రీలక్ష్మి, జయమ్మ, లక్ష్మీకాంత తల్లులు హాజరయ్యారు.



## దుద్దుపూడిలో వినాయకునికి మట్టా ప్రత్యేక పూజలు

### – నారాయణ సేవను ప్రారంభించిన దయానంద్

**వేంసూరు, సెప్టెంబర్ 19 (మనం న్యూస్):** వేంసూరు మండలం దుద్దుపూడి గ్రామంలో వి నాయక చవితి నవరాత్రుల సందర్భంగా గణేశు నికి శనివారం ఉత్సవ కమిటీ నిర్వాహకు లు, భక్తులు వేద పండితుల చేత ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతి థిగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్ పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.భక్తులకు భోజనం దయానంద్ వడ్డించారు. ఈ కార్యక్రమంలో: వేంసూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాసర చంద్రశేఖర్ రెడ్డి,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పుచ్చకాయల సోమిరెడ్డి, వేంసూరు మండల కాంగ్రెస్ నాయకులు,గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ,గ్రామపెద్దలు కూకలకుంట పుల్లారావు పాల్గొన్నారు.



మనం
మనం కోసం అక్షర యజ్ఞం.




# కల్లూరు

కల్లూరు మున్సిపాలిటీ - కల్లూరు మండలం - తల్లాడ



## తల్లి పేరుతో మొక్కను నాటి సంరక్షించాలి..

**– అదనపు కలెక్టర్ శ్రీజ..**

**తల్లాడ, సెప్టెంబర్ 19 (మనం న్యూస్):** సమాజంలో ప్రతి ఒక్కరూ తమ తల్లి పేరుతో మొక్కను నాటి సంరక్షిం చాలని జిల్లా అదన కలెక్టర్ శ్రీజ సూచించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు చేపట్టినఏక్ పేడ్ మా కే నామ్ లో భాగంగా శనివారం మండలంలోని పినపాక పాఠశాల ఆవరణలో ఆమె మొక్కలు నాటారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు.అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ తల్లి పేరు మీద ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని పిలుపునిచ్చారు. పర్యావరణ సమతుల్యతకు, భావి తరాలకు మొక్కలు ఎంతో అవసరమని, విద్యార్థులు చిన్న వయసు నుండే పర్యావరణంపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గు్రం శ్రీనివాస రావు, ఇంచార్జి డీఈవో సదాన ందరం, ఎంపీడీవో శ్రీధర్ రాజు, ఎంఈఓ దామోదర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి సంఘం ఆధ్వర్యంలో మహా అన్నదానం..

**తల్లాడ, సెప్టెంబర్ 19 (మనం న్యూస్):** తల్లాడ పట్టణంలో వినాయక నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు పూజారి తనుగుల మణికంఠ శర్మ మంత్రో చ్ఛారణతో ఏర్పాట్లు పూర్తయ్యా యి.వినాయక నిమజ్జనాన్ని పురస్కరించుకొని రెడ్డి యువజన సంఘం ఆధ్వర్యంలో మహా అన్నదాన



కార్యక్రమాన్ని నిర్వహించారు. నిమజ్జనానికి తరలివచ్చే భక్తులు, ప్రజలకు అన్నదాన కార్యక్రమం ద్వారా సేవలందించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పెరికే నాగేశ్వరరావు, రెడ్డి సంఘం నాయకులు రెడ్డెం వీర మోహన్ రెడ్డి,దగ్గుల శ్రీనివాసరెడ్డి, విగ్రహ దాత మునుకూరి అప్పిరెడ్డి, నేరెళ్ళ పుల్లారెడ్డి, కోడూరి నాగేశ్వరరావు, కరుణాకర్ రెడ్డి పాల్గొన్నారు.



## అన్నారుగూడెం సాయిబాబా ఆలయంలో మహా అన్నదానం..

**తల్లాడ, సెప్టెంబర్ 19 (మనం న్యూస్):** తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలో వినాయక చవితి పర్వదిన నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్థానిక నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మలపల్లి రమేష్, మాజీ సర్పంచ్ మారెళ్ళ మమత, మల్లికార్జునరావు, మాజీ ఎంపీటీసీ తుమ్మలపల్లి సత్యవతి, మాజీ ఎంపీటీసీ జోసెఫ్ , జిల్లా కమిటీ నాయకులు కోసూరు వెంకటేశ్వరరావు, శిరిడి సాయిబాబా ఆలయ కమిటీ సభ్యులు , తదితర గ్రామ ముఖ్య నాయకులు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామంలోని ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి అన్నప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో షిరిడి సాయిబాబా ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అంతరిక్షంలో.. విద్యార్థుల విహారం!

**– తెలంగాణ గ్రామర్ స్కూల్‌లో 3డీ ప్లానిటోరియం ప్రదర్శన**



**కల్లూరు, సెప్టెంబర్ 19(మనం న్యూస్):** విద్యార్థుల్లో ఖగోళ విజ్ఞానంపై ఆసక్తిని పెంపొందించడంతో పాటు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చే ఉద్దేశంతో కల్లూరులోని తెలంగాణ గ్రామర్ స్కూల్‌లో 3డీ ప్లానిటో రియం ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా 3డీ సాంకేతికత ద్వారా సౌర కుటుంబం, గ్రహాలు, నక్షత్రాలు, అంతరిక్ష విశేషాలను విద్యార్థులు ఆసక్తిగా వీక్షించారు.పుస్తకాల్లో చదివిన ఖగోళ అంశాల ను 3డీ రూపంలో ప్రత్యక్ష అనుభూతితో తెలుసుకోవడంతో విద్యార్థు ల్లో ఉత్సాహం, ఉత్సుకత నెలకొంది. గ్రహాల కదలికలు, సౌర కుటు ంబ నిర్మాణం, విశ్వంలోని అద్భుతాలను 3డీ సాంకేతికత ద్వారా తెలుసుకోవడం విద్యార్థులను విశేషంగా ఆకట్టుకుంది.ఈ సందర్భం గా పాఠశాల ప్రిన్సిపాల్ ఇస్మాయిల్ మాట్లాడుతూ.. పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా విద్యార్థులకు అనుభవాత్మక విద్యను అందించడమే పాఠశాల లక్ష్యమని తెలిపారు. ఇటువంటి వినూత్న శాస్త్రీయ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో పరిశోధన ఆసక్తి, శాస్త్రీయ ఆలోచన విధానం మరింత పెరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పిడుగుపాటుతో మహిళ మృతి

**– పొలంలో పనిచేస్తుండగా విషాద ఘటన**
**– జమాయమ్మ మృతితో కుటుంబంలో అలుముకున్న విషాదఛాయలు**



**కల్లూరు, సెప్టెంబర్ 19 (మనం న్యూస్) :** పొలంలో వ్యవసాయ పను లు నిమిత్తం వెళ్లిన మహిళ పిడుగు పాటుకు గురై మృతి చెందిన విషాద ఘటన మండలంలో చోటుచేసుకు ంది. పొలంలో పనిచేస్తుం డగా ఒక్క సారిగా పిడుగు పడటంతో నల్లగట్ల జమాయమ్మ(50) అక్కడికక్కడే కుప్ప కూలినట్లు సమాచారం. పిడుగుపా టు తీవ్రతకు ఆమె అపస్మారక స్థితిలోకి వెళ్లడంతో కుటుంబ సభ్యు లు, స్థానికులు వెంటనే స్పందించి ఆస్పత్రికి తరలించే ప్రయత్నం చేసినప్పటికీ అప్పటికే మృతి చెందినట్లు



తెలిపారు. ఈ ఘటనతో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.రోజువారీ వ్యవసాయ పనుల్లో భాగంగా పొలానికి వెళ్లిన జమాయమ్మ తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబంలో విషాదం నెలకొంది. ఆమె మృతితో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. మృతురాలికి భర్త నల్లగట్ల లాజరు, కుమారుడు నల్లగట్ల ప్రవీణ్, కుమార్తె స్వాతి ఉన్నారు.

## వైభవంగా లాసాలేట్ మరియమాత మహోత్సవ వేడుకలు..

**– ఖమ్మం పీఠాధిపతి సగిలి ప్రకాష్ ..**



**తల్లాడ, సెప్టెంబర్ 19 (మనం న్యూస్):** తల్లాడ మండల పరిధిలోని నూతనకల్ గ్రామంలో విచారణ పరిశుద్ధ లాసలేట్ మరియతల్లి మహోత్సవ వేడుకలు విచారణ గురువులు రెవ. ఫా. నిఖిల్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రోమన్ క్యాథలిక్ ఖమ్మం జిల్లా పీఠాధిపతులు. డా" సగిలి ప్రకాష్ డిడి హాజరయ్యారు. ఈ సందర్భంగా విచారణ గురువులు ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం బిషప్. సగిలి ప్రకాష్ మాట్లాడుతూ పరిశుద్ధ లాసలేట్ మరియు తల్లి మహోత్సవం నూతనకల్ దేవాలయంలో నిర్వహిం చడం చాలా అద్భుతంగా ఉందన్నారు. ప్రియమైన బిడ్డలారా భయపడకుండా నా దగ్గరకు రండి, ఒక గొప్ప సువార్తను చెప్పు కోరుచున్నాను. నా బిడ్డలారా లోకమంతట తెలియజేయుచున్నాను. అని లాసలేట్ మరియతల్లి తెలి యపరచి ఉన్నది. అని బిషప్ ప్రకాష్ అన్నారు. దానిలో భాగంగా విచారణలో 9 రోజుల పాటు నిర్వహించినటువ ంటి మరియు తల్లి నవదిన ప్రార్థనలు జపమాలలు దివ్య బలి పూజలు నిర్వహించినందుకు ప్రత్యక్షంగా విచారణ గురువును ఉపదేశికులను సంఘ పెద్దలను అభినందించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ విచారణ గురువులు, మిట్టపల్లి విచారణ, తదితర గురువులు, సిస్టర్స్, ఉపదేశికులు, సంఘ పెద్దలు, మరియదళం సభ్యులు, విశ్వాసులు భక్తులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడమే లక్ష్యం

**సత్తుపల్లి, సెప్టెంబర్ 19, (మనం న్యూస్):** సత్తుపల్లి పట్టణంలోని అయ్యగారిపేట జెడ్పిహెచ్ ఎస్ బాలికల పాఠశాలలో పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడమే లక్ష్యంగా 'ఏక్ పేడ్ మా కే నామ్' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్‌పర్సన్ రేహానా బేగం, మున్సిపల్ కమిషనర్ల రసింహ, ఎమ్ఈవో ఎన్. రాజేశ్వర్ రావు హాజరయ్యారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్. నాగేశ్వర్ రావు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు పాఠశాల



ప్రాంగణంలో మొక్కలు నాటి, వాటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని విద్యార్థులకు తెలియజేశారు. చెట్లు పర్యావరణ సమతుల్యతను కాపాడటంతో పాటు భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందిస్తాయని వారు పేర్కొన్నారు. విద్యార్థులు ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొని మొక్కలను నాటారు. మొక్కలను సంరక్షిస్తూ పాఠశాల పరిసరాలను పచ్చదనంతో నింపాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# కరువు నివారణ చర్యలు చేపట్టాలి

### – పంట నష్టాలపై సమగ్ర సర్వే నిర్వహించి రైతులను ఆదుకోవాలి



**కొత్తగూడెం టౌన్ సెప్టెంబర్ 19 (మనం న్యూస్) :** కలెక్టరేట్, నెలకొన్న వర్షాభావ పరిస్థితులపై సమగ్ర సర్వే నిర్వహించి, పంట నష్టాలను అంచనా వేసి కరువు నివారణ చర్యలు చేపట్టాలని అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం జిల్లా కలెక్టరేట్ ఎదుట రైతులు, కూలీలతో కలిసి ధర్నా నిర్వహించి, వ్యవసాయ శాఖ అధికారి రామకృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ ధర్నాకు అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకురాలు పెద్దగ్రోని ఆదిలక్ష్మి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కల్తి వెంకటేశ్వర్లు, నాయకులు ఎస్.కె. ఉమర్, కొమరం సత్యనారాయణ మాట్లాడుతూ జిల్లాలో వర్షాభావ పరిస్థితుల కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పంట నష్టాలపై సమగ్ర సర్వే నిర్వహించి, ప్రభుత్వానికి నివేదిక సమర్పించి రైతులను తక్షణమే ఆదుకోవాలని కోరారు. సీతారామ ప్రాజెక్టు ప్రారంభ రూపకల్పన ప్రకారం కాలువ పనులను పూర్తి చేసి జిల్లాలోని సాగుభూములకు సాగునీరు అందించినట్లయితే ప్రస్తుత కరువు పరిస్థితిని కొంతవరకు నివారించుకునే అవకాశం ఉండేదన్నారు. సాగునీటి ప్రాజెక్టుల విషయంలో ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే రైతులు కరువు పరిస్థితులను ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. పంట నష్టాలకు ప్రభుత్వమే బాధ్యత వహించి రైతులకు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతమైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆదివాసీలు సాగు చేస్తున్న పోడు భూములకు పట్టాలు మంజూరు చేయాలని కోరారు. హరితహారం పేరుతో స్వాధీనం చేసుకున్న భూములను తిరిగి రైతులకు అప్పగించాలని, అటవీశాఖ అధికారుల దాడులను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, సాగు బోరుబావులకు రోజుకు 16 గంటల పాటు నాణ్యమైన త్రీఫేస్ విద్యుత్ సరఫరా చేయాలని కోరారు. వీబీజీ రాంజీ ఉపాధి పథకం ద్వారా రోజుకు రూ.600 కూలీ చెల్లిస్తూ 200 రోజుల పని దినాలు కల్పించాలని, జాబ్ కార్డు లేని నిరుపేదలను గుర్తించి జాబ్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల నుంచి రుణాల వసూళ్ల విషయంలో ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకులు ఒత్తిడి చేయకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ధర్నాలో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి భూక్య హర్ష్య, నాయకులు కొమరం సత్యనారాయణ, కుంజ కృష్ణ, భూక్య నర్సింగ్, ఇంటిక లక్ష్మి, రమేష్, బాబు, వెంకట్రామ్, ముసలి సతీష్, కుంజ జోగారావు, రామలక్ష్మి, లిక్కి నరేష్, రాజేష్, మడకం రాకేష్, బత్తుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# 45 ఏళ్ల సీపీఐ అనుబంధానికి ముగింపు

### – బీఆర్ఎస్‌లోకి.. కిలారి ప్రసాద్ బలోపేతానికి కృషి చేస్తానని ప్రకటన



**కొత్తగూడెం టౌన్ సెప్టెంబర్ 19 (మనం న్యూస్) :** కొత్తగూడెం రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. సీపీఐలో సుమారు 45 ఏళ్లుగా కొనసాగిన సీనియర్ నాయకుడు కిలారి ప్రసాద్ పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరారు. సీపీఐలో సీనియర్ నాయకులు, కార్యకర్తలకు తగిన ప్రాధాన్యత, గుర్తింపు లభించడం లేదని ఆరోపిస్తూ తాను బీఆర్ఎస్‌లో చేరినట్లు ఆయన తెలిపారు. తనతో పాటు వందలాది మంది కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారని, రానున్న రోజుల్లో మరింత మంది నాయకులు, కార్యకర్తలను బీఆర్ఎస్‌లోకి తీసుకువచ్చి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ప్రకటించారు.

**45 ఏళ్ల అనుబంధానికి తెర**

సీపీఐలో సుదీర్ఘకాలంగా కొనసాగిన తాను పార్టీ కోసం ఎన్నో ఇబ్బందులు, అవమానాలు ఎదుర్కొన్నప్పటికీ పార్టీని వీడలేదని కిలారి ప్రసాద్ తెలిపారు. గతంలో మహమ్మద్ రజబలి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనూ పార్టీ కోసం పూర్తిస్థాయిలో పనిచేశానని పేర్కొన్నారు. పార్టీ సిద్ధాంతాలపై నమ్మకంతో దశాబ్దాల పాటు కొనసాగానని, అయితే ప్రస్తుత పరిస్థితుల్లో సీనియర్ కార్యకర్తలకు తగిన గుర్తింపు, గౌరవం దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దశాబ్దాలుగా పార్టీ కోసం పనిచేసిన పాత కార్యకర్తలను పక్కనపెట్టి, ఇటీవల పార్టీలోకి వచ్చిన వారికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ఆయన ఆరోపించారు. పార్టీలో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలోనే సీపీఐని వీడి బీఆర్ఎస్‌లో చేరాలని నిర్ణయించుకున్నట్లు వెల్లడించారు.

**బీఆర్ఎస్ బలోపేతానికి కృషి**



తాను ఒంటరిగా పార్టీ మారలేదని కిలారి ప్రసాద్ తెలిపారు. తనతో పాటు సీపీఐలో పనిచేసిన వందలాది మంది కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో మరింత మంది నాయకులు, కార్య కర్తలను బీఆర్ఎస్‌లోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని చెప్పారు. తనతో కలిసి పనిచేసిన పలువురు సీనియర్ నాయకులు కూడా రాజకీయ ప్రత్యామ్నాయాలపై ఆలోచిస్తున్నారని ఆయన తెలిపారు. త్వరలోనే సీపీఐకి చెందిన మరికొందరు ముఖ్య నాయకులు ఇతర పార్టీల్లో చేరే అవకాశం ఉందని పేర్కొన్నారు.

**కొత్తగూడెం రాజకీయాల్లో చర్చ :** కిలారి ప్రసాద్ పార్టీ మారడం కొత్తగూడెం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. సుమారు 45 ఏళ్ల సీపీఐ అనుబంధానికి ముగింపు పలికి ఆయన బీఆర్ఎస్‌లో చేరడం, ఆయన వెంట వందలాది మంది కార్యకర్తలు కూడా చేరినట్లు ప్రకటించడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే కిలారి ప్రసాద్ చేసిన ఆరోపణలపై సీపీఐ నాయకత్వం నుంచి అధికారిక స్పందన వెలువడాల్సి ఉంది. ఆయన ప్రకటించినట్లుగా మరికొందరు సీనియర్ నాయకులు, కార్యకర్తలు పార్టీని వీడుతారా? బీఆర్ఎస్‌లోకి చేరికలు ఏ స్థాయిలో కొనసాగుతాయి? అన్నది రానున్న రోజుల్లో స్పష్టమయ్యే అవకాశం ఉంది.

# మోసపు లింకులు

### – అనుమానాస్పద లింక్‌లపై క్లిక్ చేయొద్దన్న ఎస్పీ రోహిత్‌రాజు

**కొత్తగూడెం క్రైమ్ , సెప్టెంబర్ 19 , ( మనం న్యూస్ ) :** ఫిషింగ్ సందేశాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ బి. రోహిత్‌రాజు సూచించారు. నిజమైనవిగా కనిపించే సందేశాల ద్వారా సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసగించే అవకాశం ఉందన్నారు. బహుమతులు గెలుచుకున్నారంటూ, ఆఫర్లు వచ్చాయంటూ లేదా ఖాతా వివరాలను నవీకరించాలంటూ వచ్చే అనుమానాస్పద సందేశాల్లోని లింక్‌లను తెరవొద్దని సూచించారు. లింక్‌ను తెరవడానికి ముందు పంపినవారి వివరాలను పరిశీలించి, సందేశం నిజమైనదో కాదో ధ్రువీకరించుకోవాలన్నారు. వ్యక్తిగత, బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీ, పాస్‌వర్డ్‌లను ఎవరికీ వెల్లడించవద్దన్నారు. అనుమానాస్పద సందేశాలను తొలగించాలని, సైబర్ మోసానికి గురైన వెంటనే 1930కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సైబర్ క్రైమ్ సీఐ జితేందర్ సూచించారు. అప్రమత్తతతోనే సైబర్ మోసాలను నివారించవచ్చన్నారు.




# కొత్తగూడెం

కొత్తగూడెం కార్పొరేషన్ - సింగరేణి

## భక్తిశ్రద్ధలతో సత్యనారాయణ స్వామి వ్రతం

### – 56వ డివిజన్‌లో ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు





**కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 19 (మనం న్యూస్):** గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 56వ డివిజన్‌లో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో ఆరవ రోజు సత్యనారాయణ స్వామి వ్రతాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. బాలశెట్టి సుందర్ రాజ్--బాలశెట్టి సత్యభామ (మాజీ కౌన్సిలర్ ) దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేకంగా సత్యనారాయణ స్వామి వ్రతాన్ని ఏర్పాటు చేసి, శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మండపంలో ప్రత్యేక పూజలు, వ్రత కార్యక్రమాలు నిర్వహించగా, పెద్ద సంఖ్యలో భక్తులు, దంపతులు పాల్గొని సత్యనారాయణ స్వామివారిని భక్తిశ్రద్ధలతో పూజించారు. స్వామివారి ఆశీస్సులు పొందుతూ కుటుంబ సభ్యులతో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని మండపం వద్ద ప్రతిరోజూ వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న ప్రతి కార్యక్రమాన్ని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కమిటీ సభ్యులు సమన్వయంతో పర్యవేక్షిస్తున్నారు. మండపం వద్ద భక్తుల రాకపోకలకు ఎలాంటి ఆటంకం కలగకుండా, పూజా కార్యక్రమాలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఉత్సవాల్లో పాల్గొంటుండటంతో మండపం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడుతోంది. గణేష్ నవరాత్రి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు కమిటీ సభ్యులు, స్థానిక భక్తులు సహకరిస్తూ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నారు.

## అలరిస్తున్న దత్తాత్రేయ శర్మ ప్రవచనాలు

### – పురాణాలు, సనాతన ధర్మంపై విశిష్ట ప్రసంగాలు.. ప్రజల్లో విశేష ఆదరణ



**కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 19 (మనం న్యూస్):** పట్టణ పురోహితులు, మంత్రశాస్త్ర పండితులు, ప్రగతినగర్ శివాలయం అయ్యగారిగా సేవలందిస్తున్న బ్రహ్మశ్రీ కొండవీటి దత్తాత్రేయ శర్మ గత 23 సంవత్సరాలుగా ఆధ్యాత్మిక రంగంలో విశేష సేవలు అందిస్తున్నారు. స్మార్త విధానంలో పూజలు, హోమాలు, వ్రతాలు, వివిధ శుభకార్యాలను నిర్వహించడంతో పాటు ఆగమశాస్త్ర ప్రకారం దేవతా ప్రతిష్ఠలు, చండీ యాగం, గణపతి యాగం, మృత్యుంజయ యాగం తదితర విశేష కార్యక్రమాలను ప్రజల శ్రేయస్సు కోసం నిర్వహిస్తున్నారు. పేద, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉంటూ జాతకాలు, పరిహారాలు తదితర ఆధ్యాత్మిక సేవలను లాభాపేక్ష లేకుండా అందిస్తున్నారు. ప్రతి ఒక్కరినీ సమానంగా ఆదరిస్తూ ముందుకు సాగడంతో ప్రజల్లో ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఏర్పడింది. ముఖ్యంగా పేద ప్రజలకు అందుబాటులో ఉండే పురోహితుడిగా “పేదల అయ్యగారు” అనే పేరు సంపాదించుకున్నారు. గత పదేళ్లుగా భారతం, రామాయణం వంటి ఇతిహాసాలు, పురాణాలు, దేవతా మహత్యాలు, సనాతన ధర్మానికి సంబంధించిన అంశాలపై దత్తాత్రేయ శర్మ నిర్వహిస్తున్న ప్రవచనాలు ప్రజలను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. సులభమైన భాషలో ఆధ్యాత్మిక విషయాలను వివరిస్తూ ధర్మం, సంస్కృతి, సంప్రదాయాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు. బహుముఖ ప్రజ్ఞాశాలిగా ఆధ్యాత్మిక, పురాణ, మంత్రశాస్త్ర రంగాల్లో సేవలందిస్తున్న దత్తాత్రేయ శర్మకు కొత్తగూడెం పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల్లోనూ ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోంది.

మనం
జనం కోసం అక్షర యజ్ఞం



# కొత్తగూడెం నియోజకవర్గం

కొత్తగూడెం కార్పొరేషన్ - చుంచుపల్లి - లక్ష్మీదేవిపల్లి, సుజాతనగర్

## లోకకల్యాణం, పర్యావరణ పరిరక్షణే పాదయాత్ర లక్ష్యం

**– శాంతి, ఐక్యతలతోనే సమాజ అభివృద్ధి సాధ్యం**
**– సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా**



**కొత్తగూడెం టౌన్ సెప్టెంబర్ 19 (మనం న్యూస్):** లోకకల్యాణం, మానవాళి శాంతి, ఐక్యతను ఆకాంక్షిస్తూ చేపట్టిన పాదయాత్ర విజయవంతం కావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా ఆకాంక్షించారు. భద్రాచలం శ్రీ సీతా రామచంద్రస్వామి దేవస్థానం నుంచి తిరుపతి శ్రీ వెంకటేశ్వరస్వామి క్షేత్రం వరకు సుమారు 600 కిలోమీటర్ల మేర కొనసాగుతున్న 'భద్రాద్రి రాముడు టు గోవిందుడు' పాదయాత్ర బృందానికి భద్రాద్రి జిల్లా సరిహద్దులో మేయర్ మూడ్ గణేష్‌తో కలిసి సాబీర్ పాషా ఘనంగా సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వజనుల సంక్షేమం, మానవ సమాజంలో శాంతి, ఐక్యత నెలకొల్పాలనే సంకల్పంతో పాదయాత్ర చేపట్టడం అభినందనీయమన్నారు. ఆధ్యాత్మిక భావనతో పాటు సామాజిక బాధ్యతను మిళితం చేస్తూ యాత్ర కొనసాగించడం ప్రత్యేకతగా పేర్కొన్నారు. ప్రతిరోజూ ఒక మొక్కను నాటి, దాని సంరక్షణ బాధ్యతను స్వీకరించడం పర్యావరణ పరిరక్షణపై ఉన్న చైతన్యానికి నిదర్శనమన్నారు. పర్యావరణాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించేందుకు సమాజంలోని ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని సూచించారు. భక్తిభావంతో చేపట్టిన యాత్రకు సామాజిక స్పృహను జోడించి పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వడం ఆదర్శప్రాయమన్నారు. శాంతి, సౌభ్రాతృత్వం, ఐక్యతతోనే సమాజం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని సాబీర్ పాషా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్లు గొల్లపూడి వీరేంద్ర చౌదరి, వై. వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ మురళి, సనత్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో మహా అన్నదానం



**లక్ష్మీదేవిపల్లి ,సెప్టెంబర్ 19(మనం న్యూస్):** కొత్తగూడెంలోని వనవిహార్ ఫారెస్ట్ కాంప్లెక్స్‌లో కొలువుదీరిన శ్రీ గణపతి స్వామివారి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శనివారం మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి భక్తులు, అటవీ శాఖ అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు, పరిసర ప్రాంతాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**అన్నదానం మహాదానం :** సనాతన సంప్రదాయంలో అన్నదానానికి ఉన్న విశిష్టతను చాటేలా కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులకు ప్రేమాభిమానాలతో అన్నప్రసాదాన్ని అందించారు. దీంతో వనవిహార్ ఫారెస్ట్ కాంప్లెక్స్ భక్తి, ఆధ్యాత్మికతతో సందడిగా మారింది. ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, జిల్లాలో సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని, ప్రకృతి--పర్యావరణం సుభిక్షంగా ఉండాలని శ్రీ గణపతి స్వామివారిని ప్రార్థించారు. అటవీ శాఖ అధికారులు, సిబ్బంది సమన్వయంతో అన్నదాన ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# దళితవాడకు దక్కని అభివృద్ధి.. ఆరోపణలపై విచారణకు డిమాండ్

**– కొత్త కాలనీలకు భారీ రోడ్లు.. 40 ఏళ్ల దళితవాడకు గుంతల మట్టి రోడ్లే**
**– ఇంటి నంబర్లు, భూ వివాదాల విషయంలో డబ్బుల డిమాండ్‌పై ఆరోపణలు**
**– పల్లె దవాఖాన స్థలంపై కూడా అనుమానాలు.. క్షేత్రస్థాయి పరిశీలనకు గ్రామస్థుల విజ్ఞప్తి**



**చుంచుపల్లి, సెప్టెంబర్ 19 (మనం న్యూస్):** చుంచుపల్లి మండలం నందా తండా గ్రామపంచాయతీలో అభివృద్ధి పనుల అమలుపై స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీలోని కొన్ని ప్రాంతాలకు ప్రాధాన్యత ఇస్తూ పనులు చేపడుతున్నారని, దశాబ్దాలుగా నివసిస్తున్న దళితవాడలో మాత్రం కనీస మౌలిక వసతులు కూడా కల్పించడంలేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.

**కొత్త కాలనీలకు భారీ రోడ్లు.. దళితవాడకు మట్టి రోడ్లే**
ఇటీవల ఏర్పడిన బంజారాహిల్స్ ప్రాంతంలో భారీ స్థాయిలో రోడ్ల నిర్మాణ పనులు చేపడుతున్నప్పటికీ, సుమారు 40 ఏళ్ల చరిత్ర కలిగిన దళితవాడలో ఇప్పటికీ గుంతలతో కూడిన మట్టి రోడ్లే ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు. వర్షాలు కురిసిన సమయంలో రోడ్లు మరింత అధ్వానంగా మారి రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అభివృద్ధి పనుల కేటాయింపుల్లో సమానత్వం పాటించాలని వారు కోరుతున్నారు.

**ఇంటి నంబర్లకు డబ్బుల డిమాండ్‌పై ఆరోపణలు**
కొత్తగా ఇళ్లు నిర్మించుకున్న వారికి ఇంటి నంబర్లు మంజూరు చేసే విషయంలో రూ.30 వేల వరకు డబ్బులు డిమాండ్ చేస్తున్నారనే ఆరోపణలు స్థానికంగా వినిపిస్తున్నాయి. అదేవిధంగా భూ వివాదాలు, ఆక్రమణలకు సంబంధించిన వ్యవహారాల్లోనూ రూ.50 వేల వరకు డిమాండ్ చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయని గ్రామస్థులు పేర్కొంటున్నారు. ఈ ఆరోపణలపై సంబంధిత అధికారులు సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకురావాలని వారు కోరుతున్నారు.

**సర్పంచ్ ఆదేశాలకే ప్రాధాన్యతా?**
వార్డు సభ్యులు పారిశుద్ధ్యం, రోడ్లు, డ్రైనేజీ తదితర మౌలిక వసతుల సమస్యలను పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లినా తగిన స్పందన ఉండటం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. సర్పంచ్ ఆదేశాల మేరకే పనులకు ప్రాధాన్యత ఇస్తున్నారనే విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. పంచాయతీలోని అన్ని వార్డులకు సమానంగా అభివృద్ధి పనులు చేపట్టాలని వారు కోరుతున్నారు.

**పల్లె దవాఖాన స్థలంపై కూడా ఆరోపణలు**
పంచాయతీలోని పల్లె దవాఖానకు కేటాయించిన స్థలానికి సంబంధించి కూడా ఆక్రమణల ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆసుపత్రికి ప్రహరీ, రహదారి వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని గతంలో వైద్యులు గ్రామసభలలో కోరినప్పటికీ తగిన చర్యలు తీసుకోలేదని స్థానికులు చెబుతున్నారు. ప్రభుత్వ వైద్య సేవలకు ఉపయోగపడాల్సిన స్థలం పరిరక్షణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని వారు కోరుతున్నారు.

**డీఎంహెచ్ఓతో పాటు ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలి**
నందా తండా గ్రామపంచాయతీలో అభివృద్ధి పనులు, పారిశుద్ధ్యం, ఇంటి నంబర్ల జారీ, భూ వ్యవహారాలు, పల్లె దవాఖాన స్థలానికి సంబంధించిన అంశాలపై సంబంధిత ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు. ముఖ్యంగా డీఎంహెచ్ఓతో పాటు పంచాయతీ, రెవెన్యూ శాఖల అధికారులు సంయుక్తంగా పరిశీలించి వాస్తవాలను నిర్ధారించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అభివృద్ధి పనుల్లో పక్షపాతం లేకుండా అన్ని ప్రాంతాలకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రభుత్వ ఆస్తులకు రక్షణ కల్పించాలని, డబ్బుల డిమాండ్‌పై వచ్చిన ఆరోపణలపై సమగ్ర విచారణ నిర్వహించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. ఆరోపణలు విచారణలో నిజమని తేలితే బాధ్యులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

## ఘనంగా గణేష్ నిమజ్జనం

**– ఆధ్యాత్మికం ఉట్టిపడేలా సాగిన గణేష్ నిమజ్జనం యాత్ర**



**చంద్రుగొండ సెప్టెంబర్ 19 (మనం న్యూస్) :**ఐదు రోజులు పాటు ఘనంగా పూజలందుకున్న గణనాథుడి శోభాయాత్ర భక్తిశ్రద్ధలతో కన్నుల పండుగగా కొనసాగింది. చంద్రుగొండ గ్రామపంచాయతీ అయ్యన్నపాలెం శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన గణేష్ నవరాత్రి ఉత్సవాలు శనివారంతో ఐదు రోజులు ముగియడంతో ఆలయ కమిటీ నిర్వాహకులు, గ్రామస్తులు, గణనాథుడికి ఘనంగా శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పురోహితులు విప్పర్ల వెంకట రామకృష్ణమూర్తి, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చంద్రుగొండ గ్రామ శాఖ అధ్యక్షుడు తుమ్మలపల్లి సురేష్, మరో సీనియర్ నాయకులు సారేపల్లి శేఖర్, చంద్రుగొండ ఉపసర్పంచ్ అంతటి రామకృష్ణ, రాధాకృష్ణ, భక్తులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

## మత సామరస్యాన్ని చాటే పండుగలే మన సంస్కృతికి ప్రతీకలు

**– యువత సన్మార్గంలో పయనించాలి.. అన్నదానం మహోన్నత సేవ**
**– సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా**



**కొత్తగూడెం టౌన్ సెప్టెంబర్ 19 (మనం న్యూస్ ) :** పండుగలు, ఉత్సవాలు సమాజంలో మత సామరస్యాన్ని, సోదరభావాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయని సీపీఐ జిల్లా కార్యదర్శి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్.కె. సాబీర్ పాషా అన్నారు. వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని 50వ డివిజన్ దుర్గన్ బస్తీలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శనివారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో 50వ డివిజన్ కార్పొరేటర్ దాసరి శ్రీనివాస్, ఉత్సవ కమిటీ సభ్యులు సికిందర్ సింగ్, పుణ్ణం సింగ్, గోవింద్ సింగ్, రథం కౌర్, నంగి కౌర్, బహద్దూర్ సింగ్, బీమా సింగ్, పవన్ సింగ్, బల్వం సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారించాలి

- మండల ప్రత్యేక అధికారి
- సరుకుల నాణ్యత పై దృష్టి పెట్టాలి
- సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల ఆకస్మిక తనిఖీ

**పాల్వంచ, సెప్టెంబర్ 19(మనం న్యూస్):** లక్ష్మీదేవిపల్లి (ఎస్) గ్రామపంచాయతీ పరిధి తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ / జూనియర్ కళాశాల ( బాలురు) -- సిఓఈ పాల్వంచ పాఠశాలను మండల ప్రత్యేక అధికారి జి శ్రీనివాసరావు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో పారిశుధ్య పనులను పరిశీలించారు. పరిసరాలను ఎల్లప్పుడూ పరిశు





భ్రంగా ఉంచాలని ప్రిన్సిపాల్ అన్వేష్‌ను ఆదేశించారు. అనంతరం స్టోర్ రూమ్‌ను తనిఖీ చేశారు. నిల్వ ఉంచిన సరుకుల నాణ్యతతో పాటు ఎక్స్‌పైరీ తేదీలను పరిశీలించారు. మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థులతో మాట్లాడారు. భోజనం నాణ్యత, రుచి ఎలా ఉందో అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి, సహపంక్తి భోజనం చేశారు. గత వారం తనిఖీ సందర్భంగా విద్యార్థులు బాత్రూమ్‌లకు తలుపులు లేవనే ఫిర్యాదుపై అధికారులు స్పందించారు. ఏర్పాటు చేసిన తలుపులను మండల ప్రత్యేక అధికారి పరిశీలించారు. విద్యార్థులకు పరిశుభ్రమైన, సురక్షితమైన వాతావరణం కల్పించేందుకు అవసరమైన చర్యలు నిరంతరం చేపట్టాలని సూచించారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో 24 గంటలు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలి

- ప్రక్కదారి పడుతున్న మందులు
- ప్రజా సంఘాల ఆధ్వర్యంలో డిఎం అండ్ హెచ్ ఓ కి వినతిపత్రం



**పాల్వంచ, సెప్టెంబర్ 19(మనం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రుల్లో డాక్టర్లు 24 గంటలు వైద్యం అందించాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందులు గల్లంతు అవుతున్నాయని, పేద ప్రజలకు మందులు దొరకడం లేదని ప్రగతిశీల యువజన సంఘం, ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారికి శనివారం వినతి పత్రం సమర్పించారు.

**ప్రభుత్వ ఆసుపత్రులలో డాక్టర్లను పూర్తి స్థాయిలో నియమించాలి**

భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో పని చేస్తున్న కొంతమంది డాక్టర్లు సొంతంగా ప్రైవేట్ ఆసుపత్రులు పెట్టుకొని, రెండు రోజులకు ఒకసారి ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి గంట, రెండు గంటలు కూర్చొని వెళ్లిపోతున్నారు. దీని వల్ల పేద గిరిజన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని పివైఎల్ జిల్లా ఉపాధ్యక్షులు ముసలి సతీష్, పిఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు ఆదిలక్ష్మిలు డిమాండ్ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పూర్తి ఏజెన్సీ కారణంగా సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయి. దోమలు కుట్టి విషజ్వరాలతో గిరిజన, ఆదివాసీ, బడుగు, బలహీన వర్గాల ప్రజలు మంచాల నుండి లేవలేని పరిస్థితి. ప్రతి గ్రామంలో వైద్య శిబిరములు ఏర్పాటు చెయ్యాలని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మందులు లేక ప్రవేట్ ఆసుపత్రుల్లో వేల రూపాయలు ఖర్చు పెట్టి వైద్యం చేపించుకుంటున్న దుస్థితి. ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి, మందులు పంపిస్తే అవి ప్రజలకు చేరడం లేదు. మందులన్నీ బయటకు తరలిపోతున్నాయి. ఏరియా ఆసుపత్రిలో డాక్టర్ల కొరత తీవ్రంగా ఉంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మొత్తం ఏజెన్సీ ప్రాంతం. ఇక్కడ ఆదివాసి గిరిజనులు ఎక్కువగా నివాసం ఉంటున్నారు. వర్షాలతో అనారోగ్యాల పాలవుతున్నారు జ్వరాలొచ్చి మంచం నుంచి లేచే పరిస్థితి లేదు. వెంటనే గ్రామాలలో వైద్య శిబిరాల ఏర్పాటు, వైద్య సౌకర్యాలు నెలకొల్పి, డాక్టర్లని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంఘాలు కోరాయి. డాక్టర్లు, ప్రభుత్వాసుపత్రిల పనితీరు, మందుల పంపిణీ, పరీక్ష కేంద్రాల నిర్వహణపై పిఓడబ్ల్యు, పివైఎల్ గా సర్వే చేస్తాం. సర్వే విషయాలపై దశల వారీ ఆందోళనకు పూనుకుంటామని తెలిపారు. పేద గిరిజనుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. వెంటనే విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. ఖాళీగా ఉన్న డాక్టర్, నర్స్ పోస్ట్ లను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు లిక్కి నరేష్, కార్యదర్శి రాజేష్ ములకలపల్లి మండల అధ్యక్షులు బత్తుల నాగరాజు, పివైఎల్ దుమ్ముగూడెం మండల నాయకులు కుంజ జోగారావు, మడకం రాజేష్, పీఓడబ్ల్యు నాయకురాలు లలిత కుమారి, పద్మ, నాగలక్ష్మి, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పోషకాహారంతోనే ఆరోగ్యవంతమైన సమాజం

### : కార్పొరేటర్ బత్తుల మధుచంద్

**పాల్వంచ, సెప్టెంబర్ 19(మనం న్యూస్):** పాల్వంచ 38వ డివిజన్ టీచర్స్ కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన పోషణ మాసం కార్యక్రమంలో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ 38వ డివిజన్ కార్పొరేటర్ బత్తుల మధుచంద్ పాల్గొన్నారు. చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు పోషకాహారం, ఆరోగ్యం, పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు అందుతున్న పౌష్టికాహారం, ప్రీ-స్కూల్ విద్య, ఆరోగ్య సేవలను పరిశీలించారు. పిల్లల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు సమతుల్యమైన పోషకాహారం ఎంతో అవసరమని తెలిపారు. అనంతరం అంగన్‌వాడీ చిన్నారుల అన్నప్రసన్న కార్యక్రమాల్లో పాల్గొని, చిన్నారులను ఆశీర్వదించారు. తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే గర్భిణీ మహిళల శ్రీమంతం కార్యక్రమంలో పాల్గొని, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ నాగమణి, బీఆర్ఎస్ నాయకులు తుంగపాటి లక్ష్మీనారాయణ, అంగన్‌వాడీ టీచర్లు జిలేపల్లి సుగుణవాణి, పెరుమాళ్లపల్లి సౌభాగ్యం, నాగులు, గడ్డం గీత, కాల్వ కలావతి, ఏఎన్‌ఎం కృపామణి, ఆయాలు మహబూబీ, అన్నపూర్ణ, చిన్నారుల తల్లిదండ్రులు, గర్భిణీ మహిళలు, స్థానికులు పాల్గొన్నారు.



మనం
జనం కోసం అక్షర యజ్ఞం



# పాల్వంచ

పాల్వంచ సిటీ - పాల్వంచ మండలం

## కొత్తగూడెంలో ఈ నెల 21న జిల్లా అథ్లెటిక్స్ ఎంపిక పోటీలు

**పాల్వంచ, సెప్టెంబర్ 19(మనం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 21న ఉదయం 8:00 గంటల నుండి ప్రకాశం స్టేడియం, కొత్తగూడెంలో జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కె మహీధర్ తెలిపారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను సెప్టెంబర్ 26, 27 తేదీలలో హన్మకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ కు జిల్లా అథ్లెటిక్స్ జట్టు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఈ పోటీలను అండర్-14, అండర్-16, అండర్-18, అండర్-20 బాల, బాలికల విభాగాల్లో నిర్వహించనున్నారు. ఇందులో 60 మీటర్లు, 100 మీటర్లు, 400 మీటర్లు, 600 మీటర్ల 1000 మీటర్, 1500 మీటర్ పరుగు, లాంగ్ జంప్, షాట్‌పుట్ విభాగాల్లో పోటీలు ఉంటాయని తెలిపారు. జిల్లాలోని ఆసక్తి గల క్రీడాకారులు ఈ నెల 21న ఉదయం 8:00 గంటలకు ప్రకాశం స్టేడియం కొత్తగూడెం లో అథ్లెటిక్స్ కోచ్ మల్లికార్జునరావుకు రిపోర్ట్ చేయాలని కోరారు. మరిన్ని వివరాలకు సెల్ : 99486 01361 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

## రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు కొమ్ముగూడెం విద్యార్థి ఎంపిక

### - విద్యార్థిని అభినందించిన ఉపాధ్యాయులు




**పాల్వంచ, సెప్టెంబర్ 19 (మనం న్యూస్):** జిల్లాలో శుక్రవారం జరిగిన (వికలాంగ విద్యార్థుల) క్రీడా పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొమ్ముగూడెంకు చెందిన 9వ తరగతి విద్యార్థి నంద్యాల సాంబయ్య 'చెస్' పోటీలలో ప్రథమ స్థానం సాధించి, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ?రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థి ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ మాధవరావు, పీడి డాక్టర్ రాము, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు. అదే విధంగా ప్రభుత్వం విద్యార్థులకు సరఫరా చేసిన "షూలను" పేరెంట్స్ సమక్షంలో విద్యార్థులకు అందించారు.

## పండుగలు విద్యార్థుల్లో భక్తి భావాన్ని పెంపొందించాలి : ప్రిన్సిపల్ ఝాన్సీ రాణి

### - టీజీ ఎస్ డబ్ల్యు ( మహిళ) గురుకుల డిగ్రీ కళాశాలలో వినాయక నిమజ్జనం



**పాల్వంచ, సెప్టెంబర్ 19(మనం న్యూస్):** తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా గురుకుల డిగ్రీ కళాశాలలో వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన శ్రీ వినాయక విగ్రహానికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి, అనంతరం వినాయక నిమజ్జనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థినులు, అధ్యాపకులు మరియు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని భక్తి గీతాలు, నినాదాలతో వినాయకుని నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థినులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కళాశాల ప్రిన్సిపాల్ డా బి ఝాన్సీ రాణి మాట్లాడుతూ.. వినాయక చవితి ఉత్సవాలు విద్యార్థుల్లో భక్తిభావంతో పాటు ఐక్యత, సోదరభావం, సంస్కృతి, సంప్రదాయాల పట్ల గౌరవాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకొని నిమజ్జన కార్యక్రమాన్ని బాధ్యతాయుతంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి యు. జ్వాలిత, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు. కార్యక్రమం ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో ముగిసింది.

మనం
జనం కోసం అక్షర యజ్ఞం..




# అశ్వారావుపేట

అశ్వారావుపేట - దమ్మపేట - అన్నపురెడ్డిపల్లి - చంద్రుగొండ - ములకలపల్లి

## పేరెంట్స్ సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తాటి

**దమ్మపేట, సెప్టెంబర్ 19(మనం న్యూస్) :** దమ్మపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానో పాధ్యాయులు ఆధ్వర్యంలో నిర్వహించిన పేరెంట్స్ సమావేశంలో అశ్వారావుపేట మాజీ శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర మాజీ తొలి ట్రైకార్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు,పాల్గొన్నారు.ఈ సందర్భంగా తాటి వెంకటేశ్వర్లు,మాట్లాడుతూ ప్రతి నెల మూడో శనివారం పేరెంట్స్ సమావేశం నిర్వహించడం అభినందనీయమన్నారు. అయితే పాఠశాలలో సుమారు 500 మంది విద్యార్థులు చదువుతున్నప్పటికీ సమావేశానికి కేవలం 25 మంది తల్లిదండ్రులు మాత్రమే హాజరుకావడం బాధాకర మన్నారు.తమ పిల్లలు పాఠశాలలో ఎలా చదువుతు న్నారు వారి విద్యా ప్రగతి ఎలా ఉంది,చదువులో ఏమైనా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారా అనే విషయాలను ఎప్పటికప్పుడు తెలుసుకో వాల్సిన బాధ్యత ప్రతి తల్లిదండ్రిపై ఉందన్నారు.పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని తాటి పేర్కొన్నారు.విద్యార్థుల ప్రతిభను గుర్తించి, వారిలోని నైపుణ్యాలను వెలికితీసేలా ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని అన్నారు. అదే సమయంలో తల్లిదండ్రులు కూడా పిల్లల చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతూ పాఠశాలకు క్రమం తప్పకుండా వచ్చి ఉపాధ్యాయులతో మాట్లాడాలని సూచించారు. ప్రైవేట్ పాఠశాలల్లో లక్షల రూపాయలు ఖర్చు చేసి పిల్లలను చదివిస్తున్న తల్లిదండ్రులు, ప్రభుత్వ పాఠశాలల్లో కూడా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతున్న విషయాన్ని గుర్తించాలని అన్నారు. ప్రభుత్వ



పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు విద్యార్థులకు మెరుగైన బోధన అందించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. తల్లిదండ్రులు ప్రతి నెల నిర్వహించే పేరెంట్స్ సమావేశానికి తప్పనిసరిగా హాజరై తమ పిల్లల విద్యా ప్రగతిని తెలుసుకోవాలని తాటి వెంకటేశ్వర్లు కోరారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో పాఠశాల, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. పిల్లల చదువుతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యత వంటి అంశాలపై కూడా తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన విద్యా, ఉద్యోగ సమస్యల పరిష్కారానికి మంత్రికి ఎమ్మెల్యే జారే వినతి

**దమ్మపేట,సెప్టెంబర్ 19 (మనం న్యూస్ ):** హైదరాబాద్‌లో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, వికలాంగులు ,సీనియర్ సిటిజన్ల సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారిని వారి చాంబర్‌లో అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, ఏజెన్సీ విద్యార్థి సంఘాల



ప్రతినిధులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ,తమ నియోజకవర్గానికి సంబంధించిన పలు గిరిజన విద్యా, ఉద్యోగ మరియు సంక్షేమ సమస్యలను వినతిపత్రం రూపంలో సమర్పించి వాటిని త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. ముఖ్యంగా ములకలపల్లి మండలంలోని గిరిజన బాలికల ఉన్నత విద్య కొరకు నూతనంగా ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజన యువతకు దక్కాల్సిన 75% శాతం జీవోను పునరుద్ధరించి/సమర్థవంతంగా అమలు చేయాలని మరియు రాబోయే నూతన పోలీస్ కానిస్టేబుల్ నియామకాల్లో ఏజెన్సీ ప్రాంత విద్యార్థులకు, నిరుద్యోగ యువతకు ప్రాధాన్యత కల్పించి న్యాయం చేయాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

## వినాయకుని దర్శించుకున్న సర్పంచ్ పగడాల

**దమ్మపేట, సెప్టెంబర్ 19 (మనం న్యూస్):** మల్లారం రోడ్డు నందు వేంచేసియున్న వినాయకుడిని దర్శించుకుని అన్నసంతర్పణలో పాల్గొన్న దమ్మపేట సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, దమ్మపేట టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు



చిన్న శెట్టి చిట్టిబాబు, దమ్మపేట కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వనమాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## పెంచిన యూపీఐ చార్జీలు ఉపసంహరించాలి

### సామాన్యులపై భారం మోపొద్దు : సీఐటీయూ

**దమ్మపేట,సెప్టెంబర్ 19(మనం న్యూస్):** డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించిన కేంద్ర ప్రభుత్వమే ఇప్పుడు డిజిటల్ చెల్లింపులపై చార్జీల పేరుతో ప్రజలపై భారాలు మోపడం అన్యాయమని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ అన్నారు. సిఐటియు మండల కమిటీ సమావేశం రామకృష్ణ అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సందర్భంగా పిట్టల అర్జున్ మాట్లాడుతూ పెంచిన యూపీఐ చార్జీల నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించే పేరుతో గత కొన్నేండ్లుగా యూపీఐ వ్యవస్థను దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం విస్తరింపచేసిందని తెలిపారు. నేడు మధ్యతరగతి ఉద్యోగి, రైతు నుంచి చిన్న వ్యాపారితో పాటు, మధ్యతరగతి కుటుంబాల నుంచి అసంఘటిత కార్మికుల వరకు కోట్లాది మంది తమ రోజువారీ చెల్లింపులకు యూపీఐపై ఆధారపడుతున్నారని పేర్కొన్నారు. ఇలాంటి ప్రజా వినియోగ వ్యవస్థలో చార్జీలు విధించడం సాధారణ ప్రజలపై ఆర్థిక భారాన్ని మోపడమేనంటని ప్రశ్నించారు. చిన్న వ్యాపారులు, కూరగాయలు, పండ్ల వ్యాపారులు, చిన్న దుకాణదారులు, స్వయం ఉపాధి పొందుకున్న వారు, రైతులు, అసంఘటిత రంగ కార్మికులు యూపీఐ




ద్వారా చెల్లింపులు స్వీకరించడం, చేయడం రోజువారీ జీవితంలో భాగంగా మారిందని తెలిపారు. ప్రభుత్వం యూపీఐని దేశంలో డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు కీలకమైన సాధనంగా ప్రచారం చేసిందని గుర్తు చేశారు. ప్రజలను నగదు రహిత లావాదేవీల వైపు ప్రోత్సహించి, ఇప్పుడు అదే వ్యవస్థలో చార్జీలకు తలుపులు తెరవడం దుర్మార్గమని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మురారి రఘు విక్రమ్ బాబురావు పాల్గొన్నారు.

## వినాయక మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే తాటి

**- అన్నదానంలో పాల్గొన్న మాజీ జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, కొయ్యల అచ్యుతరావు**

**దమ్మపేట, సెప్టెంబర్ 19 (మనం న్యూస్) :** దమ్మపేట మండలం పార్కలగండి గ్రామంలో యూత్ కమిటీ గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ గణపతి పంచరాత్రి ఉత్సవాల్లో భాగంగా, నేడు వినాయకుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన మహా అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు





,మాజీ జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామ యువత ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోయ్యల అచ్యుతరావు, గ్రామ పెద్దలు, యూత్ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ధర్మం గెలిచింది

- దానం నాగేందర్ పై అనర్హత వేటు
- అశ్వారావుపేట బీఆర్ఎస్ శ్రేణుల్లో ఆనందం
- రేవంత్ రెడ్డికి చెంపపెట్టు

**అశ్వారావుపేట, సెప్టెంబర్ 19(మనం న్యూస్) :** తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది, బీఆర్ఎస్ తరఫున 2023లో ఖైరతాబాద్ నుంచి గెలిచి, రాజీనామా చేయకుండానే కాంగ్రెస్ లో చేరి 2024లో సికింద్రాబాద్ లోక్ సభకు కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన దానం నాగేందర్ పై తెలంగాణ హైకోర్టు అనర్హత వేటు వేస్తూ సంచలన తీర్పు ఇచ్చింది. పార్టీ ఫిరాయించలేదని గతంలో స్పీకర్ ఇచ్చిన తీర్పును హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ ధర్మాసనం కొట్టివేసి, ఖైరతాబాద్ స్థానం ఖాళీగా ప్రకటించాలని ఎన్నికల సంఘానికి ఆదేశించింది. ఈ తీర్పుతో ధర్మం గెలిచిందని, సత్యమేవ జయతే అని అశ్వారావుపేట బీఆర్ఎస్ మండల నాయకులు స్పందించారు ఈ తీర్పు నేపథ్యంలో అశ్వారావుపేట మండల బీఆర్ఎస్ శ్రేణుల్లో ఆనందం వెల్లివిరిసింది. అశ్వారావుపేట మండల నాయకులు ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ ఇది రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి, అక్రమంగా ఎమ్మెల్యేలను కొనుగోలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి కోర్టు ఇచ్చిన చెంపపెట్టు అని, ప్రజల తీర్పును అవమానించి పార్టీ మారిన వారికి ఇది గుణపాఠమని, రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్ ప్రకారం పార్టీ మారిన మిగిలిన 9 మంది ఎమ్మెల్యేలపై కూడా ఇదే తరహాలో అనర్హత వేటు పడడం ఖాయమని, అధికారంలో ఉన్నవారు ఎన్ని కుట్రలు చేసినా న్యాయవ్యవస్థ సజీవంగా ఉందని రుజువైందని, త్వరలోనే తెలంగాణలో మళ్లీ బీఆర్ఎస్ జెండా ఎగురుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాసాని చంద్రమోహన్ - పద్మ, భూక్య ప్రసాదు- ఉదయ జ్యోతి, జుజ్జూరపు శ్రీరామ్ మూర్తి, సత్యవరపు సంపూర్ణ, గుడవర్తి వెంకటేశ్వరరావు, మోటూరి మోహన్ మరియు తదితరులు పాల్గొన్నారు.



# రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలి: డీఎస్పీ వెంకన్నబాబు.

- నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు శనివారం ఇల్లందు పోలీస్ స్టేషన్లో సబ్ డివిజన్ పరిధిలోని రౌడీషీటర్లకు డీఎస్ పి, వెంకన్నబాబు కౌన్సిలింగ్

**ఇల్లందు, సెప్టెంబర్ 19 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, ఆదేశాల మేరకు శనివారం ఇల్లందు పోలీస్ స్టేషన్లో సబ్ డివిజన్ పరిధిలోని రౌడీషీటర్లకు ఇల్లందు డి.ఎస్.పి వెంకన్న బాబు,కౌన్సిలింగ్,నిర్వహించారు ఈ సందర్భంగా డీఎస్పీ, మాట్లాడుతూ రౌడీషీటర్లు ఇకపై ఎలాంటి నేర కార్యకలాపాలకు పాల్పడకుండా సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరించినా, నేరాలకు పాల్పడినా చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రౌడీషీటర్ల కదలికలు, ప్రవర్తనపై పోలీసుల నిఘా నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. ఎవరైనా బెదిరింపులు, దాడులు, అక్రమకార్యకలాపాలు లేదా ఇతర నేరాలకు పాల్పడితే ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. రౌడీషీటర్లు తమ గత నేర చరిత్రను పక్కనపెట్టి కుటుంబ సభ్యులతో ప్రశాంతంగా జీవిస్తూ,సమాజంలోబాధ్యతాయుతమైన పౌరులుగా మెలగాలనిసూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై పోలీస్ శాఖ కఠినంగా వ్యవహరిస్తుందని డీఎస్పీ వెంకన్నబాబు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐలు తాటిపాముల సురేష్, బత్తుల సత్యనారాయణ, ఎస్సైలు తిరుపతి, ఉమా, సారంగపాణి,





పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రైవేటు బడి వద్దు.. ప్రభుత్వ బడి ముద్దు

- ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య
- ప్రీ-ప్రైమరీతో చిన్నారులకు విద్యకు బలమైన పునాది...

**టేకులపల్లి, సెప్టెంబర్ 19(మనం న్యూస్):**
ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అనేక ఉచిత సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించి ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీఎస్ వాగొడ్డు తండ ప్రధానోపాధ్యాయులు భూక్యా వీరన్న అన్నారు. పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రీ-ప్రైమరీ విద్యను ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులోకి తీసుకురావడం ద్వారా చిన్నారులకు చిన్న వయస్సు నుంచే విద్యపై ఆసక్తిని పెంపొందించే అవకాశం ఏర్పడిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉచితంగా యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు తదితర సదుపాయాలు అందుతున్నాయని తెలిపారు. విద్యార్థుల విద్యాభివృద్ధితో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, సృజనాత్మకత పెంపొందించేలా ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం తెలంగాణ దివ్యాంగ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి బాణోతు లక్ష్మ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడంతో పాటు పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు విద్యను అందు



బాటులోకి తీసుకురావడంలో ప్రభుత్వ పాఠశాలలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. ప్రీ-ప్రైమరీ స్థాయి నుంచే పిల్లలకు విద్యా బోధన అందించడం అభినందనీయమనీ తల్లిదండ్రు లు ప్రైవేట్ పాఠశాలల వైపు ఆకర్షితులు కాకుండా ప్రభుత్వ పాఠశాలల్లో లభిస్తున్న ఉచిత విద్యా సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని లక్ష్మ కోరారు. ప్రైవేట్ విద్య వద్దు -- ప్రభుత్వ విద్య ముద్దు అనే భావనతో ప్రతి గ్రామంలో ప్రభుత్వ బడులపై తల్లిదండ్రు లకు అవగాహన కల్పి ంచాల్సిన అవసరం ఉందన్నారు. పిల్లల భవిష్య త్తుకు విద్యే బలమైన పునాది అని, తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో నిరంతరం సమన్వ యం చేసుకుంటూ తమ పిల్లల విద్యాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రీ-ప్రైమరీ టీచర్ మాలోత్ రాణి, ఉపాధ్యాయులు భాను ప్రియ, మాలోత్ చైతన్య, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వచ్ఛత హి, సేవాతో కళాశాల ప్రాంగణం శుభ్రం

**టేకులపల్లి, సెప్టెంబర్ 19(మనం న్యూస్):** స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా టేకులపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు. ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు కళాశాల ప్రాంగణంలోని పరిసరాలను శుభ్రం చేసి, చెత్తా చెదారాన్ని తొలగించారు. పరిసరాల పరిశుభ్రతతోపాటు వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పరిశుభ్రమైన వాతావరణం ఆరోగ్యకరమైన జీవనానికి ఎంతో అవసరమని తెలిపారు. కార్యక్రమం ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ బాబురావు బానోత్ పర్యవేక్షణలో కొనసాగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సిబ్బంది సహకరించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని స్వచ్ఛతపై తమ బాధ్యతను చాటుకున్నారు.



మనం



# ఇల్లందు

ఇల్లందు మున్సిపాలిటీ - ఇల్లందు మండలం - టేకులపల్లి - కామేపల్లి

# చెక్ పోస్టుల్లో సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్న మహిళా జనరల్ అసిస్టెంట్స్



**టేకులపల్లి, సెప్టెంబర్19(మనం న్యూస్):** సెక్యూరిటీ విభాగంలో విధులు నిర్వహిస్తున్న మహిళా జనరల్ అస్సిసేంట్స్ లకు చెక్ పోస్టుల్లో విధులు కేటాయించగా, వారు సమర్థవంతంగా తమ బాధ్య తలను నిర్వహిస్తున్నారు. మహిళలు ఏ రంగంలోనూ తక్కువ కాదని, సెక్యూరిటీ విభాగంలోని అన్ని కీలక విధుల్లోనూ తమదైన ప్రతిభను చాటుతున్నారని ఇల్లందు ఏరియా జియం వి. కృష్ణయ్య అన్నారు. ఈ సందర్భంగా కోయగూడెం చెక్ పోస్టును జియం వి. కృష్ణయ్య సందర్శించి, అక్కడ విధులు నిర్వహిస్తున్న మహిళా జనరల్ అస్సిసేంట్స్ సిబ్బంది పనితీరును పరిశీలించారు. చెక్ పోస్టు వద్ద లారీల రాకపోకలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తూ, లారీ నంబర్, డ్రైవర్ పేరు, డ్రైవింగ్ లైసెన్స్ తదితర వివరాలను నమోదు చేయడంతో పాటు బ్రీత్ ఎనలైజర్ ద్వారా డ్రైవర్లను పరీక్షించి అనంతరం లారీలను అనుమతిస్తున్న తీరును పరిశీలించారు. అదేవిధంగా లోడింగ్ అనంతరం లారీలోని బొగ్గు పరిమాణం, బరువు తదితర వివరాలను తనిఖీ చేసి లారీలను పంపిస్తున్న విధానాన్ని జియం పరిశీలించారు. మహిళా జనరల్ అస్సిసేంట్స్ బాధ్యతాయుతంగాఅప్రమత్తంగా విధులు నిర్వహించడం పట్ల జియం సంతృప్తి వ్యక్తం చేశారు. మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నారని, సింగరేణి సెక్యూరిటీ విభాగంలోని కీలకమైన ప్రదేశాల్లో కూడా మహిళా సిబ్బంది సమర్థవంతంగా విధులు నిర్వహించడం అభినందనీయమని జియం పేర్కొన్నారు. సెక్యూరిటీ విభాగంలో మహిళలకు మరిన్ని బాధ్యతలు అప్పగిస్తూ వారి ప్రతిభను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ అంజిరెడ్డి, జూనియర్ ఇన్స్పెక్టర్ మల్లేష్, జమేదార్ ఈశ్వరయ్య, సెక్యూరిటీ గార్డ్స్ పాల్గొన్నారు.

# ఖమ్మం మహాసభలకు కదులుదాం...

- ఏ ఐ కె యం ఎస్... పిలుపు..



**టేకులపల్లి, సెప్టెంబర్19 (మనం న్యూస్):** అఖిల భారత రైతుకులీ సంఘం (ఏఐకేఎం ఎస్) జాతీయ మహాసభలకు. అధిక సంఖ్యలో కదులుదామ ని అఖిల భారత రైతు కూలీ సంఘం టేకులపల్లి మండల కార్యదర్శి భూక్యా హర్జ ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు మేకల వినోదు అన్నారు మండలంలోని పాతర్ల గడ్డ,మంగళ తండా తదితర గ్రామాలలో మహా మహాసభల పోస్టర్ ఆవిష్కరణ అనంతరం వారు మాట్లాడారు. దేశానికి అన్నం పెట్టే రైతు పాలకుల తప్పుడు విధానాలతో నేడు అనేక అవస్థల తో కాలం వెల్లదీస్తున్నారని రైతులు సమైక్యంగా పాలకుల తప్పుడు విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని ఆ వెలుగులో నిర్వహించబడుతున్న మహాసభలకు మండల రైతాంగం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మల్లెల పొట్టయ్య, పూనేశీ సమ్మయ్య,ధారావత్ బిక్యా, బావుసింగ్ తదితరులు పాల్గొన్నారు.

మనం



# భద్రాచలం

భద్రాచలం - దుమ్ముగూడెం



## శతాధిక కవి సమ్మేళనం జయప్రదం కావాలి

### - ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్

**భద్రాచలం, సెప్టెంబర్ 19( మనం న్యూస్ ) :** ఎటపాక మండలం మేడువాయి లోని పాల్ రాజు ఇంజనీరింగ్ కళాశాలలో జరిగే శ్రీ శ్రీ కళా వేదిక ఆధ్వర్యంలో జరిగే 176వ శతాధిక కవి సమ్మేళనం జయప్రదం కావాలి అని భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ ఆకాంక్షించారు. శనివారం తన చాంబర్లో శతాధిక కవిసమ్మేళనం గోడ పత్రికలను ఆయన ఆవిష్కరించారు. దేశవ్యాప్తంగా 200 మంది కవులు ఈ సమ్మేళనం లో పాల్గొననుండడం హర్షదాయకం అన్నారు. కవి సమ్మేళనాలు తెలుగు భాష యొక్క గొప్పతనాన్ని భావితరాలకు సాటి చెబుతాయని ఆయన పేర్కొన్నారు. తెలుగు బాష వారసత్వ సంపదను ప్రపంచానికి తెలిసేలా భద్రాచలం కేంద్రంగా కవి సమ్మేళనం ఏర్పాటు చేయడం అభినందనీయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీ కళావేదిక జాతీయ అధికార ప్రతినిధి, పాల్ రాజ్ ఇంజనీరింగ్ కాలేజీ చైర్మన్ వరలక్ష్మి సాయిరాం, సీసీ కళావేదిక రాష్ట్ర కోఆర్డినేటర్ సురేష్ బాబు తోట మల్ల, జిల్లా ప్రతినిధి యర్రంశెట్టి పూర్ణిమ తదితరులు పాల్గొన్నారు.

## చిరుధాన్యాలు, ఆకుకూరలు తీసుకోవడంతో రక్తహీనతను అధిగమించవచ్చు

### - సర్పంచ్ సరియం ధనలక్ష్మి.

**దుమ్ముగూడెం సెప్టెంబర్ 19 (మనం న్యూస్):** గర్భిణీ స్త్రీలు బాలింతలు రోజువారి ఆహారంతో పాటు ఆకుకూరలు కూరగాయలు చిరుధాన్యాలు తీసుకోవడంతో రక్తహీనతను అధిగమించవచ్చు అని కమలాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ సరియం.ధనలక్ష్మి అన్నారు. శనివారం కమలాపురం గ్రామంలో ఆర్లగూడెం అంగన్వాడి సెక్టార్ లో పోషణ మాస కార్యక్రమాలు గర్భిణీలకు సీమంతాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పోషణ ప్రాముఖ్యతను వివరిస్తూ గర్భిణీలు బాలింతలు ఎక్కువమంది రక్తహీనతతో ఐదు సంవత్సరాల వయసులోపు పిల్లలు పోషణా లోపంతో ఇబ్బంది పడుతున్నారని వీటిని అధిగమించాలంటే అధిక పోషక విలువలు ఉన్న ఇంద్రధనస్సు లాగా ఏడు రంగుల గల పోషక విలువలు ఉన్న ఆహారాన్ని ప్రతిరోజు తీసుకునే ఆహారంలో ఉండే విధంగా చూడాలని గర్భిణిగా ఉన్నప్పుడే అధిక పోషక విలువలు ఉన్న ఆహారం తీసుకోవడం వల్ల గర్భంలో బిడ్డ ఎదుగుదల బాగుంటుందని ప్రసవం తర్వాత కూడా పిల్లలు బరువు, చురుగ్గా ఉంటారని అన్నారు. పిల్లలకు ఆరు నెలల తర్వాత అదనపు ఆహారంగా పాలు గుడ్లు మంచి ఆహారం ఇవ్వాలని స్థానికంగా దొరికే ఆకుకూరలు కాయగూరలు సేంద్రియ ఎరువులతో పండించినవి తినాలని చిరుధాన్యాలతో చేసినటువంటి ఆహారం లో కాల్షియం ఫైబర్ ఎక్కువగా ఉంటుందని వీటి ద్వారా లోప పోషణలు, రక్తహీనతను అధిగమించవచ్చు నని అంగనవాడిలో బాలింతలకు గర్భిణీలకు ఇచ్చే అదనపు ఆహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కిషోర్ బాలికలు ఐరన్ ఉండే పదార్థాలు మునగాకు బెల్లం తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా గర్భిణీలకు సీమంతాల కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎఫర్ట్ సంస్థ ప్రతినిధి కె గోపి అంగన్వాడి టీచర్లు లలిత కుమారి, సుశీల,రమణ రుక్మిణి,ఏఎన్ఎంలు హైమావతి, గంగమ్మ, వివో కంగాల నాగమణి ఆశా కార్యకర్తలు గర్భిణీలు బాలింతలు కిషోర బాలికలు పాల్గొన్నారు.



## వినాయక నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు చేయాలి

### - అన్నీ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి
### - ఆలయ పునః నిర్మాణాలు నాణ్యతతో సకాలంలో పూర్తిచేయాలి
### - దేవాలయంలో నిర్మాణాలు పరిశీలించిన కలెక్టర్ అంకిత్

**భద్రాచలం, సెప్టెంబర్ 19 (మనం న్యూస్):** భద్రాచలం పట్టణంలో వినాయక నిమజ్జన కార్యక్రమం విజయవంతంగా, శాంతియుతంగా, సురక్షితంగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు చేపెట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు.శనివారం భద్రాచలం గోదావరి నది తీర ప్రాంతంలో నిమజ్జన ఘాట్‌ల వద్ద జరుగుతున్న నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు.నిమజ్జనానికి లాంచీలు బారికేడింగ్, లైటింగ్, సీ.సీ కెమెరాల పర్యవేక్షణ, తాగునీరు, వైద్య బృందాలు, గజ ఈతగాళ్లు వంటి అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు జిల్లా కలెక్టర్ వివరించారు. నదీ తీర ప్రాంతంలో ఎటువంటి అపశృతి జరగకుండా విస్తృతంగా, భద్రతతో కూడిన రక్షణ చర్యలు చేపట్టాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ్ , డీఎస్పీ అరుణ్ కుమార్ లకు సూచించారు.ఈ నెల 24,25,26 వ తేదీల్లో జరిగే నిమజ్జనానికి పోలీస్,రెవెన్యూ, రవాణా,వైద్య ఆరోగ్య,అగ్నిమాపక, అటవీ, ఇరిగేషన్,దేవాదాయ,పంచాయతీ శాఖల అధికారులు, సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షించి ఉన్నతాధికారులకు సమాచారం అదించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు వినాయక నిమజ్జనానికి భద్రాచలం రానున్నారని తెలిపారు.నిర్దేశించిన ప్రదేశాలలోనే వినాయక నిమజ్జనం చేయాలని,ప్రణాళికా బద్ధంగా పనిచేసేలా అధికారులు అప్రమత్తంగా ఉండాలనిజిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. వాహనాలను నిర్దిష్ట పార్కింగ్ ప్రాంతాల్లోనే నిలపాలని, చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలు నదీ ఘాట్ ప్రాంతంలో జాగ్రత్తలు పాటించాలని భక్తులకు సూచించారు. మద్యం సేవించి నిమజ్జన కార్యక్రమాలకు రాకూడదని, విగ్రహాల నిమజ్జనం క్రమపద్ధతిలో జరగాలని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు.భక్తులకు, గణేశ మండపాల నిర్వాహకులు వినాయక విగ్రహాల ఊరేగింపులో భక్తులు క్రమశిక్షణతో వ్యవహరించాలని, పెద్ద సంఖ్యలో గుంపులు ఏర్పడి అల్లర్లు చేయకుండా శాంతియుతంగా ఊరేగింపులు నిర్వహించాలన్నారు. ఊరేగింపుల సమయంలో డీ.జేలు, అధిక శబ్దపూరిత మ్యూజిక్ వాడకూడదని, ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించకుండా మున్సిపల్, పోలీస్ శాఖల సూచనల మేరకు మాత్రమే ఊరేగింపులు



కొనసాగించాలన్నారు.జిల్లా ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో, క్రమశిక్షణతో, శాంతియుతంగా వినాయక నిమజ్జన కార్యక్రమం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.అనంతరం దేవాలయంలో జరుగుతున్న అభివృద్ధి పున నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు.ఉత్తర ద్వార దర్శనం,చిత్రకూట మండపం పరిసరాలను,గోశాల ప్రాంతాన్నీ,అన్నదాన సత్రం,విస్తా కాంప్లెక్స్, శివాలయానికి వెళ్లే మార్గం, రామాలయంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులు మాడవీధులను, పరిసర ప్రాంత అభివృద్ధి నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అభివృద్ధికి సంబంధించిన వివరాలను సంబంధిత అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. కాంట్రాక్టర్స్ ను ఆలయ నిర్మాణ పనులు సకాలంలో పూర్తయ్యేలా చూడాలని తెలియజేసారు.ఎటువంటి నాణ్యతా లోపాలు లేకుండా, దశాబ్దాల కాలం పాటు నిర్మాణాలు ప్రతిష్టంగా ఉండేలా చూసుకోవాలని స్పష్టం చేశారు. గోదావరి పుష్కరాల ప్రారంభంలోపు గోదావరి పరివాహక ప్రాంతంలో గల గోదావరి ఘాట్లు నిర్మాణాలు అభివృద్ధి పనులు పూర్తిచేసేలా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం సర్పంచ్ పూనం కృష్ణ,డీఎస్పీ అరుణ్ కుమార్,పంచాయతీ ఈ.ఓ శ్రీనివాస్ రావు, దేవాలయ ఈ.వో దామోదర్ రావు,ఎం.వీ.ఐ సంఘం వెంకట పుల్లయ్య ఇరిగేషన్ ఏ.ఈ.ఈ లు రవితేజ, గణేష్, ఐ.టీ.సీ ప్రతినిధులు చెంగల్ రావు, దుర్గాప్రసాద్, వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## భద్రాచలంలో రూ. 50 కోట్ల ఐపీకి రంగం సిద్ధం....?

### - రూ. 10 అధిక వడ్డీ ఆశతో నిండా మునుగుతున్న జనం
### - ఎమ్మెల్యే పాత్రపై సర్వత్రా వెల్లువెత్తుతున్న ఆరోపణలు
### - ఇప్పటివరకు ప్రెస్ మీట్ పెట్టకపోవడంపై పెరిగిపోతున్న అనుమానాలు

**భద్రాచలం, సెప్టెంబర్ 20( మనం న్యూస్):** భద్రాచలం పట్టణంలో ఆర్థిక మోసాల పరంపర తీవ్ర కలకలం రేపుతోంది. తాజాగా మరొక రూ. 50 కోట్ల మేర ఐపీ (దివాలా) పెట్టేందుకు సన్నాహాలు జరుగుతున్నాయన్న వార్త స్థానికంగా పెను సంచలనంగా మారింది. గతంలో జరిగిన మోసాలాల్లో ఇప్పటికే చాలామంది బాధితులు డబ్బులు తిరిగే వస్తాయా లేదా అనే ఆందోళనలో ఉండగా వచ్చే నాలుగైదు నెలల్లోనే మరల 50 కోట్లకు ఐపి పెట్టేందుకు మరి కొందరు సిద్ధంగా ఉన్నట్లు పట్టణంలో ఆరోపణలు వ్యాప్తి చెందుతున్నాయి. ఈ విషయం పట్టణ మొత్తం వ్యాపించడం పట్టణ ప్రజలు, వ్యాపార వర్గాలు తీవ్ర దిగ్భ్రాంతికి గురవుతున్నాయి.ఈ కుంభకోణంలో స్థానిక ఎమ్మెల్యే ప్రమేయం కూడా ఉందంటూ బాధితులు, విపక్ష వర్గాల నుంచి తీవ్రస్థాయిలో ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇంతటి భారీ స్కామ్ లు ప్రచారం జరుగుతున్నప్పటికీ, ఎమ్మెల్యే దీనిపై ఇప్పటివరకు స్పందించకపోవడం, కనీసం ప్రెస్ మీట్ పెట్టి వివరణ ఇవ్వకపోవడం పలు అనుమానాలకు బలాన్ని చేకూరుస్తోంది అని విపక్షాలు,





సొంత పార్టీలోని కొంతమంది విమర్శిస్తున్న ప్రజాప్రతినిధి మౌనం వెనుక ఆంతర్యమేమి టనే ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా చర్చ జోరుగా సాగుతోంది.?మరోవైపు, నూటికి రూ. 10 వరకు అధిక వడ్డీ చెల్లిస్తామంటూ నమ్మబలకడంతో, అత్యాశకు పోయిన వందలాది మంది ప్రజలు తమ జీవితకాల సంపాదనను, స్థిరాస్తులను అమ్మి మరీ అప్పగించారు. ప్రారంభంలో కొద్దికాలం సక్రమంగా వడ్డీలు చెల్లించి నమ్మకం కుదిర్చిన నిర్వాహకులు కొన్ని నెలలు గడవకవుండదే, బాధితులను మోసం చేస్తున్నారు . ఈ సంఘటనలు మర్చి పోకముందే, మరి కొన్ని నెలల్లో రూ. 50 కోట్ల వరకు మూటగట్టుకుని చేతులెత్తేసేందుకు కొందరు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఇప్పటికే వడ్డీలు, అసలు తిరిగి ఇవ్వకుండా తప్పించుకు తిరుగుతుండటంతో బాధితులు లబోదిబోమంటున్నారు. ఇప్పటికైనా అధికారులు, ఉన్నత స్థాయి యంత్రాంగం జోక్యం చేసుకుని సమగ్ర విచారణ జరిపించి తమకు న్యాయం చేయాలని బాధితులు వేడుకుంటున్నారు.

# రైస్ పేట అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ అభియాన్



చర్ల, సెప్టెంబర్ 19 (మనం న్యూస్) : కేశవాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని కేశవాపురం, గుంపెనగూడెం, రైస్ పేట 1, దండుపేట అంగన్‌వాడీ కేంద్రాల పరిదిలోని రైస్ పేట 1 అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ అభియాన్ కార్యక్రమంలో బాగంగా సర్పంచ్ కాపుల శారద, అంగన్‌వాడీ టీచర్స్ ఆద్వర్యంలో గర్భిణి స్త్రీలకు సామూహిక చీర, శారెలతో ఘణంగా సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శారద, అంగన్‌వాడీ సూపర్ వైజర్ ఆదిలక్ష్మి లు తల్లులు ఆహారపు అలవాట్లపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. గర్భిణి ప్రతి రోజూ పౌష్టికాహారం తీసుకుంటే శిశువు ఎదుగుల ఉండటంతో పాటు ఆరోగ్యవంతమైన శిశువు జన్మిస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు పాయం రాధాకుమారి, టి సుభద్ర, కే శమంతకమణి, టి వెంకటరమణ, పి పార్వతి, వై నాగమణి, గర్భిణిలు, బాలింతలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# శ్మశానవాటిక అభివృద్ధి కమిటీ ఎన్నిక



చర్ల, సెప్టెంబర్ 19 (మనం న్యూస్) : చర్ల మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని హిందూ స్మశానవాటిక అభివృద్ధి కమిటీని ఎన్నుకున్నారు. ఇటీవల స్మశానవాటికలో గ్రావెల్ తవ్వకాలతో అస్తవ్యస్తంగా మారడంతో పాటు మాంసపు వ్యర్థాలను ఇష్టానుసారంగా పడేస్తుండటంతో దుర్గంధం వెదజల్లి ప్రజలు అవస్థలు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ పూజారి సామ్రాజ్యం, ఉప సర్పంచ్ కాపుల కృష్ణార్జున్ రావు ఆద్వర్యంలో పాలకవర్గం స్మశానవాటికలోని చెత్తను తొలగించి హద్దులను నిర్ణయించారు. స్మశాన వాటిక నిర్వహణ, ప్రహరీ గోడ నిర్మాణం కొరకు నూతన కమిటీని శేశెట్టి సాంబశివరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షురాలిగా సర్పంచ్ పూజారి సామ్రాజ్యం, అధ్యక్షుడిగా శేశెట్టి సాంబశివరావు, ఉపాధ్యక్షుడిగా చీమలమర్రి మురళీకృష్ణ, కార్యదర్శిగా చింతా వెంకట నాగేంద్రబాబు, కోశాదికారిగా దొడ్డి తాతారావు, కార్యవర్గ సభ్యులుగా జవ్వాది మురళీకృష్ణ, పెండుర్తి ఆంజనేయులు, నీలం రమణయ్య, కాపుల కృష్ణార్జున్ రావు, ఇరసవడ్ల రాము, నీలి ప్రకాష్, అడ్డగర్ల తాతాజీ, మచ్చా రామారావు, శివరాజు కృష్ణ కిషోర్, అంకాల శ్రీనివాస్, చీమకుర్తి వీరభద్రం, దనికొండ వెంకటేశ్వరరావు, వానపల్లి జయ, వలస లింగమూర్తి, బొజ్జ తాతారావు, గాదంశెట్టి వెంకట నర్సింహారావు, వీరభద్రం, కొత్తపల్లి రామాంజనేయులు ఎన్నికయ్యారు.

# అశ్వాపురంపాడులో తీవ్ర కలకలం..

**- పాత కక్షల నేపథ్యంలో వజ్జ బీమరాజుపై దాడి.. - కొన ఊపిరితో ఉన్న వ్యక్తిని 108లో తరలింపు**

**- భార్య, ముగ్గురు కుమార్తెలు, ముగ్గురు కుమారులు ఉన్న కుటుంబంలో విషాదం**



కరకగూడెం, సెప్టెంబర్ 19(మనం న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం వలస ఆదివాసీ గ్రామమైన అశ్వాపురంపాడులో వజ్జా బీమరాజు అనే వ్యక్తిపై దాడి జరిగిన ఘటన కలకలం రేపింది. పాత కక్షల నేపథ్యంలోనే ఈ ఘటన చోటుచేసుకున్నట్లు గ్రామస్తులు చెబుతున్నారు.సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలానికి చేరుకున్నారు. అప్పటికే తీవ్ర గాయాలతో కొన ఊపిరితో ఉన్న బీమరాజును 108 అంబులెన్స్ ద్వారా మణుగూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఆయన పరిస్థితిపై వైద్యులు చికిత్స అందించినట్లు సమాచారం. బీమరాజుకు భార్యతో పాటు ముగ్గురు కుమార్తెలు, ముగ్గురు కుమారులు ఉన్నారు. కుటుంబ పెద్దపై దాడి జరగడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఈ ఘటనకు పాతకక్షలే కారణమని గ్రామస్తులు పేర్కొంటున్నప్పటికీ, అసలు కారణాలు, దాడికి పాల్పడిన వ్యక్తులు ఎవరన్నది పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం తెలిపారు.

# తుమ్మలగూడెం గ్రామంలో ఆదివాసీ చట్టాలపై చలో ఐటిడిఏ భద్రాచలం పోస్టర్ ఆవిష్కరణ..



కరకగూడెం, సెప్టెంబర్ 19(మనం న్యూస్):తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు మైపతి అరుణ్ కుమార్ పిలుపు మేరకు, తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోడెం బాబుఆధ్వర్యంలో, ఆదివాసీ స్టూడెంట్ యూనియన్ (ఏ ఎస్ యు) రాష్ట్ర అధ్యక్షులు కొప్పుల రవి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోర్సెబెల్లి గణేష్ నాయకత్వంలో సెప్టెంబర్ 21న నిర్వహించనున్న చలో ఐటిడిఏ భద్రాచలం ముట్టడి కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను మండలంలోని తుమ్మలగూడెం గ్రామంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆదివాసీ నాయకులు మాట్లాడుతూ పెస చట్టంపై ప్రతి ఆదివాసీకి, ముఖ్యంగా యువతకు అవగాహన ఉండాల్సిన అవసరం ఉందని అన్నారు. షెడ్యూల్డ్ ప్రాంతాల్లో గ్రామసభకు ఉన్న అధికారాలు, గ్రామస్థాయి నిర్ణయాల్లో ప్రజల భాగస్వామ్యం, ఆదివాసీల భూమి మరియు సహజ వనరులకు సంబంధించిన హక్కుల గురించి యువత తెలుసుకోవాలని సూచించారు. చట్టాలు తెలియకపోతే మన హక్కులను ప్రశ్నించడం కష్టం. ప్రతి ఆదివాసీ యువకుడు పీసా, 1/70, అటవీ హక్కుల చట్టం, ఐదవ షెడ్యూల్‌తో పాటు ఆదివాసీ ప్రాంతాలకు సంబంధించిన ప్రభుత్వ జీవోలపై అవగాహన పెంచుకోవాలి. మన హక్కుల గురించి మనమే తెలుసుకుని, వాటి అమలును ప్రశ్నించాలి" అని నాయకులు పేర్కొన్నారు. సెప్టెంబర్ 21న ఆదివాసీ హక్కుల పరిరక్షణ కోసం భారీ జనసమూహంగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి పోలేబోయిన వెంకటనారాయణ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కలం వేణుగోపాల్, కరకగూడెం జేఏసీ ప్రధాన కార్యదర్శి కలం సాంబమూర్తి గ్రామ పెద్దలు



## చర్ల

చర్ల మేజర్ పంచాయతీ - చర్ల మండలం

# తిప్పాపురంలో వైద్య శిబిరం



చర్ల, సెప్టెంబర్ 19 (మనం న్యూస్) : సత్యనారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిదిలోని తిప్పాపురం గ్రామంలో ఎం ఎల్ హెచ్ పి దీప్తి మౌనిక ఆద్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. జ్వరంతో బాధపడుతున్న ముగ్గురి నుండి రక్త పూతలు సేకరించి ఆర్ డి టి మలేరియా పరీక్షలు నిర్వహించారు. దగ్గు, జలుబు ఇతర చిరు వ్యాదులతో బాధపడుతున్న 68 మందికి మందులను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు వివిధ రకాల ఆరోగ్య సమస్యలపై అవగాహన కలుగచేసారు. సీజనల్ వ్యాదులు ప్రభలుతున్నందున ప్రతి ఒక్కరూ కాచి చల్లారిన నీటినే త్రాగాలని సూచించారు. పరిశరాల ప్రరిశుభ్రతతో పాటు వ్యక్తి గత పరిశుభ్రత పాటించాలన్నారు. ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని విజ్ఞప్తి చేసారు.కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ పి సుబ్బారావు, ఐ శ్రీలక్ష్మి, గ్రామ పంచాయతీ సర్ప నూప సునీత, ఆశా కార్యకర్త పాల్గొన్నారు.

# ఆక్సిజన్ మిషన్ అందచేసిన పరుచూరి



చర్ల, సెప్టెంబర్ 19 (మనం న్యూస్) : చర్ల మండలం లింగాపురం గ్రామానికి చెందిన పరుచూరి మనోహర్ ప్రసాద్ దాతల సహకారంతో మీకోసం మేమున్నాము సంస్తకు రూ 60 వేల విలువచేసే ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్ మిషన్ అందచేసారు. మనోహర్ ప్రసాద్ బందువులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పశ్చిమ గోదావరి జిల్లా తిమ్మాపురం గ్రామానికి చెందిన అట్లూరి అనుపమ గరిమల్ల కృష్ణార్జున్ రావు జ్ఞాపకార్థం ఈ మిషన్ ను శనివారం మనోహర్ ప్రసాద్ చర్లలోని మీ కోసం సంస్త కార్యాలయం వద్ద చైర్మన్ నీలి ప్రకాష్ కు అందచేసారు. మనోహర్ ప్రసాద్ జన్మించిన ఊరిపై మమకారంతో గతంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాలలకు బల్లలు, కుర్చీల వితరణ, విద్యార్థులకు స్టేషనరీ అందజేత, అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ మండలంలోని దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు ఈ మిషన్ ను 24 గంటలు అందుబాటులో ఉంచుతామని తెలిపారు. ఈ అవకాశం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మనోహర్ ప్రసాద్, నీలి ప్రకాష్, గొట్టిపాటి శ్రీనివాసరావు, దొడ్డి సూరిబాబు, గుమ్మడి హరికృష్ణ పాల్గొన్నారు.

# విద్యార్థులను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపండి

## - ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్



చర్ల, సెప్టెంబర్ 19 (మనం న్యూస్) : తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలలకు పంపి ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దడంలో బాగ స్వాములు కావాలని రైస్ పేట కాలని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బత్తుల శ్రీనివాసరావు అన్నారు. శనివారం పాఠశాల ఆవరణలో పాఠశాల కమిటీ చైర్మన్ పి లలిత అధ్యక్షతన జరిగిన తల్లిదండ్రుల సమావేశంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ మాట్లాడారు. ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశం తల్లిదండ్రులతో ప్రతి విద్యార్థికి బాగస్వామ్యం ఉండాలని అన్నారు. విద్యార్థులు ఆంగ్లంలో బెరుకులేకుండా మాట్లాడాలని అందుకు ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. ఎఫ్ ఎల్ ఎన్, రెమెడియేషన్ కార్యక్రమం, సాయంత్రం విద్యార్థులకు అభ్యసన సామర్థ్యం కృత్యాల ద్వారా మెరుగుపరచడం, తెలుగు, ఇంగ్లీష్, గణితం విషయాలపై ఉపాధ్యాయులు బోధించడం జరుగుతోందని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, స్వచ్ఛమిత్ర సభ్యులు పాల్గొన్నారు.

మనం
జనం కోసం అక్షర యజ్ఞం..



# మణుగూరు

మణుగూరు మున్సిపాలిటీ - మణుగూరు మండలం - అశ్వాపురం

## మణుగూరు నుంచి హైదరాబాద్, తిరుపతికి నూతన బస్సు సర్వీసులు

### హైదరాబాద్ బిహెచ్ఈఎల్‌కు రోజూ మూడు సర్వీసులు..

**మణుగూరు, సెప్టెంబర్ 19(మనం న్యూస్):** ప్రయాణికుల సౌకర్యార్థం మణుగూరు ఆర్టీసీ డిపో నుంచి హైదరాబాద్ బిహెచ్ఈఎల్, తిరుపతి ప్రాంతాలకు నూతన బస్సు సర్వీసులను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు డిపో మేనేజర్ కె. శ్యాంసుందర్ తెలిపారు. ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ సర్వీసులను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.మణుగూరు నుంచి హైదరాబాద్ బిహెచ్ఈఎల్‌కు ప్రతిరోజూ రాత్రి 7 గంటలకు, 8 గంటలకు, 9 గంటలకు మూడు బస్సు సర్వీసులు నడుస్తాయని తెలిపారు. దీంతో హైదరాబాద్ వెళ్లే ప్రయాణికులకు రాత్రి వేళల్లో మరింత సౌకర్యవంతమైన ప్రయాణం అందుబాటులోకి రానుంది. అదేవిధంగా తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్లే భక్తుల సౌకర్యార్థం మణుగూరు నుంచి తిరుపతికి ప్రతిరోజూ మధ్యాహ్నం 3 గంటలకు ప్రత్యేక బస్సు సర్వీసు నడపనున్నట్లు డిపో మేనేజర్ వెల్లడించారు. మణుగూరు పరిసర ప్రాంతాల ప్రజలు ఈ నూతన బస్సు సర్వీసులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. .ప్రయాణికుల రద్దీ, ఆదరణను బట్టి భవిష్యత్‌లో మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని ఆర్టీసీ అధికారులు తెలిపారు.



## అశ్వాపురంలో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం



**అశ్వాపురం,సెప్టెంబర్ 19( మనం న్యూస్ ):** సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా శనివారం అశ్వాపురంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ బానోత్ సదర్ లాల్ అధ్యక్షతన గ్రామ పంచాయతీ సిబ్బంది బహిరంగ ప్రదేశాలలో శుభ్రత పనులు నిర్వహించారు. పరిసరాలలో పేరుకుపోయిన చెత్తాచెదారం, వ్యర్థాలను తొలగించి ఆయా ప్రాంతాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బానోత్ సదర్ లాల్ మాట్లాడుతూ, గ్రామంలో నిరంతరం శుభ్రతను పాటించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. బహిరంగ ప్రదేశాలలో చెత్త వేయకుండా ప్రజలు సహకరించాలని, తడి-పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి పారిశుధ్య సిబ్బందికి అందించాలని సూచించారు. పరిశుభ్రమైన పరిసరాలతో ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందని పేర్కొన్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతని, ప్రజల భాగస్వామ్యంతోనే స్వచ్ఛత కార్యక్రమాలు విజయవంతమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తుక్కూరు ప్రకాష్ రావు, పంచాయతీ కార్యదర్శి యాకూబ్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## చినరాయిగూడెంలో డిజిటల్ క్రాప్ సర్వే పరిశీలన

### - క్షేత్రస్థాయిలో పంటల వివరాల నమోదును పరిశీలించిన ఏఈఓ లక్ష్మణరావు

**మణుగూరు, సెప్టెంబర్ 19(మనం న్యూస్):** మణుగూరు మండలం చినరాయిగూడెం గ్రామంలో నిర్వహిస్తున్న డిజిటల్ క్రాప్ సర్వే ప్రక్రియను వ్యవసాయ విస్తరణ అధికారి డా. కొమరం లక్ష్మణరావు శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వాలంటీర్ కొమరం మధుకిరణ్ ఆధ్వర్యంలో గ్రామంలో సర్వే ప్రక్రియ కొనసాగుతోంది.డిజిటల్ క్రాప్ సర్వేలో భాగంగా నిర్దేశించిన ప్రతి సర్వే నంబర్‌కు సంబంధించి వాలంటీర్ నేరుగా పొలానికి వెళ్లి అక్కడ సాగులో ఉన్న పంటను పరిశీలిస్తున్నారు. అనంతరం సాగు చేస్తున్న పంట వివరాలను నమోదు చేసి, పంటకు సంబంధించిన ఫొటోలను తీసి డిజిటల్ క్రాప్ సర్వే యాప్‌లో అప్‌లోడ్ చేస్తున్నారు.ఈ క్రమంలో ఏ ఈ ఓ లక్ష్మణరావు సర్వే జరుగుతున్న ప్రాంతాలను సందర్శించి సర్వే నంబర్ వారీగా పంటల వివరాల నమోదు, పంటల ఫొటోల సేకరణ, యాప్‌లో అప్‌లోడ్ ప్రక్రియను పరిశీలించారు. క్షేత్రస్థాయిలో వాస్తవంగా సాగులో ఉన్న పంటల వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని, సర్వే ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు.డిజిటల్ క్రాప్ సర్వే ద్వారా గ్రామాల్లో సాగు విస్తీర్ణం, పంటల వివరాలు తదితర సమాచారాన్ని క్షేత్రస్థాయిలో సేకరించి డిజిటల్‌గా నమోదు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతులు తెల్లం నర్సింహారావు, కుంజ భద్రయ్య, కుంజ క్రిస్టయ్య, సత్యం, బత్తుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయానికి వెండి శంఖం బహూకరణ

**అశ్వాపురం, సెప్టెంబర్ 19 ( మనం న్యూస్ ):** మండల పరిధిలోని నెల్లిపాక బంజరలో వున్న స్వయంభు శ్రీ అభినవ వెంకటేశ్వరస్వామి ఆలయానికి శుక్రవారం భద్రాచలంకు చెందిన మోడల్ జ్యువలరీ షాప్ యజమాని దేవాదుల రమణ -భవాని దంపతులు 45 వేల రూపాయల విలువైన వెండి శంఖం బహూకరణగా ఆలయపూజారి పరాంకుశం కృష్ణమాచార్యులుకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దాతల కుటుంబ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



## ఘనంగా గణేష్ నిమజ్జన వేడుకలు

**పినపాక, సెప్టెంబర్ 19 (మనం న్యూస్) :** పినపాక మండలం, గోపాలరావుపేట గ్రామంలో పంచమ రాత్రులు ముగించుకొని వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని గ్రామస్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. బుస్సి తులసమ్మ జ్ఞాపకార్థంగ కుమారుడు బుస్సి శ్రీనివాసరావు - యశోద దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. తాగునీటి సదుపాయం బొలిశెట్టి ప్రభాకర్ కల్పించారు. స్వామివారికి జలగం వెంకన్న దంపతులు లడ్డు బాహాకరించడం జరిగింది. నిమజ్జన వేడుకల్లో భాగంగా గణపతి లడ్డు వేలంపాటలోరూ.14,000 లకు గోరంట్ల మహేష్ దంపతులు,కలశం రూ.3,500 లకు నాగుల రాజు దంపతులు దక్కించుకున్నారు.ఈ పూజా కార్యక్రమాల్లో గణేష్ ఉత్సవ కమిటీ కొంపెల్లి సంతోష్, గాదుదుల దిలీప్ కుమార్, వల్లెపు సంపత్, సూర నరసింహారావు, గంగరబోయిన రామకృష్ణ, ఉడుగుల రామచంద్రు, అనిపెద్ది బ్రదర్స్ (జంజం బ్రదర్స్), రేసు కోటేశ్వరరావు, దొంకెన సాంబశివరావు , గాడిదల లింగమల్లు, గాదుదుల సతీష్ ,కోరం భూషణం, నర్రా ఉమేష్, జలగంఅశోక్, శ్రీను, పురుషోత్తం, కొంపెల్లి మల్లేష్ , చిన్న నాగేష్ , ఉడుగుల వెంకటేష్, తదితరుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. చిన్నా పెద్దల సమక్షంలో దప్పు సప్పుళ్ల నడుమ దారెల్లి చిరంజీవి డీజే పాటలకు చిందులు వేస్తూ విఘ్నేశ్వరుడి నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు.



## రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఫీల్డ్ అసిస్టెంట్‌ను ప్రభుత్వం ఆదుకోవాలి

**అశ్వాపురం, సెప్టెంబర్ 19( మనం న్యూస్ ):** విధి నిర్వహణలో రోడ్డు ప్రమాదంలో గాయపడిన వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవిక మిషన్ ( గ్రామీణ) పథకం - మల్లెలమడుగు గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ వేల్పుల అమృతను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం పార్టీ మండల నాయకుడు దండి రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆమె మండల పరిషత్ కార్యాలయంలో మీటింగుకు హాజరై, తిరుగు ప్రయాణంలో సీతారామపురం వద్ద తన బైక్ లో పెట్రోలు అయిపోవడంతో, బైక్ పక్కన పెట్టి నిలబడిన ఆమెను, వేరే బైక్ అతను గుద్దడంతో ఆమె మోకాలుకు గాయం అయింది. భద్రాచలంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో శస్త్ర చికిత్స నిర్వహించిన వైద్యులు 45 రోజులు విరామం తీసుకోవాలని సూచించారని,శస్త్ర చికిత్స ఖర్చులు, ఆమె విరామ సమయానికి ప్రభుత్వం జీతం చెల్లించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.



## పోషణ మాస ఉత్సవాల్లో అవగాహన కార్యక్రమం

**పినపాక , సెప్టెంబర్ 19 (మనం న్యూస్) :** పినపాక మండలం,ఉప్పాక గ్రామపంచాయతీలో పోషణ మాస ఉత్సవాల సందర్భంగా సెక్టార్ సూపర్‌వైజర్ కె. అనురాధ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆరోగ్యవంతమైన పిల్లల తల్లులు, పోషణ లోపం ఉన్న పిల్లల తల్లుల మధ్య అనుభవాల పంచుకునే కార్యక్రమాన్ని నిర్వహించారు.పిల్లలకు పోషకాహారం అందించడం, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, ఇంటివద్ద పాటిస్తున్న మంచి పోషణ పద్ధతులు, పిల్లల ఆరోగ్యం-- పరిశుభ్రతపై తల్లులకు అవగాహన కల్పించారు. పోషణ లోపం ఉన్న పిల్లల తల్లులకు అవసరమైన సూచనలు, కౌన్సెలింగ్ అందించడంతో పాటు, అవసరమైన పిల్లలను ఆరోగ్య, పోషణ సేవలకు అనుసంధానం చేసే అంశాలపై వివరించారు.ఈ సందర్భంగా తల్లులు తమ పిల్లల పోషణకు సంబంధించి పాటిస్తున్న పద్ధతులు, అనుభవాలను పరస్పరం పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సుభద్ర, పాఠశాల సిబ్బంది, పిల్లల తల్లులు, విద్యార్థులు, అంగన్‌వాడీ టీచర్లు రమాదేవి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.



మనం



పినపాక
మణుగూరు - అశ్వాపురం - పినపాక - కరకగూడెం - ఆళ్లపల్లి - గుండాల- బూర్గంపాడు

## గ్రంథాలయాన్ని పరిశీలించిన చైర్మన్ పసుపులేటి వీరబాబు

**పినపాక, సెప్టెంబర్ 19, (మనం న్యూస్) :** శిథిలావస్థకు చేరిన గ్రంథాలయ భవనానికి ఐటీడీఏ నిధుల ద్వారా సుమారు 30 లక్షల రూపాయలతో నూతన భవనానికి త్వరలో స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ పసుపులేటి వీరబాబు తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ,పినపాక మండలంలో శనివారం పర్యటనలో భాగంగా గ్రంథాలయ భవనాన్ని చైర్మన్ పసుపులేటి వీరబాబు, సెక్రటరీ కరుణ కుమారి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గోడిశాల రామనాథం తో కలిసి పరిశీలించిన అనంతరం గ్రంథాలయ చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థులు, యువత, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు అనువైన వాతావరణం కల్పించేలా ఆధునిక సౌకర్యాలతో గ్రంథాలయ భవనాన్ని నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం గ్రంథాలయ ఆవరణలో స్థానిక సర్పంచ్ అరిగెల అలివేలు, ఉప సర్పంచ్ బోడ తిరుపతయ్య తో కలిసి మొక్కలను నాటడం జరిగింది. నూతన గ్రంథాలయ భవనం అందుబాటులోకి వస్తే పుస్తక పఠనంతో పాటు పోటీ పరీక్షల



అభ్యర్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని , పాఠకుల అవసరాలకు అనుగుణంగా పుస్తకాలు, దినపత్రికలు, మ్యాగజైన్లు, డిజిటల్ వనరులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు, పుస్తక ప్రియులు కోరుతున్నారు. నిధులు మంజూరైన వెంటనే భవన నిర్మాణ పనులు ప్రారంభించి, త్వరితగతిన పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. ఈ పర్యటనలో లైబ్రేరియన్ రుక్మిణి, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీ రిజర్వేషన్లను పెంచిన ఘనత కేసీఆర్‌కి దక్కుతుంది

**గుండాల,సెప్టెంబర్19(మనం న్యూస్):** రాష్ట్రంలో ఎస్టీ రిజర్వేషన్లను పెంచిన ఘనత తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ కు దక్కుతుందని బీఆర్ఎస్ గుండాల మండలం అధ్యక్షులు తెల్లం భాస్కర్,మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు మోకాళ్ళ వీరస్వామి, మండల నాయకులు గడ్డం వీరన్న అన్నారు. శనివారం మండల కేంద్రంలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్టీ రిజర్వేషన్ను 6 శాతం నుండి 10 శాతానికి పెంచిన ఘనత కేసిఆర్ కే దక్కుతుంది అని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం ఎస్టీలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిందని అన్నారు ఎస్టీలకు ఎన్నికల ముందు 12 లక్షల ఎస్టీ బంధ్ ఇస్తామన్న ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటివరకు రాష్ట్రంలో ఉన్న ఎస్టీలకు ఏం



న్యాయం చేశారు అన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్టీల పట్ల నిరంకుశ వైఖరిని అవలంబిస్తూ ఎస్టి సమాజానికి అన్యాయాన్ని చేస్తుందని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఎస్టీలకు ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమా ండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మొత్తం రవి, యువజన విభాగ అధ్యక్షులు సయ్యద్ అజ్జు, ఎస్సీ సెల్ అధ్యక్షులు నిట్ట రాములు, లింగగూడెం ఉపసర్పంచ్ కుంజ శోభన్ బాబు,పార్టీ సీనియర్ నాయకులు కృష్ణ, కుంజ సుధాకర్, జాడి శ్రీను,బొమ్మెర్ల పద్మారావు, గంగాధరి ప్రమోద్, మొక్క ప్రశాంత్, మోకాళ్ళ నరేష్, బొమ్మెర్ల సతీష్, బొబ్బిలి తిరుపతి, పూనేం మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు

## ఓటర్ల జాబితా సవరణకు మరో అవకాశం : తహశీల్దార్ శ్రీనివాసరెడ్డి

**పినపాక , సెప్టెంబర్ 19 (మనం న్యూస్) :** ఓటర్ల జాబితాలో కొత్తగా పేర్ల నమోదు, పేర్ల మార్పులు, చేర్పులు, తొలగింపులకు సంబంధించిన దరఖాస్తుల స్వీకరణ తీరును తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. శనివారం పినపాక మండలం, ఏడూళ్ల బయ్యారం గ్రామపంచాయతీ కార్యాలయంలో కొనసాగుతున్న ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని పరిశీలించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు అయ్యేలా సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఓటర్ల వివరాల్లో ఎలాంటి



తప్పులు లేకుండా దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి అవసరమైన సవరణలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమ ంలో ఏడూళ్ల బయ్యారం పంచాయతీ కార్యదర్శి సంధ్య, బీఎల్ఓ జి.రమాదేవి, సిబ్బంది పాల్గొన్నారు.

## చేయూత పింఛన్ దరఖాస్తుదారుల పరిశీలన ప్రారంభం

**పినపాక , సెప్టెంబర్ 19 (మనం న్యూస్) :** పినపాక మండలం, భూపాలపట్నం గ్రామంలో శనివారం కొత్తగా చేయూత పింఛన్‌కు దరఖాస్తు చేసుకున్న వారి వివరాల వెరిఫికేషన్ నిర్వహించారు. పీఆర్ ఏఈ వంశీ, సర్పంచ్ స్వప్న, ఉపసర్పంచ్ శిరీషతో కలిసి ఇంటింటి సర్వే చేపట్టారు. దరఖాస్తుదారుల అర్హత, కుటుంబ పరిస్థితులు, సంబంధిత వివరాలను పరిశీలించారు. వెరిఫికేషన్ ప్రక్రియలో భాగంగా అధికారులు ఇంటివద్దే వివరాలు నమోదు చేస్తున్నట్లు పీఆర్ ఏఈ వంశీ తెలిపారు. అర్హులైన వారికి పింఛన్ అందేలా ప్రక్రియ కొనసాగుతోందన్నారు . వెరిఫికేషన్ సమయంలో ఎవరికి ఎటువంటి నగదు చెల్లించవద్దని ఈ సందర్భంగా ఎంపీడీవో సంకీర్త్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ అరుణ శ్రీ, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.



## గుండాల టీజీటి డబుల్ ఆర్ఈఐ సొసైటీ

### - గురుకుల పాఠశాలలో పేరెంట్, టీచర్ మీటింగ్..

**గుండాల, సెప్టెంబర్ 19 (మనం న్యూస్):** టి జీ టి డబ్ల్యూఆర్ ఇ ఐ సొసైటీ సెక్రటరీ ప్రతి నెలలో ఒక శనివారం నాడు పేరెంటు టీచర్స్ మీటింగ్ నిర్వహించాలని ఆదేశించారు. ఆదేశానుసారం శనివారం రోజున గిరిజన సంక్షేమ



గురుకుల పాఠశాల, గుండాలలో పేరెంట్ టీచర్ మీటింగ్ చాలా ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో విద్యార్థుల తల్లితండ్రులు చురుకుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కారం భద్రయ్య మాట్లాడుతూ పిల్లల యొక్క భవితవ్యం కేవలం ఉపాధ్యాయుల చేతిలోనే కాదు, తల్లితండ్రుల యొక్క భాగస్వామ్యం కూడా ముఖ్యం అని మాట్లాడారు. ఇదే సమయంలో విద్యార్థుల తల్లితండ్రులు కూడా విద్యార్థులతో జీవితంలో ఉన్నత శిఖరాలు అధిష్టించాలని ఆకాక్షించారు. ఈ సమావేశంలో విద్యార్థులకు తల్లితండ్రులకు భూక్య కర్ణ ఇన్సర్ట్ ట్రైనర్ ను పాఠశాల ముఖ్య అతిథిగా పిలిచి కెరీర్ గైడెన్స్ కౌన్సిలింగ్ ఇప్పించడం జరిగింది. ఈ సందర్భంగా స్కూల్ మేనేజ్మెంట్ కమిటీని ఎస్ఎంసి ఏర్పాటు చేశారు. ఎస్ఎంసి చైర్మన్ గా తోలం గోపి,వైస్ చైర్మన్ కోరం వెంకటేశ్వర్లు(గణేష్),కన్నయ్య కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు పాఠశాల పురోగతి కృషి చేయాలని ప్రిన్సిపాల్ కారం భద్రయ్య,వైస్ ప్రిన్సిపాల్ ఇస్లావత్ సురేష్,జ్యోష్న దేవి, తెలియచేయడం జరిగింది. సమావేశానంతరం విద్యార్థుల తల్లితండ్రులకు రుచికరమైన భోజనాలు ఏర్పాటు చేశారు. సమావేశానికి సహకరించిన విద్యార్థులకు తల్లితండ్రులకు, ఉపాధ్యాయులకు, ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## మర్కోడ్ బొడ్రాయి సెంటర్ లో మహా అన్నదానం..

**ఆళ్లపల్లి , సెప్టెంబర్ 19 (మనం న్యూస్):** మండల పరిధిలోని మర్కోడు గ్రామంలోని బొడ్రాయి సెంటర్ నందు ఏర్పాటుచేసిన గణనాథిని మండపం వద్ద శనివారం మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. వినాయక నవరాత్రి మహోత్సవాలలో



ఆరవ రోజు సందర్భంగా తాళ్లపల్లి రామ్మూర్తి, ఇందిర దంపతులు ఈ మహా అన్నదానానికి వితరణగా మహా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ముందుగా మండపంలో స్వామి వారికి ప్రత్యేక అభిషేక పూజలు చేశారు. గ్రామ నలుమూలల నుండి వందలాది మందికి పైగా భక్తులు తరలివచ్చి పాల్గొని స్వామి వారిని దర్శించుకుని, అన్న, తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తాళ్లపల్లి వెంకన్న, వ్యాపారస్తులు తాళ్లపల్లి నాగేష్ తాటికొండ వెంకటాచారి, అనుమోల వెంకటేశ్వరరావు, పొదిల రాము, వార్డు మెంబర్లు తాళ్లపల్లి ఎల్ల గౌడ్, కేక్కర్ల సునీత, కొమరం కృష్ణంరాజు, యువత చిరంజీవి, నవీన్ రంజిత్, రవి, శ్రావణ్, సతీష్, శేఖర్, వేణు, నవజీవన్, వినయ్, వికాస్, వెంకన్న, నవీన్, చరణ్, ఉదయ్, మనీ, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమం లో తహశీల్దార్ సంగీత, ఎస్సై శ్రావణ్ కుమార్

**గుండాల,సెప్టెంబర్19ల (మనం న్యూస్):** మండల కేంద్రంలోని రామాలయం ఆవరణలో ప్రతిష్టించిన గణనాథుని మండపం వద్ద ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని



తహశీల్దార్ సంగీత, ఎస్సై శ్రావణ్ కుమార్ లు ప్రారంభించారు. రామాలయంలోని యాగశాల,స్టోర్ రూములను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీతారామాలయ అధ్యక్షులు తిరుకోవల్లూరి వెంకటేశ్వర్లు, కార్యదర్శి యాసారపు సురేష్, కోశాధికారి కోడూరి శ్యాం, గుండెబోయిన లక్ష్మీనారాయణ, మానాల నారాయణ మూర్తి, మానాల ప్రభాకర్, బత్తిని సాయన్న, పిల్లి కృష్ణ,మాచర్ల వంశీ,గడ్డం సాయం, చెన్నూరి రాంబాబు, శ్రీరంగం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అంజుబాక పాఠశాలలో ఏకరూపు దుస్తులు పంపిణీ చేసిన సర్పంచ్ కొమరం శాంతమ్మ



**దుమ్ముగూడెం సెప్టెంబర్ 19 (మనం న్యూస్) :** మండల పరిధిలోని అంజుపాక ఎంపీపీఎస్ పాఠశాలలో విద్యార్థులకు సర్పంచ్ కొమరం శాంతమ్మ శనివారం ఏకరూపు దుస్తులు, పుస్తకాలు షూస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ శాంతమ్మ మాట్లాడుతూ..విద్యార్థిని విద్యార్థులకు కాబోయే భావితరాలకు ఆదర్శంగా ఉన్నత శిఖరాలకు ఎదగాలని మన గ్రామానికి మంచి పేరు తేవాలని విద్యార్థులను కోరారు. చిన్నారులకు విద్యా తో పాటు అవసరమైన విద్యాసామాగ్రి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం పార్వతి గ్రామపంచాయతీ కార్యదర్శి సంధ్య ఉపాధ్యాయులు రాంబాబు మంగమ్మ వార్డు సభ్యులు పుష్పావతి కొమరం చంటి విద్యార్థులు తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష

**– దుమ్ముగూడెం తహశీల్దార్ కి మెమోరాండం సమర్పణ**

**– భద్రాచలం వాజేడు నూతన ప్రధాన రహదారిని నిర్మించాలి**

**– రాష్ట్ర నాయకులు కెచ్చల రంగారెడ్డి డిమాండ్**




**దుమ్ముగూడెం, సెప్టెంబర్ 19 (మనం న్యూస్ ):** భద్రాచలం టు వాజేడు వరకు ఇసుక లారీలతో ధ్వంసమైన ప్రధాన రహదారిని తొలగించి నూతన రహదారిని నిర్మించాలని, ఇసుక లారీల రాకపోకలను నియంత్రించి ప్రజల ప్రాణాలను కాపాడాలనే డిమాండ్ తో సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రం లక్ష్మీనగరం లో ఒకరోజు రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. ఈ రిలే నిరాహార దీక్షలు ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర నాయకులు కె. రంగారెడ్డి డిమాండ్ మాట్లాడుతూ. ఇసుక లారీల కారణంగా జరుగుతున్న ప్రమాదాల్లో ఇప్పటికే అనేకమంది ప్రాణాలు కోల్పోయారని, ప్రమాదాలను అరికట్టేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 17 డిమాండ్లతో నిర్వహిస్తున్న ఈ రిలే నిరాహార దీక్ష ద్వారా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంతో పాటు సమస్యలను ప్రజల్లోకి తీసుకెళ్లడం లక్ష్యంగా, ప్రజా సమస్యలపై స్పందించకుండా పనిచేయని ప్రభుత్వాలను హెచ్చరించేందుకే ఈ దీక్ష చేపట్టామని అన్నారు. ఇసుక లారీల వల్ల జరుగుతున్న ప్రమాదాలను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రజల ప్రాణాలకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ దీక్ష కార్యక్రమం అనంతరం దుమ్ముగూడెం తహసిల్దార్ కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ దుమ్ముగూడెం మండల కార్యదర్శి దాసరి సాయన్న, డివిజన్ నాయకులు సున్నం వీరభద్రం, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి మునిగేల శివ, ప్రశాంత్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకురాలు చింతకాయల సరళ, రామక్క, వీరయ్య, రమేష్, ప్రణయ్ పాల్గొన్నారు.

## కులమతాలకు అతీతంగా వినాయకుడి లడ్డూను దక్కించుకున్న సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్

**మత సామరస్యానికి, సోదరభావానికి చాటి చెప్పేలా ముందుకు..**



**కరకగూడెం, సెప్టెంబర్ 19 (మనం న్యూస్):** మండల కేంద్రంలో కొలువుదీరిన వినాయకుడి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పంచమ రాత్రులు ముగిసిన సందర్భంగా, కరకగూడెం గణేష్ ఉత్సవ కమిటీ, కౌండిన్య యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన లడ్డూ వేలం పాటలో కరకగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కులమతాలకు అతీతంగా మానవత్వం, సోదరభావంతో ముందుకొచ్చి స్వామివారి లడ్డూను ?3,116/-లకు లడ్డూను దక్కించుకున్నారు. మత సామరస్యం, పరస్పర గౌరవం, సోదరభావం ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలవాలని ఆయన పేర్కొన్నారు.

# యువత సమస్యలపై నిరంతర పోరాటం: డివైఎఫ్ఐ

**– అందరికీ విద్య.. అందరికీ ఉద్యోగాలు కల్పించాలి**

**– డివైఎఫ్ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కాళంగి హరికృష్ణ**




**భద్రాచలం, సెప్టెంబర్ 19 (మనం న్యూస్):** యువత ఎదుర్కొంటున్న విద్య, ఉపాధి, ఉద్యోగ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రజా ఉద్యమాలను నిర్వహించడమే డివైఎఫ్ఐ లక్ష్యమని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కాళంగి హరికృష్ణ అన్నారు.

శనివారం భద్రాచలంలో జరిగిన డివైఎఫ్ఐ మహాసభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కాళంగి హరికృష్ణ ప్రసంగిస్తూ దేశ భవిష్యత్తును నిర్మించే యువతకు నాణ్యమైన విద్య, ఉపాధి అవకాశాలు, గౌరవప్రదమైన ఉద్యోగాలు అందేలా ప్రభుత్వాలపై నిరంతరం ప్రజా ఉద్యమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. అందరికీ విద్య.. అందరికీ ఉద్యోగాలు అనే లక్ష్యంతో యువతను సంఘటితం చేసి, విద్యా అవకాశాలు, ఉద్యోగ నియామకాలు, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల కోసం ఐక్యంగా ఉద్యమించాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, నిరుద్యోగ సమస్య పరిష్కారానికి స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలని డిమాండ్ చేశారు. యువత సమస్యలపై దేశవ్యాప్తంగా పోరాటాలను నిర్మించాలనే లక్ష్యంతో 1980 నవంబర్ 3న లూథియానాలో డివైఎఫ్ఐ ఆవిర్భవించిందని హరికృష్ణ తెలిపారు. యువతను కేవలం ఉద్యోగాల కోసం ఎదురుచూసే తరంగా కాకుండా, అన్యాయాన్ని ప్రశ్నించే, హక్కుల కోసం పోరాడే, సామాజిక మార్పుకు నాయకత్వం వహించే శక్తిగా తీర్చిదిద్దడమే డివైఎఫ్ఐ ఆశయమన్నారు. విద్య, ఉపాధి, ఉద్యోగం, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య హక్కుల కోసం యువతను సంఘటితం చేయడమే డివైఎఫ్ఐ లక్ష్యమని తెలిపారు. డివైఎఫ్ఐ ఒక సంస్థ పేరు మాత్రమే కాదు.. యువత పోరాటాలకు ఒక వేదిక.. యువత హక్కులకు ఒక గొంతుక" అని కాళంగి హరికృష్ణ అన్నారు.

**ప్రశ్నించడం యువత హక్కు : లిక్కీ బాలరాజు....**

డివైఎఫ్ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు లిక్కీ బాలరాజు మాట్లాడుతూ కేంద్రంలో ఎవరు అధికారంలో ఉన్నా, రాష్ట్రంలో ఎవరు అధికారంలో ఉన్నా యువత సమస్యలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు.

ప్రభుత్వాలను ప్రశ్నించడం వ్యతిరేకత కాదని, అది ప్రజాస్వామ్య హక్కు అని పేర్కొన్నారు. యువత మౌనంగా ఉంటే సమస్యలు కొనసాగుతాయని, యువత ప్రశ్నిస్తే మార్పు మొదలవుతుందని అన్నారు. యువతను కులం, మతం, ప్రాంతం పేరుతో విడదీసే ప్రయత్నాలను తిప్పికొట్టాలని, మాదకద్రవ్యాలు,మూఢనమ్మకాలకు దూరంగా ఉండి శాస్త్రీయ ఆలోచనతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సామాజిక మాధ్యమాలను ప్రజా సమస్యలపై చైతన్యం కల్పించేందుకు ఉపయోగించాలని సూచించారు.

"వైరల్ అయ్యే విషయాలను ఫాలో అయ్యే యువత కాదు.. సమాజాన్ని మార్చే ఆలోచనలను వైరల్ చేసే యువత కావాలి. ట్రెండ్‌ను ఫాలో అయ్యే తరం కాదు.. మార్పుకు కొత్త ట్రెండ్‌ను సృష్టించే తరంగా ఎదగాలి." అని లిక్కీ బాలరాజు అన్నారు.

యువత తమ భవిష్యత్తును ఎవరో నిర్ణయిస్తారని ఎదురుచూడకుండా, తమ హక్కుల కోసం తామే నిలబడాలని నాయకులు పిలుపునిచ్చారు. మౌనంగా ఉండే యువత చరిత్రను చదువుతుంది..ప్రశ్నించే యువత చరిత్రను రాస్తుంది.

యువత హక్కుల కోసం, సామాజిక న్యాయం కోసం, ప్రజాస్వామ్య విలువల కోసం డివైఎఫ్ఐ పోరాటం నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేశారు. మహాసభలో నాయకులు దారిశెట్టి సతీష్ బాబు ,సంద్ర భూపేంద్ర, వాకధాని మురళీకృష్ణ ,బిన్నీ స్వరూప ,గౌతమి,అర్చన,సాయికిరణ్ ,పార్వతి, వినీల్ ,నాని,కృష్ణ ,శ్రీను ,ప్రభు కార్యకర్తలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రెడ్‌క్రాస్ సొసైటీ ఎన్నికల నగారా....

## – రాజకీయ సమరాన్ని తలపిస్తున్న పోరు....!




**భద్రాచలం ,సెప్టెంబర్ 19( మనం న్యూస్ ):**జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పాలకవర్గ ఎన్నికలకు నగారా మోగింది. సాధారణంగా సేవా దృక్పథంతో జరిగే ఈ ఎన్నికలు ఈసారి సాధారణ రాజకీయ ఎన్నికలను తలపించేలా రసవత్తరంగా మారాయి. ఇప్పటికే ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అధికారిక నోటిఫికేషన్ విడుదల కావడంతో జిల్లా వ్యాప్తంగా సర్వత్రా ఆసక్తి నెలకొంది.

**– ఎన్నికల షెడ్యూల్ వివరాలు:**

**– నామినేషన్ల స్వీకరణ:** ఈ నెల 24వ తేదీన ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు.

**– డిపాజిట్ నిబంధన:** పోటీ చేయదలచిన అభ్యర్థులు రూ. 10,000 డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుంది (ఈ మొత్తం ఎట్టి పరిస్థితుల్లోనూ తిరిగి చెల్లించబడదు).

**– పరిశీలన తుది జాబితా:** సెప్టెంబర్ 26న ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 1:00 వరకు నామినేషన్ల పరిశీలన, అనంతరం అదే రోజు పోటీలో ఉండే అభ్యర్థుల ఫైనల్ లిస్ట్ ప్రకటన.

**పోలింగ్ , లెక్కింపు:** అక్టోబర్ 4న ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 3:00 గంటల వరకు పోలింగ్; అదే రోజు సాయంత్రం 4:00 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభమై ఫలితాలు వెలువడతాయి.

**కొత్త సభ్యులే 'గేమ్ ఛేంజర్స్' కానున్నారా...?**

భద్రాచలం పరిధిలో నమోదైన మొత్తం సభ్యుల సంఖ్య 2,524 కాగా, అందులో పాత సభ్యులు 900 మంది మాత్రమే ఉన్నారు. గత మూడు నెలల కాలంలోనే రికార్డు స్థాయిలో ఏకంగా 1,624 మంది కొత్తగా సభ్యత్వం నమోదు చేసుకున్నారు. పాత సభ్యుల కంటే కొత్తగా చేరిన వారి సంఖ్య దాదాపు రెట్టింపు ఉండటంతో, ఈ ఎన్నికల్లో ఎవరి భవితవ్యాన్ని అయినా మార్చే సత్తా కొత్త ఓటర్ల చేతుల్లోనే ఉంది. కొత్తగా వచ్చిన వారికి పాలకవర్గంలో తగిన ప్రాధాన్యత, అవకాశాలు దక్కుతాయా లేదా అన్నది ప్రధాన చర్చనీయాంశంగా మారింది.

**-15 మందితో బరిలోకి ప్యానెల్.. ఏకగ్రీవమా లేక హోరాహోరీ పోరాటమా....?**

ఈ ఎన్నికల్లో ఒక వర్గం తరఫున 15 మంది సభ్యులతో కూడిన పూర్తి ప్యానెల్ నామినేషన్ వేసేందుకు సమాయత్తమవుతోంది . దీంతో ఎన్నికలు ఏకగ్రీవం అయ్యే అవకాశాలు దాదాపు లేనట్లే కనిపిస్తున్న...

**పోటీలో ఎందరు నిలుస్తారు.....?**

చైర్మన్ పీఠం కోసం ముఖాముఖి పోటీ ఉంటుందా లేక బహుముఖ పోరు తప్పదా....!

సామాజిక సేవా సంస్థలో రాజకీయ ఎత్తుగడలు ఫలించి ఏకగ్రీవానికి ఏమైనా దారులు తెరుచుకుంటాయా,

అనే ప్రశ్నలు ప్రస్తుతం సభ్యుల్లో తీవ్ర ఉత్కంఠను రేపుతున్నాయి. చైర్మన్ పదవిపై కన్నేసిన ఆశావహులు సభ్యులను తమవైపు తిప్పుకునేందుకు తెరవెనుక మంతనాలు ముమ్మరం చేసినట్లు సమాచారం. అక్టోబర్ 4న పోలింగ్ ముగిసిన కొద్ది గంటల్లోనే వెలువడే ఫలితాలతో జిల్లా రెడ్‌క్రాస్ పీఠం ఎవరిని వరిస్తుందో, కొత్త పాలకవర్గం పగ్గాలు ఎవరు చేపడతారో తేలనుంది.

# వినీత్‌ది ముమ్మాటికీ హత్యే..

**– కుటుంబ సభ్యుల ఆరోపణ**



**సత్తుపల్లి, సెప్టెంబర్ 19, (మనం న్యూస్):** సత్తుపల్లిలో బొడ్డు వినీత్ (28) అనుమానాస్పద మృతి ఘటనపై కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. వినీత్‌ది ఆత్మహత్య కాదని, ముమ్మాటికీ హత్యేనని ఆరోపిస్తూ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. ఎంఆర్‌పీఎస్ నాయకులతో కలిసి ఆందోళన నిర్వహించారు. గత ఆగస్టులో సత్తుపల్లిలోని పాత పంచాయతీ కార్యాలయం సమీపంలోని ఓ అపార్ట్‌మెంట్ పక్క సందులో వినీత్ అనుమానాస్పదంగా మృతి చెందాడు. అపార్ట్‌మెంట్ నుంచి కిందపడి మృతి చెందిన వినీత్‌ను దొంగగా ముద్రవేసి, ఆత్మహత్య చేసుకున్నట్లు చిత్రీకరించడాన్ని కుటుంబ సభ్యులు తప్పుబట్టారు. ఉద్యోగం చేసుకుంటున్న వినీత్‌కు అలాంటి పరిస్థితి ఎందుకు వచ్చిందనే విషయంపై సమగ్ర దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. అపార్ట్‌మెంట్‌లో నివసిస్తున్న కొందరిపై తమకు అనుమానం ఉందని, ఈ విషయాన్ని పోలీసుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. అనుమానితులు, పోలీసు అధికారులు ఒకే సామాజిక వర్గానికి చెందినవారనే కారణంతో వారిని పోలీసులు కాపాడుతున్నారని కుటుంబ సభ్యులు ఆరోపించారు. అయితే ఈ ఆరోపణలపై పోలీసుల వైపు నుంచి అధికారిక వివరణ వెలువడాల్సి ఉంది. వినీత్ మృతిపై సమగ్ర దర్యాప్తు చేసి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు. త్వరలో ఎంఆర్‌పీఎస్ అధినేత మంద కృష్ణ మాదిగ సత్తుపల్లికి వచ్చి ఎస్పీని కలిసి వినీత్ మృతి ఘటనపై ఫిర్యాదు చేయనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# చింతకాని ప్రభుత్వ ఆసుపత్రికి సిరెంజెస్ డొనేట్ చేసిన ఆవుల నాగేశ్వరరావు

**– పెద ప్రజల ఆరోగ్యం పై స్పందించిన వందనం సర్పంచ్.**



**చింతకాని సెప్టెంబర్ 19 ( మనం న్యూస్ ):** మండల కేంద్రంలోని ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రి కి వందనం గ్రామ సర్పంచ్ ఆవుల నాగేశ్వరావు శనివారం నాడు సైరెంజెస్ దానం చేసి మాట్లాడుతూ పెద ప్రజల ఆరోగ్యం విషయంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉండాలని కోరారు అలాగే గ్రామాలలో ప్రజలు ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరముందని అన్నారు,పరిసరాల్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా రోగాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.డాక్టర్ అల్తాఫ్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రి కి సైరెంజెస్ డొనేట్ చేయడం మంచి ఆలోచన అని తెలిపారు ఇలాంటి సేవలు ప్రజలకు మరెన్నో చేయాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో చింతకాని గ్రామ సర్పంచ్ కిలారు మనోహర్ బాబు,కాంగ్రెస్ పార్టీ వందన గ్రామ శాఖ అధ్యక్షులు కామసాని శంకర్ రావు,ఉప అధ్యక్షులు పొన్నం శంకర్ రావు,టీడీపీ నాయకులు బండి ప్రసాద్,గద్దం రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

# కరెంటు కోతలతో రైతు విలవిల..





## కార్యాలయం ముందు బీజేపీ ధర్నా

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 19 (మనం న్యూస్):** నేలకొండపల్లి మండలంలో విద్యుత్ కోతలతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోపిస్తూ బీజేపీ పార్టీ కదం తొక్కింది. మండలంలోని కొత్త కొత్తూరు విద్యుత్ కార్యాలయం ముందు బీజేపీ శ్రేణులు భారీ ధర్నా నిర్వహించాయి. ఈ ఆందోళనకు వైసీపీ మండల నాయకులు కూడా సంఘీభావం తెలపడంతో కార్యక్రమం మరింత ఉధృతంగా సాగింది.

**నాట్లు ఎండిపోతున్నాయని ఆవేదన**

ఈ సందర్భంగా నేలకొండపల్లి బీజేపీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎల్ నినో ప్రభావంతో వర్షాలు లేక భూములు బీటలు వారుతున్నాయని, అరకొర వర్షాలతో ఆశగా నాట్లు వేసుకున్న రైతులకు కరెంటు అందక పంటలు కళ్లముందే ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. రోజుకు 3–4 గంటలు కూడా కరెంటు రావడం లేదు. మోటార్లు తిరగక, నీరు అందక నాట్లు ఎండిపోతుంటే రైతు గుండె పగిలిపోతోందని ఆయన విమర్శించారు.

**మంత్రి ఇలాకాలోనే ఇలాగా?**

రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే విద్యుత్ పరిస్థితి ఇంత దారుణంగా ఉంటే, రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాల పరిస్థితి ఏంటని సుధాకర్ ప్రశ్నించారు. మంత్రి ఇలాకా అని చెప్పుకుంటున్న నేలకొండపల్లిలోనే రైతులు కరెంటు కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సి రావడం సిగ్గుచేటని అన్నారు. ఎండల తీవ్రత రోజురోజుకూ పెరుగుతోందని, భూగర్భ జలాలు అడుగంటుతున్నాయని, ఈ సమయంలోనే కరెంటు కోతలు విధిస్తే రైతు బతికేదెలా అని నిలదీశారు. ఈ కార్యక్రమంలో బి జె పీ మండల నాయకులు బాజా రామకృష్ణ, బిజెపి మండల నాయకులు సూరపల్లి జ్ఞాన రత్నం, కూరాకుల దివాకర్, కొండా హర్షవర్ధన్, పిట్టల సూరిబాబు, ఏపూరి సత్యనారాయణ, మూడు రమేష్, కొమపులి స్వామి దాసు, కాలింగ్ వెంకటేశ్వర్లు, కాలింగ్ వీరయ్య వైయస్సార్సీపి మండల ఉపాధ్యక్షులు కే మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# ఆంగ్ల పఠనంలో ప్రతిభ చాటిన విద్యార్థులకు స్టార్ ఆఫ్ ద వీక్' అవార్డులు



**ఎర్రుపాలెం,సెప్టెంబర్ 19 ( మనం న్యూస్):** మండల పరిధిలో వెంకటాపురం ఎం పి పి స్ ఘనంగా తల్లిదండ్రు ల ఉపాధ్యాయుల సమావేశం పీటీఎం పాఠశాలల్లో అమలు చేస్తున్న ఎఫ్ఎల్ఎన్ ఎఫ్ ఎల్ ఎన్ విద్యా విధానంతో విద్యార్థుల్లో ఆంగ్ల పఠన నైపుణ్యాలు అద్భుతంగా మెరుగుపడుతున్నాయని ఎంపీపీఎస్ వెం కటాపురం ప్రధానోపాధ్యాయులు వెల్లంకి నాగరాజు తెలిపారు శనివారం పాఠశాలలో నిర్వహించిన తల్లిదం డ్రుల ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడారు విద్యార్థులు పాఠశాలలో నేర్చుకున్న జాయ్‌ఫుల్ ఇంగ్లీష్ రీడింగ్ విధానం ద్వారా తల్లిదండ్రుల ముందే పాఠ్యపుస్తకాలను ధారాళంగా చదివి తమ ప్రతిభను ప్రదర్శించారు.ఈ సందర్భంగా హెచ్ఎం నాగరాజు మాట్లాడుతూ పిల్లలను సెల్‌ఫోన్‌లు జంక్ ఫుడ్‌కు దూరంగా ఉంచాలని సమయానికి బడికి పంపిస్తూ ప్రతిభను నిరంతరం ప్రోత్సహించాలని తల్లిదండ్రులకు సూచించారు ఇంటి వద్ద తెలుగు ఇంగ్లీష్ గణితం వర్డ్ ప్రాబ్లమ్స్ అభ్యసనంపై దృష్టి సారించి ఎఫ్ఏ–2 పరీక్ష లకు సన్నద్ధం చేయాలన్నారు.అనంతరం ఆంగ్ల పఠనంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు క్లాస్‌కు ఒకరి చొ ప్పున స్టార్ ఆఫ్ ద వీక్ ప్రశంసా పత్రాలను అందజేశారు.ఉపాధ్యాయులు ఆర్. రామారా వు శ్రీ ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్ రవి సంతోషం, పాఠశాల సిబ్బంది కవిత లక్ష్మి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రతి పాఠశాలలో పచ్చదనం పరిమళించాలి

**– గ్రామ సర్పంచ్ ఓటీనబోయిన లక్ష్మి అచ్చయ్య**



**చింతకాని సెప్టెంబర్ 19( మనం న్యూస్ ):** పాతర్లపాడు గ్రామంలోని ప్రతి పాఠశాలలో పచ్చదనం పరిమళించేలా మొక్కలు నాటి వాటిని సంరక్షి ంచాలని గ్రామ సర్పంచ్ ఓటీనబోయిన లక్ష్మి అచ్చయ్య సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో పచ్చదనాన్ని మరింత పెంపొందించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ద్వారా భావితరాలకు ఆహ్లాదకరమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని పేర్కొన్నారు. పాఠశాలల్లో నాటిన మొక్కల సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దారెల్లి సురేష్, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది పాల్గొని మొక్కలు నాటారు.



# తల్లి పేరుతో మొక్కలు నాటిన శ్రీ గ్లోబల్ హైస్కూల్ విద్యార్థులు

**చింతకాని సెప్టెంబర్ 19 ( మనం న్యూస్):** లివిక్ పెడ్ మా కే ప్ర విద్యార్థి, ఒక మొక్క" కార్యక్రమంలో భాగంగా చింతకాని మండల విద్యాశాఖ అధికారి సలాది రామారావు ఆధ్వర్యంలో శ్రీ గ్లోబల్ హైస్కూల్‌లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులతో కలిసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమం ఉద్దేశ్యం, ప్రతి విద్యార్థి తన తల్లి పేరుతో ఒక మొక్కను నాటి, దానిని బాధ్యతగా సంరక్షించడం ద్వారా పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావడమేనని పాఠశాల కరస్పాండెంట్ ఇ. దివాకర్ రెడ్డి విద్యార్థులకు వివరించారు. మొక్కలను నాటడమే కాకుండా వాటిని నిరంతరం సంరక్షించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల మేనేజ్మెంట్ సభ్యులు ఇ. దివాకర్ రెడ్డి, వాహిని, తిరుపతి రెడ్డి, సుధాకర్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ తన్నీరు రామారావు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్టర్‌ను బ్లాక్ లిస్టులో పెట్టాలి

- కాంట్రాక్ట్ కార్మికులకు జీతాలు వెంటనే చెల్లించాలి
- సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం సిఐటియు ఆధ్వర్యంలో సివిల్ ఎస్ ఈ కార్యాలయం వద్ద ధర్నా
- అధికారిని హామీతో ధర్నా విరమణ



**కొత్తగూడెం సింగరేణి, సెప్టెంబర్ 19(మనం న్యూస్):** సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు జీతాలు ఇవ్వకుండా నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్న కాంట్రాక్టర్ వెంకటేశ్వర్లుపై సింగరేణి అధికారులు చర్యలు తీసుకోవాలని భవిష్యత్తులో ఎటువంటి కాంట్రాక్టర్ పనులు ఇవ్వకుండా బ్లాక్ లిస్టులో పెట్టాలని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు భూక్య రమేష్ డిమాండ్ చేశారు. స్థానిక సివిల్ ఎస్ ఈ కార్యాలయం వద్ద కార్మికులతో సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియు ఆధ్వర్యంలో శనివారం ధర్నాను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా భూక్య రమేష్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుండి లోడింగ్ అన్లోడింగ్ పనిచేస్తున్న సెంట్రల్ వర్క్ షాప్ కార్మికులకు సెక్యూరిటీ కిట్టులు ఇవ్వకుండా నిర్లక్ష్యం వహిస్తున్నాడని విమర్శించారు.
బూట్లు బట్టలు గ్లౌజులు టోపీ తదితర రక్షణ పరికరాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తూ గత నెలలోనే తన కాంట్రాక్ట్ ని ముగించుకున్నప్పటికీ అధికారులు చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైనది కాదన్నారు. రెండు సంవత్సరాల పాటు కార్మికులకు రక్షణ కల్పించే పనిముట్లు ఇవ్వకుండా వారి సంక్షేమాన్ని గాలికి వదిలేసి నిర్లక్ష్యాన్ని ప్రదర్శించి ప్రతినెల 7వ తేదీ లోపున ఇవ్వాల్సిన జీతాలు నెల చివరి వరకు ఇవ్వడం పట్ల కార్మికులు నాయకులు ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. తన కాంట్రాక్టు పని అయిపోయినప్పటికీ గత నెల ఇవ్వవలసిన జీతం ఇవ్వకుండా కక్షపూరిత వ్యవహారం పై అధికారులకు విన్నవించారు. అధికారుల వద్దకు మీరు లెటర్లు పెడితే నేను ఎలా ఇస్తానని బెదిరించడం సరైంది కాదన్నారు. కార్మికులను బెదిరిస్తే చూస్తూ ఊరుకోమని సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తీవ్రంగా కాంట్రాక్టర్ హెచ్చరించారు. జీతాలు ఇచ్చేవరకు ధర్నాను విరమించమని ఆయన అన్నారు. దీంతో అధికారిని సరిత కాంట్రాక్టర్ తో మాట్లాడి సోమవారం లోపు సమస్య పరిష్కరిస్తామని జీతాలు వేస్తామని చెప్పడంతో ధర్నాను విరమించడం జరిగింది. ఈ ధర్నాలో సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం జిల్లా నాయకులు సూర ఐలయ్య, సిఐటియు నాయకులు ఎన్.రమేష్, సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం బ్రాంచ్ నాయకులు గుగులోత్ సక్రం, చందర్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం విధించిన యూపీఐ లావాదేవీల పై ఛార్జీలను ఎత్తివేయాలి

- మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు కల్లూరి కిషోర్ డిమాండ్




**పాల్వంచ, సెప్టెంబర్ 19(మనం న్యూస్):** ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (టీయూసిఐ) పట్టణ కార్యాలయంలో శనివారం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ జిల్లా నాయకులు కల్లూరి కిషోర్ మాట్లాడుతూ.. కేంద్రం విధించిన యూపీఐ లావాదేవీలపై విధించిన పన్నును ఎత్తివేసి మరింత సరళంగా ఆన్లైన్ చెల్లింపులు జరిగేటట్లు చూడాలని పేర్కొన్నారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన యూపీఐ లావాదేవీల పై విధించిన మర్చంట్ డిస్కౌంట్ రేట్ ఉపసమరించుకోవాలని డిమాండ్ చేశారు. దేశంలో డిజిటల్ విప్లవానికి మారుపేరుగా నిలిచిన యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్ఫిటీ (యూపిఐ) చెల్లింపులు ఎప్పట్లాగనే సాధారణ ప్రజలకు పూర్తి ఉచితంగా ఉంటాయని భావిస్తున్న నేపథ్యంలో కేంద్రం అమెరికా ప్రయోజనాల కోసమే పన్ను పద్ధతిని తీసుకొచ్చిందని ఆరోపించారు. సాధారణ ప్రజలకు పూర్తి ఉచితంగా ఉంటాయంటూ.. వాణిజ్య లావాదేవీలు సైతం అతి తక్కువ పన్ను విధిస్తున్నామన్న కేంద్ర ప్రభుత్వ వాదన సరికాదని అన్నారు. వాణిజ్య సంస్థలు ఈ పన్ను పోటును వినియోగదారుల నుండే ముక్కు పిండి వసూలు చేస్తారన్న విషయం కేంద్రానికి తెలియదా అని ప్రశ్నించారు. ఈ చర్య వల్ల అన్ని రకాలుగా 30 వేల కోట్లకు పైగా దేశ ప్రజలపై భారం పడనుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత టాక్స్ చెల్లిస్తున్న ప్రజలు, అది ప్రభుత్వానికి ఉపయోగపడకపోగా, ప్రభుత్వ ధనాన్ని, ఆస్తులని కార్పొరేట్ శక్తులకు రకరకాల పేరిట అప్పజెప్తున్న వైనాన్ని మరవద్దని అన్నారు. బ్రిటిష్ వారు ఇండియాకు టీ, కాపీలను ఉచితంగా అలవాటు చేసినట్లు గుర్తు చేశారు. తక్షణమే ఆన్లైన్ లావాదేవీలపై కేంద్రం విధించిన పన్నులను ఎత్తివేసి, మరింత సరళంగా ఆన్లైన్ చెల్లింపులు జరిగేటట్లు చూడాలని కోరారు. ఇప్పటికే మోడీ పాలనలో అన్ని రకాల ధరలు ఆకాశాన్నంటాయని పేర్కొన్నారు. అన్ని రంగాల్లో కార్మికులకు కనీస వేతనాలు పాతాళానికి పడిపోతున్న నేపథ్యంలో కేంద్రం ప్రజలపై మరికొంత భారాన్ని వేయడం మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందమే నని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే డిజిటల్ లావాదేవీల పై విధించిన పన్నును ఎత్తివేయాలన్నారు. లేనిపక్షంలో పెద్దఎత్తున సిపిఐ (ఎం ఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం ఎల్) మాస్ లైన్ పార్టీ పాల్వంచ పట్టన కార్యదర్శి రాయబారపు వెంకటేశ్వర్లు, టియూసిఐ జిల్లా ఉపాధ్యక్షుడు గోనెల రమేష్ వేల్పుల రమేష్, కుంజా భాస్కర్, శ్రీహరి, పుల్లయ్య, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రహారీ గోడ ధ్వంసం: పోలీసులకు ఫిర్యాదు

**పాల్వంచ, సెప్టెంబర్ 19(మనం న్యూస్):** ప్రహారీ గోడను గడ్డపారతో ధ్వంసం చేయడమే కాకుండా, ప్రశ్నించినందుకు బూతులు తిడుతూ.. బెదిరింపులకు దిగిన ఓ వ్యక్తిపై గ్రామీణ పోలీసులు కేసు నమోదు చేశారు. ?బాధితులు, పోలీసుల కథనం ప్రకారం... మండల పరిధి సీతానగర్ కాలనీకి చెందిన పద్మ పొలం ప్రక్క ప్రహారీని గత జూలై 23న కేశవాపురం గ్రామానికి చెందిన గందం వెంకటరావు గడ్డపారతో ధ్వంసం చేశాడు. గమనించిన పద్మ, ఆమె కుమారుడు బండారి దుర్గ బాబు వెళ్లి ఎందుకు మా గోడను కూల్చివేశావని ప్రశ్నించారు. దాంతో వెంకటరావు వారిపై ఆగ్రహం వ్యక్తం చేశాడు. బూతులు తిడుతూ "ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి, ప్రహారీ గోడ నా పొలంలోకి వచ్చింది అందుకే కూల్చాను" అని బెదిరింపులకు దిగాడు. ఈ ఘటన వల్ల తమకు సుమారు రూ 30 వేల వరకు నష్టం వాటిల్లిందని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసింది. ఈ విషయంపై గ్రామానికి చెందిన పెద్దమనుషులు చింతకాయల శ్రీను, ఐదుప్పుల రవిలకు తెలపగా.. పంచాయితీ చేస్తామని చెప్పినప్పటికీ.. వెంకటరావు పంచాయితీకి రాకాపోగా, ఎటువంటి నష్టపరిహారం చెల్లించలేదని బాధితురాలు ఫిర్యాదులో పేర్కొన్నారు. తమ ఇంటి ప్రహారీ గోడను ధ్వంసం చేసి, తమను బూతులు తిట్టి, బెదిరించిన గందం వెంకటరావుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. ఈ మేరకు గ్రామీణ పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.



## సింగరేణి అధికారికి సన్మానం

**కొత్తగూడెం సింగరేణి, సెప్టెంబర్ 19(మనం న్యూస్):** సింగరేణి కొత్తగూడెం ఏరియా జిఎం ఆఫీస్ లో విధులు నిర్వర్తిస్తున్న జిఎం(సిపి పి)ఏ మనోహర్ ఈనెల 30వ తేదీన ఉద్యోగ విరమణ చేయనున్న సందర్భంగా ఆయనను శనివారం జిఎం కార్యాలయంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా కొత్తగూడెం జిఎం మాట్లాడుతూ అధికారి మనోహర్ కంపెనీకి నందు 1988 సంవత్సరంలో మైనింగ్ అధికారిగా అపాయింట్మెంట్ అయి వివిధ పదోన్నతులు పొందుతూ జిఎం(సిపిపి)గా ఉద్యోగ విరమణ పొందుతున్నారని కంపెనీకి చేసిన సేవను గురించి కొనియాడడం జరిగింది. ప్రతి ఒక్కరూ వారిని మార్గదర్శకంగా తీసుకొని పనిపై అంకితభావంతో సమిష్టి కృషితో సింగరేణిని అభివృద్ధి పథంలో నడవటానికి పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ సిహెచ్ వెంకటరమణ, ఎస్.ఓ.టు జిఎం ఏం గోవిందరావు, డిజిఎంలు ఎన్.యోహాను, సుధీర్, కొత్తగూడెం ఏరియా వివిధ విభాగాధిపతులు, అధికారులు, జిఎం కార్యాలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.




## ఐస్టా-2026 జాతీయస్థాయి టెన్నిస్ క్రీడలు పాల్వంచలో నిర్వహించడం హర్షణీయం

- క్రీడాకారులతో పరిచయ కార్యక్రమంలో కొత్వాల

**పాల్వంచ, సెప్టెంబర్ 19(మనం న్యూస్):** ఆల్ ఇండియా టెన్నిస్ టోర్నమెంట్‌ను పాల్వంచ పట్టణంలో నిర్వహించడం హర్షణీయమని పాల్వంచ సొసైటీ ఛైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ 8వ డివిజన్ శ్రీనివాసకాలనిలో శ్యామలా గోపాలన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయస్థాయి పోటీలు ప్రారంభమయ్యాయి. రెండవరోజు పోటీల సందర్భంగా శనివారం కొత్వాల పాల్గొని, క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన క్రీడాకారులతో కలిసి టెన్నిస్ క్రీడను తిలకించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ.. జాతీయస్థాయిలో టెన్నిస్ క్రీడలు పాల్వంచలో నిర్వహించడం గర్వకారణమన్నారు. ఈ టోర్నమెంట్లో 80-85 సంవత్సరాల వయస్సు మీరినవారు కూడా పోటీల్లో ఉత్సాహంగా పాల్గొనడం విశేషమన్నారు. క్రీడాకారులు ప్రతిభ కనపరిచి పాల్వంచకు మంచి పేరు తీసుకురావాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వై. వెంకటేశ్వర్లు, యర్రంశెట్టి ముత్తయ్య, కొండం వెంకన్నగౌడ్, కందుకూరి రాము, బూసి శ్రీను, వాసు, అజిత్ తదితరులు పాల్గొన్నారు.

## దళారి చేతిలో మోసపోయిన రైతు

**దమ్మపేట, సెప్టెంబర్ 19:(మనం న్యూస్ ) :** దమ్మపేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ అత్తులూరి వెంకటరామారావు, అనే వ్యక్తి నుంచి వ్యవసాయ భూమికి పట్టా చేయి స్తానని నమ్మబలికి ఇద్దరు వ్యక్తులు కొత్తపల్లి సురేష్,బొంతల శంకర్, మీరిద్దరూ రైతు వద్ద నుండి పట్టా భూమి చేయిస్తామని నమ్మ బలిగించి ఐదు లక్షల అరవై వేల రూపాయలు (5,60,000/ )వసూలు చేసినారు. ఎస్సై రాజేష్ కుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## తాటిగూడెంలో పోషకాహార మాసోత్సవ వేడుకలు



**కరకగూడెం, సెప్టెంబర్ 19(మనం న్యూస్):** మండల పరిధిలోని మణుగూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్, అనంతారం సర్కిల్ తాటిగూడెం అంగన్వాడి కేంద్రంలో శనివారం పోషకాహార మాసోత్సవాల వేడుకలు సూపర్వైజర్ రాజామణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ కొమరం విజయ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం సూపర్వైజర్ రాజామణి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లల తల్లులకు పోషకాహారంపై అవగాహన కల్పిస్తూ, అదేవిధంగా వారు తీసుకునే వివిధ రకాల ఆహార పదార్థాలు, చిరుధాన్యాలు ,ప్రాముఖ్యత అంగన్వాడి కేంద్రం సేవలు అనేక అంశాలపై వారికి వివరించడం జరిగిందని ఆమె అన్నారు. అలాగే పోషకాహార మాసోత్సవాలు మండలంలోని ప్రతి అంగన్వాడి కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, గర్భిణీ స్త్రీలు , చిన్న పిల్లలు తల్లులు పాల్గొన్నారు.

# ఆసరా అందేలా అధికారుల చర్యలు

### కొత్త పింఛన్ల దరఖాస్తులపై క్షేత్ర పరిశీలన

### అర్హుల గుర్తింపే లక్ష్యంగా ఇంటింటికీ అధికారుల పర్యటన..

### ప్రభుత్వ నిబంధనల మేరకు భూమి, ఉద్యోగ వివరాల పరిశీలన..

### పింఛన్ల ఎంపికలో పారదర్శకతకు అధికారుల ప్రత్యేక చర్యలు..



**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 19 (మనం న్యూస్)** ప్రభుత్వం అమలు చేస్తున్న ఆసరా పింఛన్లు అర్హులైన నిరుపేదలకు అందేలా మండల అధికారులు క్షేత్రస్థాయిలో ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. కొత్తగా ఆసరా పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి అర్హతలను నిర్ధారించేందుకు అధికారులు స్వయంగా ఇంటింటికీ వెళ్లి భౌతిక పరిశీలన నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా తిరుమలాయపాలెం మండలం కాకరవాయి గ్రామంలో పెన్షన్ పరిశీలన అధికారి అయిన మండల పంచాయతీ అధికారి షేక్ మీరా, పంచాయతీ కార్యదర్శి అంబాల అంజి దరఖాస్తుదారుల ఇళ్లకు వెళ్లి వారి వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. దరఖాస్తుదారుల కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకోవడంతో పాటు కుటుంబంలో ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారా, ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలకు అనుగుణంగా భూమి కలిగి ఉన్నారా, ఇతర అర్హతలు ఉన్నాయా అనే అంశాలపై వివరాలను సేకరించారు. దరఖాస్తుల్లో పేర్కొన్న సమాచారం, క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవ పరిస్థితులను పరిశీలించి నమోదు చేశారు. ఈ విధంగా ఇంటింటికీ వెళ్లి పరిశీలన చేపట్టడం ద్వారా అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా, నిబంధనలకు విరుద్ధంగా అనర్హులకు పింఛన్లు మంజూరు కాకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. పింఛన్ల ఎంపిక ప్రక్రియలో పారదర్శకత, అర్హతకు ప్రాధాన్యం కల్పిస్తూ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహిస్తున్నారు. దరఖాస్తుదారులు తమ వివరాలను అధికారులకు సక్రమంగా అందించి క్షేత్రస్థాయి పరిశీలనకు సహకరించాలని అధికారులు సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన వారికి చేరేలా మండల అధికారులు గ్రామాల్లో పర్యటిస్తూ చేపడుతున్న ఈ క్షేత్రస్థాయి పరిశీలనకు గ్రామస్థుల నుంచి సహకారం లభిస్తోంది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గూడూరు ఉపేందర్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.. అధికారి షేక్ మీరా, పంచాయతీ కార్యదర్శి అంబాల అంజి దరఖాస్తుదారుల ఇళ్లకు వెళ్లి వారి వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. దరఖాస్తుదారుల కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకోవడంతో పాటు కుటుంబంలో ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారా, ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలకు అనుగుణంగా భూమి కలిగి ఉన్నారా, ఇతర అర్హతలు ఉన్నాయా అనే అంశాలపై వివరాలను సేకరించారు. దరఖాస్తుల్లో పేర్కొన్న సమాచారం, క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవ పరిస్థితులను పరిశీలించి నమోదు చేశారు. ఈ విధంగా ఇంటింటికీ వెళ్లి పరిశీలన చేపట్టడం ద్వారా అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా, నిబంధనలకు విరుద్ధంగా అనర్హులకు పింఛన్లు మంజూరు కాకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. పింఛన్ల ఎంపిక ప్రక్రియలో పారదర్శకత, అర్హతకు ప్రాధాన్యం కల్పిస్తూ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహిస్తున్నారు. దరఖాస్తుదారులు తమ వివరాలను అధికారులకు సక్రమంగా అందించి క్షేత్రస్థాయి పరిశీలనకు సహకరించాలని అధికారులు సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన వారికి చేరేలా మండల అధికారులు గ్రామాల్లో పర్యటిస్తూ చేపడుతున్న ఈ క్షేత్రస్థాయి పరిశీలనకు గ్రామస్థుల నుంచి సహకారం లభిస్తోంది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గూడూరు ఉపేందర్,గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు..

## మహా అన్నదానాన్ని ప్రారంభించిన తుంబూరి దయాకర్ రెడ్డి





**నేలకొండపల్లి, సెప్టెంబర్ 19 (మనం న్యూస్) :** నేలకొండపల్లి పట్టణంలోని స్థానిక ప్రభుత్వాసుపత్రి ప్రక్కన ఎస్సీ బీసీ కాలనీ రోడ్డులో, శ్రీరామ్ ఫైనాన్స్ పక్క వీధిలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని రాష్ట్ర రెవెన్యూ గృహనియా సమాచార శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయం ఇన్చార్జ్ తంబూరి దయాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.....ఈ ఏడాది విగ్నేశ్వరుని ఆశీస్సులతో రైతులు, కూలీలు, కార్మికులు, మహిళలు అన్ని వర్గాల ప్రజానీకం అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండాలని కోరారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దయాకర్ రెడ్డికి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సహేల జావిద్, స్థానిక ఎస్సై శ్రీనివాసరెడ్డి, ఎంఈఓ చలపతిరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొడాలి గోవిందరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, శాఖమూరి రమేష్, నెల్లూరి భద్రయ్య, మైస శంకర్, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల సత్యనారాయణ, సోమనబోయిన వెంకన్న, రాయపూడి రోహిత్, పసుపులేటి శ్రీలత, మామిడి వెంకన్న, యడవల్లి సైదులు, యడవల్లి నాగరాజు, దోసపాటి శేఖర్, రేగురి హనుమంతరావు, సర్పంచ్ బోయిన వేణు, కడియాల నరేష్, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు జెర్రిపోతుల అంజని, సోమనబోయిన సాయి నవీన్, లక్కం శ్యామ్, గొలుసు పవన్, కైలాసపు గోపి, ప్రజాపత్ విశాల్, ప్రజాపతి రాకేష్, సోమనబోయిన సాయికిరణ్, కాసాని సిద్ధార్థ, కాసాని మహేష్, జర్రిపోతుల బాబి, పిట్టల సాయి, గొలుసు వంశీ, యడవల్లి సూర్య, జంగిలి హర్షవర్ధన్, తదితరులు పాల్గొన్నారు..

## పర్యావరణ పరిరక్షణ లక్ష్య నిర్దేశంతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు



**తిరుమలాయపాలెం సెప్టెంబర్ 19 (మనం న్యూస్ )** పర్యావరణ పరిరక్షణ లక్ష నిర్దేశంతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అవగాహన సదస్సుసీడ్ బాల్స్ తయారీ, 'ఇకిగాయ్' సూత్రాలపై విద్యార్థులకు మార్గదర్శనం పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని, విద్యార్థులు చిన్నతనం నుంచే మొక్కలను నాటడం, అడవులను రక్షించడం అలవాటు చేసుకోవాలని తిరుమలాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు (ఇన్‌ఛార్జ్ హెచ్‌ఎం) ఎ.వి. నాగేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆయన అధ్యక్షతన 9, 10వ తరగతి విద్యార్థులకు సీడ్ బాల్స్ (విత్తన బంతులు) తయారీ, వాటి వినియోగం, పర్యావరణ పరిరక్షణ మరియు కెరీర్ గైడెన్స్ (ఉద్యోగ ఉపాధి మార్గదర్శకత్వం)పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఐసీఐ ఫార్మర్స్ క్లబ్ ప్రతినిధి బొమ్మగాని నర్సింహారావు విద్యార్థులకు సీడ్ బాల్స్ తయారీ విధానాన్ని క్షేత్రస్థాయిలో చేసి చూపించారు. అనంతరం ఐసీఐ రీజినల్ ప్రెసిడెంట్ (ప్రాంతీయ అధ్యక్షుడు) ఎండీ నవాబ్ పాషా విద్యార్థులకు చదువు ప్రాధాన్యత, సమయపాలన (టైమ్ మేనేజ్‌మెంట్), లక్ష్య నిర్దేశంపై ప్రేరణాత్మక ప్రసంగం చేశారు. భవిష్యత్తులో అందుబాటులో ఉన్న వివిధ వృత్తి అవకాశాలను వివరిస్తూ, జపనీస్ జీవన సూత్రమైన 'ఇకిగాయ్' (×ఎఱస్త్రుఱ) ప్రాధాన్యతను విద్యార్థులకు పరిచయం చేశారు. మనకు ఇష్టమైన పని, మన నైపుణ్యాలు, సమాజానికి ఉపయోగపడే వృత్తి మరియు ఆదాయం అందించే రంగాల మధ్య సమన్వయం సాధించడం ద్వారా జీవితంలో అనుకున్న లక్ష్యాలను సులభంగా చేరుకోవచ్చని ఆయన సూచించారు.ఈ అవగాహన సదస్సులో ప్రముఖ ప్రతినిధి శ్యామ్ పాల్గొని వక్తలను అభినందించారు. ప్రస్తుత కాలంలో పర్యావరణ సమస్యల కారణంగా మానవాళి ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరిస్తూ, విద్యార్థులంతా పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల్లో పర్యావరణ స్పృహతో పాటు వ్యక్తిత్వ వికాసం, కెరీర్ ప్లానింగ్ (భవిష్యత్తు ప్రణాళిక)పై అవగాహన పెంచేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడిందని పాఠశాల సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఐసీఐ ఫార్మర్స్ క్లబ్ సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## హస్నాబాద్‌లో భక్తులకు మహా అన్నప్రసాద వితరణ

**తిరుమలాయపాలెం, శ్రీసెప్టెంబర్ 19 (మనం న్యూస్** భక్తి భావంతో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంతో హస్నాబాద్ గ్రామంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. తిరుమలాయపాలెం మండలం హస్నాబాద్‌లో, ఉప సర్పంచ్ మాగి బాలకృష్ణ తన సొంత ఖర్చులతో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. సుమారు 300 మందికిపైగా భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రామసహాయం నరేష్‌రెడ్డి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ సొంత ఖర్చులతో అన్నదానం నిర్వహిస్తూ భక్తులకు సేవ చేయడం అభినందనీయమన్నారు. ఆకలితో ఉన్నవారికి అన్నం అందించడం గొప్ప సేవా కార్యక్రమమని, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో స్ఫూర్తిని కలిగిస్తాయని పేర్కొన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు అవసరమైన ఏర్పాట్లు చేశారు. అన్నప్రసాదాన్ని భక్తులకు క్రమబద్ధంగా వడ్డించడంతో కార్యక్రమం ప్రశాంతంగా కొనసాగింది. గ్రామస్తులు, నాయకులు, ప్రజాప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొని నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో హస్నాబాద్.గ్రామ సర్పంచ్ కొవ్వూరి పద్మ సత్తిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు సంగబత్తుల సుమన్‌రెడ్డి, సుబ్లేడు ఉపసర్పంచ్ భూక్య ఖనిల్, బండారు పాపిరెడ్డి, బండారి సత్తిరెడ్డి, తండా అంజయ్య, పంచాయతీ కార్యదర్శి నర్మద, కొత్త వెంకన్న (పాల), వార్డు సభ్యులు పల్లి గోపి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బాతిక ఉపేందర్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బాతిక లింగయ్య, మాగి బాబు, మాగి లక్ష్మణ్, మాగి మధు, మాగి సాయి, మాజీ వార్డు సభ్యులు అనంతుల ఉప్పమ్మ, రామసాని పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి కబడ్డీ పోటీలలో రాయిగూడెం బాలికల జట్టు ప్రథమ విజేత

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 19 (మనం న్యూస్):** నేలకొండపల్లి మండల పరిధిలోని బోదులబండ గ్రామంలో జరిగిన బాలికల మండల స్థాయి కబడ్డీ పోటీలలో మండలంలోని రాయగూడెం గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాల జూనియర్ బాలికల జట్టు ఘన విజయం సాధించింది. మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన రాయ గూడెం బాలికలు జట్టు ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకంగా నిలిచింది. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల



ప్రధానోపాధ్యాయులు బి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ....క్రీడలు విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని, పెంపొందించడంతోపాటు క్రమశిక్షణ కూడా అలవాటు అవుతుందన్నారు. క్రీడల వల్ల శారీరక దారుఢ్యం, మానసిక ఉల్లాసం కలుగుతుందని తెలిపారు. ప్రతి విద్యార్థి క్రీడల పట్ల మక్కువ చూపించాలని తద్వారా విద్యలో రాణించాలని అన్నారు. అనంతరం మండల స్థాయి కబడ్డీ పోటీలలో ప్రథమ విజేతగా నిలిచిన క్రీడాకారులకు గ్రామ సర్పంచ్ బోయిన వేణు ట్రోఫీ ,మెడల్స్ అందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రథమ స్థానం పొందడానికి కారణమైన స్థానిక పిఈటి టి. నాగరాజును ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ నాయకులు ఉపాధ్యా యులు సుంతరమోని నాగార్జున, సత్యనారాయణ, రాజు, నాగేశ్వరరావు, తిరుమల ప్రసాద్, మాధవిలత విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి తల్లిదండ్రులు సహకరించాలి



**అశ్వారావుపేట, సెప్టెంబర్ 19(మనం న్యూస్) :** ఒక విద్యార్థి విద్యాభివృద్ధి కేవలం ఉపాధ్యాయుల వల్లనే కాదని తల్లిదండ్రులు కూడా సహకరించాలని అప్పుడే విద్యార్థి న ర్వోతోముఖాభి వృద్ధి ని సాధించగలుగుతాడని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పరుచూరి హరిత అన్నారు. శనివారం పాఠశాలలో తల్లి దండ్రుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటివద్ద కూడా విద్యార్థి చదివేలా చూడాలని, వేల రూపాయల ఖర్చు పెట్టి నేర్చుకునే ఖాన్ అకాడమీ పాఠాలను ప్రభుత్వం ఉచితంగా ప్రభుత్వ బడి విద్యార్థులకు అందిస్తుందని వాటిని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని, దీనిద్వారా వివిధ పోటీ పరీక్షలతో పాటు ఐ.ఐ.టి ,నీట్ పరిక్షలకు కూడా ఈ పాఠాలు ఉపయోగపడతాయని అన్నారు. తమ పిల్లలు పాఠశాలకు గైర్హాజరు అవ్వకుండా చూడాలని, ఇంటి వద్ద కూడా పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని, జంక్ ఫుడ్ జోలికి వెళ్ల కుండా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో తల్లి దండ్రులు తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు. విద్యార్థుల ప్రోగ్రెస్ కార్డులను తల్లిదండ్రులకు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సి.ఆర్.పి ప్రభాకరాచార్యులు పాల్గొన్నారు.

## కూరం రాజులు పార్థివ దేహానికి నివాళులర్పించిన సర్పంచ్ వినోద్



**ములకలపల్లి, సెప్టెంబర్ 19 ( మనం న్యూస్) :** ములకలపల్లి మండలం జగన్నాథపురం పంచాయతీ చింతపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు కూరం రామకృష్ణ తండ్రి కూరం రాజులు మృతదేహానికి నివాళులర్పించిన జగన్నాథపురం సర్పంచ్ కుంజా వినోద్ కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు ఆయన వెంట ములకలపల్లి మండల కాంగ్రెస్ బి.యల్.ఎ కోఆర్డినేటర్ సురభి రాజేష్, కాంగ్రెస్ నాయకులు సోయం బోడప్ప, మరీదు నాగు, పెనుబల్లి వెంకటేష్, చేకూర్తి రామాచారి, పలగాని శోభనాద్రి, గ్రామస్తులు నివాళులు అర్పించారు

## గణపతిని దర్శించుకున్న డాక్టర్ తుమ్మల యుగంధర్



**దమ్మపేట, సెప్టెంబర్ 19(మనం న్యూస్ ) :** దమ్మపేట మండల పరిధిలోని దురదపాడు గ్రామంలో గ్రామస్తులు ఏర్పాటు చేసుకున్న వినాయక చవితి ఉత్సవాల్లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆ గ్రామానికి వచ్చిన డాక్టర్ తుమ్మల యుగంధర్,కి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. వినాయకుడి విగ్రహాన్ని దర్శించుకుని తుమ్మల యుగంధర్, ప్రత్యేక పూజలు నిర్వహించి ఆ దేవదేవుడైన వినాయకుడు దయతో మన ప్రాంతం సుభిక్షంగా ఉండాలని, ఆ దేవుడిని కోరుకుంటున్నాను. అని తుమ్మల యుగంధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు, కాసాని ప్రసాద్, కాసాని మంగేశ్వరరావు, గణప మహేశ్వరరావు, సోయం వెంకటేశ్వరరావు, లంక హనుమంత్, సోయం శంకర్, తాటి చిన రాముడు, దురదపాడు గ్రామస్తులు. తుమ్మల అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

# ఆదిదేవుడు గణేషుని దీవెనలే మనందరికి మార్గదర్శకం

- పలు ప్రాంతాల్లో జరిగిన అన్నదాన కార్యక్రమాల్లో కొత్వాల
- 1.50 కోట్ల కరెన్సీ నోట్ల అలంకరణను సందర్శించిన కొత్వాల దంపతులు



**పాల్వంచ, సెప్టెంబర్ 19(మనం న్యూస్):** ఆదిదేవుడు గణేషుని దీవెనలే సకల మానవాళికి మార్గదర్శకం అని డిసిఎంఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. శనివారం పాల్వంచలోని పలు ప్రాంతాల్లో జరిగిన అన్నదాన కార్యక్రమాల్లో కొత్వాల, పాతపాల్వంచ 46 వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవిలు పాల్గొన్నారు. పట్టణం లోని రజక వీధిలో, అయ్యప్పనగర్, సబ్‌స్టేషన్ ఏరియా, బొల్లోరిగూడెం, రాంనగర్ ప్రాంతాల్లో జరిగిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

**1.50 కోట్ల లక్ష్మీ గణపతి అవతారాన్ని సందర్శించిన కొత్వాల**

పాల్వంచ బాపూజీనగర్ కాపుసంఘం ఆధ్వర్యంలో, హస్కూల్ రోడ్‌లో ఏకదంత ఆధ్వర్యంలో 1.50 కోట్ల రూ॥ కరెన్సీతో అలంకరించిన మండపాలను శుక్రవారం రాత్రి కొత్వాల దంపతులు సందర్శించి, నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ.. గణేషుని పూజిస్తే, సకల శుభాలు జరగతాయని ఆశించారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు యర్రంశెట్టి ముత్తయ్య , కొండం వెంకన్నగౌడ్, చింతా నాగరాజు, మిరియాల కమలాకర్, అన్వర్, సురేష్, బెతంశెట్టి విజయ్, వెంకట్, బబ్లూ, పిలక రమేష్, బూసి శ్రీను, శంకర్ రావు, శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# శిరీష ఘటనపై అసెంబ్లీలో ఎమ్మెల్యే జారె ఆవేదన



**ములకలపల్లి, సెప్టెంబర్ 19(మనం న్యూస్) :** అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఊకె శిరీష ఘటనను అసెంబ్లీలో ప్రస్తావించారు. మహిళల భద్రతకు ప్రభుత్వం మరింత కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఉద్యోగాల కోసం పట్టణ ప్రాంతాలకు వెళ్తున్న మహిళలు, యువతుల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. మహిళలకు ఎక్కడైనా భద్రత కల్పించే విధంగా రక్షణ చర్యలను బలోపేతం చేయాలని అన్నారు. శిరీషపై జరిగిన ఘటన తీవ్ర ఆవేదన కలిగించిందని పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలపై దాడులకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. నిందితులను వేగంగా విచారణ జరిపి కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని అసెంబ్లీలో విజ్ఞప్తి చేశారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలిచి అవసరమైన సహాయాన్ని అందించాలని కోరారు. ఆదివాసీ గ్రామీణ ప్రాంతాల మహిళల భద్రతపై ప్రత్యేక కార్యాచరణ రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యోగాల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లే మహిళలకు అత్యవసర సమయంలో తక్షణ సహాయం అందేలా వ్యవస్థ ఉండాలని సూచించారు. మహిళల భద్రత విషయంలో పోలీసు యంత్రాంగం మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు. శిరీష కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలవాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు మహిళల రక్షణకు, భద్రతకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు.



# పిటీఎం బ్యాగ్ లేడీస్ డే.. ఆర్ట్ కాస్ట్ నిర్వహణ



**దమ్మపేట, సెప్టెంబర్ 19(మనం న్యూస్ ) :** శనివారం పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ రామపేటలో వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ముందుగా ఉదయం 10 గంటలకు హెచ్ఎం టి. ఉషారాణి,అధ్యక్షతన తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సమావేశం ఏర్పాటు చేయనైనది. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎ వన్ టూ పరీక్షల ప్రగతి ఎస్ఏ వన్ పరీక్షల టైం టేబుల్ గురించి 10వ తరగతి విద్యార్థుల ప్రత్యేక తరగతులు గురించి పాఠశాల పనితీరు మొదలగు విషయాలపై చర్చించి తీర్మానించినది. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు, హాజరైనారు. యాడ్స్ లేడీస్ డే భాగంగా పాఠశాలలో వివిధ పోటీలు నిర్వహించట జరిగింది. ముందుగా ఇంగ్లీషులో స్పెల్ బి కార్యక్రమం నిర్వహించుట జరిగింది. ఈ కార్యక్రమంలో కె రామారావు, ఆర్ నాగేశ్వరరావు కే జగదీశ్వరి, ఇంగ్లీషు ఉపాధ్యాయులు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేయడం జరిగింది. ఆర్ట్ క్రాఫ్ట్ ఓ గ్రామంలో భాగంగా లో కాఫ్ట్ నో కాస్ట్ తో విద్యార్థులతో వివిధ కళారూపాలు తాయారు చేయించుట జరిగింది. నిర్వాహకులుగా కే కొండలరావు,సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు టీ ఉషారాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు,పాల్గొని విజయవంతం చేశారు.

# ప్రైవేట్ స్కూళ్లకు ధీటుగా.. ఇరవెండి ప్రభుత్వ బడి!

## చదువుతో పాటు పిల్లల భవిష్యత్తుపై ప్రత్యేక శ్రద్ధ తల్లిదండ్రులుగా మారిన ఉపాధ్యాయులు



**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 19 (మనం న్యూస్):** ప్రభుత్వ పాఠశాలల్లో చదువు అంతంతమాత్రమే అనే భావనకు భిన్నంగా.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం ఇరవెండి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ప్రత్యేకతను చాటుకుంటోంది. ఒకటో తరగతి నుంచి ఏడో తరగతి వరకు విద్యార్థులకు విద్యాబోధన అందిస్తున్న ఉపాధ్యాయులు.. పిల్లల చదువు, ప్రతిభ, ప్రవర్తనపై ఎంతో శ్రద్ధ చూపుతూ ఆదర్శంగా నిలుస్తున్నారు.





**-ఉదయం 7 గంటలకే బడి బాట పడుతున్న విద్యార్థులు**

.. ఐదో తరగతి నుంచి ఏడో తరగతి వరకు విద్యార్థులకు ఉదయం 7 నుంచి 9 గంటల వరకు అదనపు బోధన నిర్వహిస్తున్నారు. అనంతరం సాయంత్రం 5 గంటల నుంచి 7:30 గంటల వరకు మరోసారి ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ విద్యార్థుల చదువుపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు.



**- టీచర్లుగా కాదు.. తల్లిదండ్రులుగా..**

పిల్లలకు పాఠాలు చెప్పడంతోనే తమ బాధ్యత పూర్తయిందని భావించకుండా.. ప్రతి విద్యార్థిలోని ఆసక్తి, ప్రతిభను గుర్తించి ఆ దిశగా ప్రోత్సహిస్తున్నారు. చదువులో వెనుకబడిన పిల్లలను గుర్తించి ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకుంటూ.. ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం తప్పనిసరిగా రావాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు. పిల్లల్లో ఎవరికైనా ఏదైనా ప్రత్యేక రంగంపై ఆసక్తి ఉంటే.. ఆ విషయాన్ని గుర్తించి వారిని ప్రోత్సహించడం ఈ పాఠశాలలో ప్రత్యేకంగా కనిపిస్తోంది. విద్యార్థులను కేవలం పిల్లలుగా కాకుండా తమ సొంత పిల్లలుగా భావిస్తూ ఉపాధ్యాయులు చూపుతున్న శ్రద్ధ తల్లిదండ్రులను ఆకట్టుకుంటోంది.

**- నెలనెలా పేరెంట్స్ మీటింగ్..**

విద్యార్థుల పురోగతిని తెలుసుకునేందుకు ప్రతి నెలా పేరెంట్స్ మీటింగ్ నిర్వహిస్తున్నారు. పిల్లలు ఇంటి వద్ద ఎలా ఉంటున్నారు? పాఠశాలలో వారి ప్రవర్తన ఎలా ఉంది? చదువులో ఏ స్థాయిలో ఉన్నారు? ఏ విషయంలో మరింత శ్రద్ధ అవసరం? అనే అంశాలపై తల్లిదండ్రులతో వివరంగా చర్చిస్తున్నారు. అంతేకాకుండా ప్రభుత్వం నుంచి విద్యార్థులకు అందుతున్న పథకాలు, సౌకర్యాలు, పాఠశాల ద్వారా వారికి అందుతున్న ప్రయోజనాల గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నారు. పిల్లల భవిష్యత్తు కోసం ఇంటి వద్ద తల్లిదండ్రులు ఎలాంటి శ్రద్ధ తీసుకోవాలి.. పిల్లలను ఏ విధంగా ప్రోత్సహించాలి అనే విషయాలపై కూడా సూచనలు చేస్తున్నారు.

**- ప్రభుత్వ బడిపై పెరుగుతున్న నమ్మకం**

అదనపు తరగతులు, విద్యార్థులపై వ్యక్తిగత శ్రద్ధ, తల్లిదండ్రులతో నిరంతర సమన్వయం, పిల్లల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం వంటి చర్యలతో ఇరవెండి ప్రభుత్వ పాఠశాల ప్రత్యేకంగా నిలుస్తోంది.

ప్రైవేట్ పాఠశాలలకే పరిమితమైన అదనపు బోధన, వ్యక్తిగత శ్రద్ధ వంటి అంశాలను ప్రభుత్వ పాఠశాలలోనూ అందిస్తూ.. పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు చేస్తున్న కృషి అభినందనీయం.

ప్రభుత్వ పాఠశాల అంటే కేవలం ఉచిత విద్య కాదు.. మంచి ఉపాధ్యాయుల అంకితభావంతో పిల్లల జీవితాలను మార్చే వేదిక అని ఇరవెండి ప్రభుత్వ పాఠశాల చాటిచెబుతోంది.

# వైభవంగా వరసిద్ధి వినాయక నవరాత్రి ఉత్సవాలు

## భక్తులతో కిక్కిరిసిన కాలనీ.. ఘనంగా అన్నదానం



**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 19 (మనం న్యూస్) :** విఘ్నాలను తొలగించి విజయాలను ప్రసాదించే శ్రీ వరసిద్ధి వినాయకుడి నవరాత్రి ఉత్సవాలు సారపాక సుందరయ్య నగర్లో భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఎస్ఎన్ఆర్ యూత్, సుందరయ్య నగర్ కాలనీ వాసుల ఆధ్వర్యంలో ఏడో సంవత్సరం ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా శనివారం ఘనంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామివారి అన్నప్రసాదాన్ని స్వీకరించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. భక్తుల రాకతో కాలనీ సందడిగా మారగా, వినాయకుని నామస్మరణతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. విఘ్నేశ్వరుడిని జ్ఞానం, బుద్ధి, శుభం, విజయాలకు ప్రతీకగా భక్తులు ఆరాధిస్తారని, స్వామివారిని భక్తిశ్రద్ధలతో పూజిస్తే విఘ్నాలు తొలగి సకల శుభాలు కలుగుతాయని నిర్వాహకులు భక్తుల విశ్వాసమని తెలిపారు. ప్రతి సంవత్సరం నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న ఎస్ఎన్ఆర్ యూత్, కాలనీ వాసులను పలువురు అభినందించారు. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ప్రత్యేక దీపారాధన కార్యక్రమం నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని వారు కోరారు.

# ఎస్సీ కమ్యూనిటీ హాల్ పనులు వేగవంతం చేయాలి



**బూర్గంపహాడ్, సెప్టెంబర్ (మనం న్యూస్) :** మండలంలోని సారపాక మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో గల గాంధీనగర్ గ్రామంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్ పనులను త్వరితగతిన పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని కోరుతూ ఎస్సీ కమ్యూనిటీ సభ్యులు పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు పూర్తయినప్పటికీ బాత్రూం, నీటి వసతి, విద్యుత్ సౌకర్యం వంటి పనులు పూర్తి చేయాల్సి ఉందని వారు కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లారు. ఆయా పనులను త్వరగా పూర్తి చేసి కమ్యూనిటీకి హాల్ను అందుబాటులోకి తీసుకు రావాలని విజ్ఞప్తి చేశారు. పంచాయతీ కార్యదర్శి సానుకూలంగా స్పందిస్తూ, పెండింగ్లో ఉన్న పనులను వేగవంతం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ సభ్యులు పాల్గొన్నారు.

# శిథిల భవనంలో పశువైద్యశాల

## ఎదురుగా ఉన్న బిల్డింగ్లో తాత్కాలిక నిర్వహణకు చర్యలు

## రైతు కమిషన్ సభ్యుడు రాంరెడ్డి గోపాల్రెడ్డి చొరవతో తక్షణ పరిష్కారం





**కామేపల్లి, సెప్టెంబరు 19, (మనం న్యూస్) :** కామేపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ పశువైద్యశాల భవనం తీవ్రంగా శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారింది. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు రాంరెడ్డి గోపాల్రెడ్డి శనివారం స్థానిక పశు వైద్యశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అక్కడి పశువైద్యుడితో మాట్లాడి సమస్య తీవ్రతను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పశు సంవర్ధక శాఖ ఉన్నతాధికారులు ఏడీ, జేడీలతో ఫోన్లో మాట్లాడిన ఆయన.. రోగులు, రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఎదురుగా ఉన్న భవనాన్ని తక్షణమే అద్దెకు తీసుకుని పశు వైద్యశాల సేవలను అక్కడ కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీంతో సమస్య తక్షణమే పరిష్కారమైంది. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గింజల నర్సిరెడ్డి, మార్కెట్ డైరెక్టర్, యూత్ కాంగ్రెస్ నాయకులు దేవుళ్ల రామకృష్ణ, మేకల అశోక్, కామేపల్లి, కిష్టాపురం ప్రజాప్రతినిధులు, పలువురు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు న్యాయ అవగాహన

## మాదకద్రవ్యాలు, సైబర్ మోసాలపై అవగాహన



**కొణిజర్ల, సెప్టెంబర్ 19 (మనం న్యూస్)** విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండడంతో పాటు సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో తనికెళ్ల గ్రేస్ ఇన్స్టిట్యూషన్స్లో "మాదకద్రవ్యాల నివారణ--సైబర్ భద్రత"పై న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి-కమ్-జేఎంఎఫ్సీ ఎ. ప్రవీణ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వైరా ఏసీపీ ఎస్. సరంగపాణి, సైబర్ ఏసీపీ సి.ఆర్.వి. ఫణీందర్, వైరా సీఐ వై. వెంకట ప్రసాద్, కొణిజర్ల ఎస్ఐ జి. సూరజ్, తహసీల్దార్ ఎన్. అరుణ, ఎంపీడీవో జి. వర్ష, వైద్యులు డా. రాధాకృష్ణ, డా. విక్టోరియా మారినేని తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులకు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, ఆరోగ్య పరిరక్షణ, చట్టపరమైన అంశాలు, సైబర్ నేరాల నివారణపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డా. విక్టోరియా మారినేని మాట్లాడుతూ విద్యార్థులు మాదకద్రవ్యాలకు ఆకర్షితులు కాకుండా ఆరోగ్యకరమైన, బాధ్యతాయుతమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత సమాచారాన్ని అపరిచితులతో పంచుకోవద్దని తెలిపారు. అనంతరం విద్యార్థులు, అధికారులు, కార్యక్రమంలో పాల్గొన్నవారు మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటామని, సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉంటామని ప్రతిజ్ఞ చేశారు.

# రైఫిల్ ప్రమాదంలో సతీష్ మృతి

## అధికార లాంఛనాలతో ఏఆర్ ఆర్ఐ సతీష్ దహన సంస్కారాలు



**కారేపల్లి, సెప్టెంబర్ 19 (మనం న్యూస్) :** సింగరేణి మండల పరిధిలోని శాంతి నగరం గ్రామానికి చెందిన హనుమకొండ సతీష్ (40) ఏఆర్ ఆర్ఐగా పనిచేస్తూ శుక్రవారం రైఫిల్ శుభ్రపరిచే క్రమంలో మిస్ ఫైర్ అయి ప్రమాదవశాత్తు మృతి చెందాడు.శనివారం తన స్వగ్రామమైన సీతారాంపురం గ్రామపంచాయతీ పరిధిలోని శాంతినగరం గ్రామంలో దహన సంస్కారాలను పోలీస్ అధికారులు అధికార లాంఛనాలతో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ఏఆర్ ఏసిపి బి కృష్ణ,ఆర్ఐ అడ్మిన్ డి హరికుమార్ చేతుల మీదుగా మృతుడు సతీష్ కుటుంబ సభ్యులకు తక్షణ సాయంగా 30 వేల రూపాయల చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ విధి నిర్వహణలో నియమ నిబంధనలకు కట్టుబడి సతీష్ అందించిన సేవలు అభినందనీయమని అన్నారు.ప్రభుత్వం ద్వారా అందాల్సిన సహాయ సహకారాలు త్వరగా పూర్తి చేసి ఆయన కుటుంబ సభ్యులకు అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సిఐలు హనుమకొండ వెంకటేశ్వర్లు, తాటిపాముల సురేష్,పెద్ద బోయిన ఉమాశంకర్,అడపా పుల్లారావు,హనుమకొండ రమేష్,గుడిపూడి తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

# మెడిసిన్ సీటు సాధించిన రోకటి సుష్మకు ఆర్థిక సాయం....

## అభినందనలు : శెట్టి రంగారావు



**ఖమ్మం, సెప్టెంబర్ 19(మనం న్యూస్):** జూలూరుపాడు మండలం పాపకొల్లు గ్రామానికి చెందిన రోకటి రమేష్ – ప్రమీల చిన్న కూతురు రోకటి సుష్మ ఎంబిబిఎస్ సీటు సాధించిన సందర్భంగా ఖమ్మం రాపర్తి క్యాంప్ ఆఫీస్లో ఘనంగా సన్మానించారు. అనంతరం అభినందనలు తెలుపుతూ ఆర్థిక సహకారం అందించారు. మున్నూరు కాపు పటేల్స్ రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ శెట్టి రంగారావు, ట్రస్టు బోర్డు చైర్మన్ కనకం జనార్దన్ రావు, కార్యదర్శి కనిశెట్టి నర్సయ్య, జిల్లా కోశాధికారి మడూరి పూర్ణ చందర్ రావు, సీనియర్ నాయకులు కాపు జేపీసీ చందు జనార్ధన్, డాక్టర్ గడల శ్రీనివాసరావు, తీగల విజయ్, రాపర్తి శరత్ కుమార్, డాక్టర్ జాబిశెట్టి గౌతమ్, ముత్యం ఉప్పలరావు, సముద్రాల శ్రీనివాసరావు, జిల్లా యూత్ అధ్యక్షులు తోట రమేష్, సూరపనేని బాబురావు, గంగిశెట్టి శ్రీనివాస్, సి హెచ్ విప్లవ కుమార్, పసుపులేటి నాగేశ్వరరావు, బైరిశెట్టి శ్రీనివాసరావు, తాళ్లూరి సోమయ్య, రామిశెట్టి సత్యనారాయణ, వెంపటి నాగేశ్వరరావు నాయుడు , రాపర్తి అరవింద్, రంగిశెట్టి వరుణ్, కాసం వినయ్, జి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న కాలంలో మంచిగా చదువుకుని మంచి డాక్టర్ గా రాణించాలని ఆకాంక్షించారు. కష్టపడి చదివించిన తల్లి తండ్రులనూ సన్మానించి అభినందనలు తెలిపారు.



# మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో గణపయ్యకు ఘన వీడ్కోలు

**ఖమ్మం, సెప్టెంబర్ 19(మనం న్యూస్):** రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మంలోని క్యాంప్ కార్యాలయ ఆవరణలో ప్రతిష్ఠించిన మట్టి గణపయ్యకు శనివారం ఘనంగా వీడ్కోలు పలికారు. ఐదు రోజులపాటు విశేష పూజలు అందుకున్న గణనాథుడిని భక్తిశ్రద్ధలతో సంప్రదాయబద్ధంగా నిమజ్జనం చేశారు. క్యాంప్ కార్యాలయ ఆవరణలో గణపతి ఉత్సవాలతో పండుగ శోభ నెలకొంది. ఐదు రోజులపాటు ప్రత్యేక పూజలు, నైవేద్యాలు, హారతులతో గణనాథుడిని కొలిచారు. శనివారం క్యాంప్ కార్యాలయ ఇన్చార్జ్ తుంబూరు దయాకర్రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం విఘ్నేశ్వరుడిని కదిలించారు. అనంతరం భక్తులు, నాయకులు, సిబ్బంది వెంట రాగా భక్తి పారవశ్యంతో వీ.వెంకటాయపాలెం చెరువుకు తరలించారు. 'గణపతి బప్పా మోరియా' నినాదాల మధ్య సంప్రదాయబద్ధంగా నిమజ్జనం చేశారు. దీంతో క్యాంప్ కార్యాలయంలో ఐదు రోజులపాటు కొనసాగిన గణపతి ఉత్సవాలకు ఘనంగా ముగింపు పలికారు.

# పలు మండపాల్లో అన్న దానం ప్రారంభించిన ఆర్జేసీ కృష్ణ



**ఖమ్మం, సెప్టెంబర్ 19(మనం న్యూస్):** నగరం లోని 46వ డివిజన్ శ్రీ గణేష్ సాయిరాం యూత్ కమిటీ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ నవరాత్రి ఉత్సవాల మండపం వద్ద శనివారం అన్నదాన కార్యక్రమాన్ని బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు గుండాల కృష్ణ ప్రారంభించారు.దీనితో పాటు నగరంలో నీ పలు మండపాల్లో ఏర్పాటు చేసిన అన్నదానం ను ప్రారంభించారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ గణనాధుడు ఆశీర్వాదంతో ప్రజలందరూ సుఖ శాంతులతో వర్ధిల్లాలి అని కోరుకున్నట్లు తెలిపారు.అనంతరం కమిటీ సభ్యులు కృష్ణ ను సత్కరించారు.ఈ కార్యక్రమం లో కర్నాటి వీరభద్రం,బిఆర్ ఎస్ నాయకులు కనకం భద్రయ్య,ముక్కాల రాజేష్ ,బండి నవీన్,మధు,స్థానిక పెద్దలు తొగరు భాస్కర్,కమిటీ సభ్యులు పగిళ్ల బుచ్చి బాబు,గోనెల లక్ష్మణ్,రవి శంకర్,వికాస్,నవీన్, బన్ను,విగ్గు,జస్వంత్,అభి,రాము,నరేష్,శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీనివాస్ నగర్ ఇండ్ల సమస్యపై భవిష్యత్తు కార్యాచరణ

**– రాజకీయాలు చేయకుండా పేదల వైపు వుండేది ఎర్ర జెండాలు మాత్రమే**

**– సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**

**– హైకోర్టు ఉత్తర్వు నేపథ్యంలో బాధితులతో సభ**



**ఖమ్మం, సెప్టెంబర్ 19(మనం న్యూస్):** శ్రీనివాస్నగర్ ఇండ్ల సమస్యపై భవిష్యత్ కార్యాచరణ చేపడతామని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పేర్కొన్నారు. హైకోర్ట్లో పిటిషన్ వేయడంతో శ్రీనివాస్ నగర్ బాధితులకు ఊరట లభించింది. దీంతో సిపిఎం ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం అయ్యప్ప స్వామి గుడి వద్ద సభ నిర్వహించారు. ఈ సందర్భంగా నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ భవిష్యత్తులో శ్రీనివాస్ నగర్ ఇళ్ళ సమస్య శాశ్వతంగా పరిష్కారం ఎలా చేయాలనే దానిపై ప్రజల అభిప్రాయాలను నాయకులు తీసుకున్నారు. గత కొద్ది రోజులుగా వరుసగా శ్రీనివాస్ నగర్ ఇళ్ళ సమస్యపై ఒకవైపు ప్రత్యక్ష ఆందోళన చేస్తూనే మరోవైపు హైకోర్ట్ తలుపు తట్టడం ఫలితంగా తాత్కాలిక ఊరట లభించిందని తెలిపారు. భవిష్యత్తులో శ్రీనివాస్ నగర్ ఇళ్ళ స్థలాల సమస్య పూర్తిగా పరిష్కారం అయ్యే విధంగా ఆందోళనలు చేయడంతో పాటు కోర్టు లో కూడా సీనియర్ లాయర్ లతో ప్రజల వైపు వాదనలను బలంగా వినిపిస్తామని హామీ ఇచ్చారు. గత 40 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న పేదల కుటుంబాలు ఇక్కడే నివాసం శాశ్వతంగా వుండే విధంగా తమ పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. శ్రీనివాస్ నగర్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వివిధ రాజకీయ పార్టీలు కేవలం కంటితుడుపు ఆందోళనలు చేస్తున్నాయని, కేవలం లెఫ్ట్ పార్టీలు మాత్రమే బాధితుల వైపు వుండి పోరాటాలు చేస్తున్నాయని తెలిపారు. నిజాయితీ గా పేదల సమస్యలపై పోరాటాలు చేసేది కేవలం ఎర్ర జెండాలు మాత్రమే అని స్పష్టం చేశారు. ఓట్లు అప్పుడు మాత్రమే మిగతా పార్టీలు కనిపిస్తాయని ఆరోపించారు. భవిష్యత్తులో శ్రీనివాస్ నగర్ ఇళ్ళ సమస్య శాశ్వతంగా పరిష్కారం అయ్యే వరకు అటు కోర్టు లోనూ, ఇటు ప్రజా క్షేత్రంలోనూ సిపిఎం ప్రజల వైపు ఉంటుందన్నారు. కలెక్టర్, మంత్రి, కమిషనర్ జోక్యం చేసుకుని పేదల ఇళ్లు కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్, జిల్లా నాయకులు భుక్యా శ్రీనివాసురావు, బండారు రమేష్, సైదులు, యర్రా గోపి, నాగుల మీరా, ఇమామ్, యర్రా రంజిత్, లాయర్ టి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# అన్నదానం మహాదానం



**ఖమ్మం, సెప్టెంబర్ 19(మనం న్యూస్):** ఖమ్మం నగరంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని ఆరాధిస్తున్నారు. జై గణేష్ ఉత్సవ కమిటీ హర్కర్ బావి సెంటర్లో ఏర్పాటు చేసిన స్వామి వారి మండపంలో పాల్గొన్న ఖమ్మం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షులు, త్రీ టౌన్ ఏరియా కో- ఆర్డినేటర్ ఎర్రం బాలగంగాధర్ తిలక్ స్వామివారిని దర్శించుకుని సమస్త జనులు సుఖ సంతోషాలతో తుల తుగాలని ఆకాంక్షించారు. అనంతరం నిర్వాహకులు భక్తులకు ఏర్పాటుచేసిన అన్న ప్రసాద వితరణను లాంచనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రెండు చింతల రాధాకృష్ణ, నందూరి కొండల్ రావు, గరినే రవి కుమార్, చింతల రామ లింగేశ్వరరావు, సోమిశెట్టి వెంకటేశ్వరరావు, నాగు బండి నరేందర్, నికిడాల శ్రీనివాసరావు, దుండె రాజు, పువ్వాళ్ళ అశోక్, ఎర్రం శేఖర్ రెడ్డి, కురువెళ్ళ లక్ష్మి కాంతారావు, భక్తులు, నగర ప్రముఖులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

# గణేష్ నిమజ్జనం పాయింట్ కు చేరుకునే మార్గాలు...

## పాటించవలసిన ట్రాఫిక్ సూచనలు



**ఖమ్మం, సెప్టెంబర్ 19(మనం న్యూస్):**

– రూరల్ మండలం నుంచి, రాపర్తి నగర్, బీసీ కాలనీ, కూరగాయల మార్కెట్, ఆర్ఆర్ స్కూల్ ఏరియా, కొత్త బస్టాండ్ ఏరియా, సాయిబాబా ఆర్చ్, ఆర్టిఏ ఆఫీస్ ఏరియా, బ్యాంక్ కాలనీ, వికలాంగుల కాలనీ, బల్లేపల్లి, ఖానాపురం టేకులపల్లి, న్యూ విజన్ కాలేజ్ పైపు నుండి వచ్చే గణేష్ విగ్రహాలు బైపాస్ ద్వారా ఎన్టీఆర్ సర్కిల్ కి చేరుకొని అక్కడి నుండి ఇల్లందు ఎక్స్ రోడ్, గవర్నమెంట్ హాస్పిటల్ జడ్పీ సెంటర్,చెరువు బజార్ బోనకల్ ఎక్స్ రోడ్, చర్చి కాంపౌండ్, ముస్తాఫ్ నగర్ సంబానినగర్, రాఘవ మెడికల్స్, శ్రీరామ్ హిల్స్, దంసలాపురం చెరువుకి వెళ్లేదారి గుండా నిమజ్జనం పాయింట్ కి చేరుకోవాలి.

– పంపింగ్ వెల్ రోడ్, గాంధీనగర్, మోతీనగర్, పిఎస్ఆర్ రోడ్, గాంధీచౌక్ సారధినగర్, బొక్కలగడ్డ నుండి వచ్చే వాహనాలు నయాబజార్ నుండి జూబ్లీ క్లబ్ మయూరి సెంటర్, మామిళ్లగూడెం, బురాన్ పురం, బస్ డిపో ఏరియా, కమాన్ బజార్, కస్బా బజార్ నుండి వచ్చే వాహనాలు కిన్నెరసెంటర్, జడ్పీ సెంటర్, చెరువు బజార్ , చర్చి కాంపౌండ్ మీదుగా నిమజ్జనం పాయింట్ కు చేరుకోవాలి.

– శ్రీ శ్రీ, సర్కిల్, శ్రీ నగర్ కాలనీ, రోటరీ నగర్, ఇందిరానగర్, పాత మమతా మెడికల్ కాలేజీ, మమత ఎక్స్ రోడ్, కవి రాజు నగర్, పాత కలెక్టరేట్ బ్యాక్ గల విగ్రహాలు గట్టయ్య సెంటర్, బ్యాంక్ కాలని, వీడియోస్ కాలనీ నుండి వచ్చే వాహనాలు ఇల్లందు ఎక్స్ రోడ్డు నుండి జడ్పీ కి చేరుకొని చర్చి కాంపౌండ్ ద్వారా నిమజ్జనం పాయింట్ కి చేరుకోవాలి.

– వెంకటగిరి ఎక్స్ రోడ్, శ్రీనివాస నగర్, గ్రేయిన్ మార్కెట్ ఏరియా, ప్రకాష్ నగర్, గుట్టల బజార్, జహీర్ పుర తండా అయ్యప్ప స్వామి టెంపుల్ ఏరియా విగ్రహాలు మొత్తం మెయిన్ రోడ్డు ద్వారా చర్చి కాంపౌండ్ కి చేరుకొని అక్కడి నుండి నిమజ్జనం పాయింట్ కి చేరుకోవాలి.

– గొల్లగూడెం మధురానగర్ రాఘవయ్య నగర్ మమతా కాలేజ్, హార్వెస్ట్ స్కూల్ ఏరియా, అల్లిపురం, కొత్తగూడెం, అల్లిపురం ఎక్స్ రోడ్డు నుండి వచ్చే విగ్రహాలు టాటా మోటార్స్ ద్వారా చెరువు బజార్, చర్చి కాంపౌండ్ ద్వారా నిమజ్జనం పాయింట్ కు చేరుకోవాలి.

– బోనకల్ ఎక్స్ రోడ్, చర్చి కాంపౌండ్, పోలీస్ హెడ్ క్వార్టర్స్, మిషన్ హాస్పిటల్ ఏరియా, ముస్తఫా నగర్, సంబాని నగర్, పరికముక్కల కాలనీ, శ్రీరామ్ నగర్, శ్రీరామ్ హిల్స్ నుండి వచ్చే విగ్రహాలు మెయిన్ రోడ్డు ఎక్కి నిమజ్జనం పాయింట్ కు చేరుకోవాలి.

**తిరుగు ప్రయాణం**

– నిమజ్జనం అనంతరం ప్రజలు, వాహనాలు నిమజ్జనం పాయింట్ నుండి జయశంకర్ విగ్రహం వరకు చేరుకొని ప్రకాష్ నగర్, శ్రీనివాస్ నగర్, జహీర్ పుర తండా, అయ్యప్ప టెంపుల్, వెంకటగిరి ఎక్స్ రోడ్ వైపు వెళ్లేవారు దంసలాపురం బ్రిడ్జిని దాటి బ్రిడ్జి కింది నుండి దంసలాపురం ఊర్లో నుండి ఎస్వీఎం స్కూల్ గుండా శ్రీనివాస నగర్, అయ్యప్ప టెంపుల్, ప్రకాష్ నగర్ వైపు వెళ్లి మెయిన్ రోడ్డు ద్వారా వారి గమ్యస్థానాలకు వెళ్ళవచ్చును.

– ముస్తఫా నగర్, మమతా రోడ్, ఇల్లందు ఎక్స్ రోడ్, ఎన్టీఆర్, బల్లేపల్లి మామిళ్లగూడెం, న్యూ బస్టాండ్ రాపర్తి నగర్, రూరల్ పైపు వెళ్లేవారు జయశంకర్ విగ్రహం దగ్గర నుండి శ్రీరామ్ హిల్స్, రాఘవ మెడికల్స్ దగ్గర రోడ్ క్రాస్ చేసి పరికముక్కల కాలనీ ద్వారా అల్లిపురం ఎక్స్ రోడ్డుకు చేరుకొని అక్కడి నుండి టాటామోటార్స్, లకారం, మమత ఎక్స్ రోడ్డుకు చేరుకొని ఇందిరానగర్, శ్రీశ్రీ ద్వారా బైపాస్ కు చేరుకొని వారి గమ్యస్థానాలకు వెళ్ళవచ్చు.

– వినాయక నిమజ్జనం అనంతరం బయటకు వెళ్లే దారులను కేవలం వన్ వే ట్రాఫిక్ మాత్రమే అనుమతించబడును కావున ప్రజలందరూ ఇట్టి విషయాన్ని గమనించి ట్రాఫిక్ పోలీస్ వారికి సహకరించగలరు.